
ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు ONGC ద్వారా నాలుగో విడతగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..



epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ f : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 12 వెల : 6.50



జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..





తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద

# ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
# పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

..వీటితో పాటు ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. 11,500 చొప్పున 6 నెలలకుగాను రూ. 69,000, మొత్తంగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

### 1 వైఎస్సార్ మత్స్యకార భరోసా

సముద్రంపై చేపల వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) అర్హతగల మత్స్యకార కుటుంబాలకు ఏటా రూ.10,000 ఆర్థిక సాయం.. మర, యాంత్రిక పడవలతో పాటు సముద్రంలో సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకారులకు కూడా భృతి చెల్లింపు.. ఈ నాలుగున్నరేళ్లలో మత్స్యకార భరోసా ద్వారా రూ.538 కోట్లు అందజేత..

### 2 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల ఏర్పాటు..

### 3 డీజిల్ పై సబ్సిడీ

డీజిల్ ఆయిల్ పై లీటరుకు సబ్సిడీ రూ.6.03 పైసల నుండి రూ. 9.00 లకు పెంపు.. మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల ద్వారా ఆయిల్ పోయించుకునే సమయంలోనే రేటు తగ్గించి పోసే ఏర్పాటు.. ఈ నాలుగున్నరేళ్లలో రూ.118.27 కోట్ల లబ్ధి..

### 4 ఎక్స్ గ్రేషియా

వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..

### 5 కొత్తగా 4 పోర్టులు

రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ మత్స్య సంపద, ఇతర ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు ఊతమిస్తూ ఈ నాలుగున్నరేళ్లలోనే దాదాపు రూ. 11,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..









### 6 పులికాట్ పునరుద్ధరణ

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

### ఈ 54 నెలల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం మన జగనన్న ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం..

| పథకం | లబ్ధిదారుల సంఖ్య | లబ్ధి (రూ.కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,15,618 | 538.01 |
| డీజిల్ పై సబ్సిడీ (పడవలు) | 20,514 | 118.27 |
| వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా | 159 | 15.90 |
| GSPC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 16,554 | 78.22 |
| ONGC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 23,458 | 485.58 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ (కనెక్షన్లు) | 41,850 | 3,250.00 |
| మొత్తం | 2,18,153 | 4,485.98 |

## గత ప్రభుత్వం

- వేట నిషేధ భృతి మొదటి రెండేళ్లలో ఇచ్చింది కేవలం రూ. 2 వేలు మాత్రమే.. ఆ తర్వాత ఇచ్చింది కూడా కేవలం రూ.4 వేలే.. అది కూడా మర, యాంత్రిక పడవలకే పరిమితం.. కొందరికే లబ్ధి.. సగటున 60 వేల మందికి కూడా ఇవ్వని దుస్థితి.. ఏటా సగటున ఇచ్చింది కేవలం రూ. 21 కోట్లు మాత్రమే, అది కూడా పెండింగులు పెట్టి..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు కేవలం రూ. 6 మాత్రమే.. అది ఎప్పుడు ఇస్తారో తెలియదు.. అరకొరగా పారదర్శకత లేకుండా.. కేవలం 1,100 బోట్లకు మాత్రమే పరిమితం.. ఏటా సగటున చేసిన ఖర్చు కేవలం రూ. 12 కోట్లు మాత్రమే..
- ఆక్వా రైతులకు ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వరకు యూనిట్ విద్యుత్ రూ. 3.80 పైసలు.. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు 4 నెలల ముందు సబ్సిడీపై రూ. 2లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని జీవో ఇచ్చి సబ్సిడీ ఇవ్వకుండా రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకార కుటుంబాలకు ఇస్తామన్న ఎక్స్ గ్రేషియా కేవలం రూ. 5 లక్షలు.. అందించింది అరకొరగా పెండింగ్ లతో అదీ కొందరికే..
- వలసలు నివారించేందుకు చర్యలు శూన్యం.. మన మత్స్యకారులు పాకిస్తాన్ జైళ్లలో చిక్కుకుని నానా అగచాట్లు.. పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసిన వైనం..
- దేశీయ చేపల వినియోగం పెంచి మత్స్యకారులను ఆదుకోవాలనే ఆలోచనే లేదు..

## మన ప్రభుత్వం

- అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి ఏటా వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి రూ. 10,000 లకు అంటే రెండున్నర రెట్లు పెంపు.. మర, యాంత్రిక పడవలతో పాటు సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకార కుటుంబాలకు కూడా లబ్ధి.. అర్హులైన అందరికీ ఏటా సగటున దాదాపు 1,10,000 కుటుంబాలకు అందించిన లబ్ధి రూ.110 కోట్లు.. గతంతో పోలిస్తే 5 రెట్లు అధికం.. చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏటా వేట నిషేధ సమయంలోనే భృతి చెల్లింపు..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు రూ. 9 లకు పెంచడమే గాక మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల జారీ.. దీని ద్వారా మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా, డీజిల్ పోయించుకునేటప్పుడే సబ్సిడీ మొత్తాన్ని మినహాయించి వారికి ఆ తక్కువ ధరకే డీజిల్ అందించేలా ఏర్పాటు.. 20,514 పడవలకు లబ్ధి చేకూరుస్తూ రూ.118.27 కోట్లు సబ్సిడీ..
- ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి రోజు నుండి ఆక్వా రైతులకు సబ్సిడీపై యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే ఇస్తూ గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 451.77 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల విద్యుత్ సబ్సిడీ చెల్లింపు..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..
- వలసల నివారణపై ప్రత్యేక దృష్టితో కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టుల నిర్మాణం.. పాకిస్తాన్ భద్రతా దళాలకు పట్టుబడి నెలల తరబడి కరాచీ జైలులో గడిపిన 23 మంది మత్స్యకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, విదేశాంగ శాఖతో పలుమార్లు మంతనాలు జరిపి వారిని పాకిస్తాన్ చెర నుండి విడుదల చేయించడంతో పాటు వారికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా అందించిన జగనన్న ప్రభుత్వం..
- "ఫిష్ ఆంధ్ర" బ్రాండ్ ద్వారా నాణ్యమైన చేపలు, రొయ్యలు అందుబాటులోకి తీసుకొచ్చి దేశీయ వినియోగం పెంచడం.. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వా హబ్ లు వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు.. ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాల ఏర్పాటు..

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 155251 / జగనన్నకు చెబుదాం 1902

డా॥ సీదిరి అప్పలరాజు, మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద 'రాయదరువు ఫిష్ ల్యాండింగ్ సెంటర్'కు 21 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శంకుస్థాపన మరియు మత్స్యకారులకు జీవనోపాధి ఆర్థికసాయాన్ని విడుదల చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం





సోమవారం విశాఖలోని ఘటనా స్థలంలో పరిశీలన జరుపుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు, అధికారులు

# చంద్రబాబుకు బెయిలు

≫ కేసు విచారణకు చంద్రబాబు విఘాతం కలిగించే అవకాశం లేదన్నారు.సీమెన్స్ డైరెక్టర్, డిజైన్‌టెక్ యాజమాని వాట్సప్ సందేశాలకు, చంద్రబాబుకు సంబంధం ఏమీలేని చంద్రబాబు న్యాయవాదులు వాదించారు.ఈ కేసులో సిఐడి తరఫున అదనపు ఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. లొంగిపోయేటప్పుడు రాజమండ్రి జైలు అధికారికి సీల్డ్‌కవర్‌లో వైద్య నివేదికలు అందజేయాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను చంద్రబాబు ఉల్లంఘించారన్నారు.ఆ నివేదికలు నమ్మశక్యంగా లేవని, బెయిల్ మంజూరుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ వైద్యంతో పరీక్షలు చేయించాలని, మధ్యం తర బెయిల్ పొందిన చంద్రబాబు హైదరాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంఘించారు.బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసారని తెలిపారు.ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరైందన్న కారణంతో పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికా దన్నారు. అందువల్ల ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించారు.దీనిపై వాదోపవాదాలను విన్న పిమ్మట గత వారం తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పును వెల్లడిస్తూ కేసులో నిందితుని అనారోగ్య కారణాలు, సాంకేతిక అంశాలనుపరిగణనలోకి తీసుకుని ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చింది. బెయిల్ మంజూరు చేసినంత మాత్రాన నిందితునిపై నేరాభియోగాలకు సంబంధించి సాక్ష్యా ధారాలు లేవనే దిశలో ఈ న్యాయస్థానం భావిం చడం లేదని న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు స్పష్టం చేసారు. ప్రాసిక్యూషన్ నిందితునిపై తదు పరి విచారణల్లో నేరాధారాలు చూపించాల్సి వుంటుందన్నారు.

# ఫిషింగ్ హార్బర్

≫ బృందాలు కృషి చేసి అదుపు చేశారు. అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు..

**రోడ్డున పడ్డ మత్స్యకారులు**

విశాఖ హార్బర్లో ఆదివారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా వందలాది మంది మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే చేశారని తద్వారానే ఎప్పుడో లేని విధంగా అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు, ఫిషింగ్ హార్బర్ ప్రధాన ద్వారం వద్ద మత్స్యకార కుటుంబాలు ఆందోళనకు దిగాయి. దగ్ధమైన బోటులకు, దానిపై ఆధారపడిన మత్స్యకారులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి సీఎం వైఎస్ జగన్ రావాలని డిమాండ్ చేస్తూ హార్బర్ గేటు వద్ద మత్స్యకార కుటుంబాలు బైఠాయించారు.

**ఘటనా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనందరెడ్డి...**

విశాఖ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని విశాఖ సిపి రవిశంకర్ తెలిపారు. ప్రమాదం తర్వాత యువకులు పరారయ్యారని... వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. సుమారు రాత్రి 11 గం. సమయంలో మంటలు చెలరేగాయని, గాలుల తీవ్రతతో పక్క బోట్లకు వ్యాపించాయని డీసీపీ ఆనందరెడ్డి తెలిపారు. బోట్లలో సిలిండర్లు, డీజిల్ ఉండడంతో మంటలు తీవ్రత పెరిగిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**అగ్ని ప్రమాదానికి కారకులెవరు?**

హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి కారకులెవరనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరగడానికి ఓ మందు పార్టీ, ఆ తర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది. ఓ యూ ట్యూబర్‌కి బాలాజీ అనే వ్యక్తికి ఆదివారం రాత్రి ఒకటో నెంబర్ జెట్టీలో గొడవ జరిగినట్లు అనుమానిస్తున్నారు. యూ ట్యూబర్ బోటుని అమ్మకానికి పెట్టడంతో బాలాజీ అనే వ్యక్తి కొనుగోలు చేసుకుని అడ్వాన్స్‌గా కొంత సొమ్ము ఇచ్చినట్లు, కొద్ది రోజులకి అడ్వాన్సు తిరిగి ఇవ్వాలని బాలాజీ అడిగినట్లు అందరూ అనుకుంటున్నారు. ఈ విషయంలోనే ఆదివారం రాత్రి వాళ్ల మధ్య గొడవ జరిగిందని, మద్యం మత్తులో బోటు తగలబెట్టి ఉంటారు అని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ప్రమాదం ఘటనలో యూట్యూబర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

**సిఎం జగన్ దిగ్భ్రాంతి.... 80 శాతం నష్టపరిహారం ప్రకటన...**

విశాఖ హార్బర్ ప్రమాదంపై సిఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్స్యకారుల బోట్ల దగ్ధంపై దర్యాప్తునకు ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లి వివరాలు సేకరించాలని మంత్రి సీదిరికి సిఎం సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని... ప్రమాదం వెనుక ఎవరున్నా వదిలిపెట్టవద్దంటూ జగన్ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం 80 శాతం నష్టపరిహారాన్ని సిఎం జగన్ ప్రకటించారు.

**హార్బర్ చరిత్రలోనే ఘోర అగ్ని ప్రమాదం....**

హార్బర్ చరిత్రలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడూ జరగలేదని స్థానికులు తెలిపారు. లంగర్ వేసిన బోటులో పార్టీ జరిగిందని... అక్కడ గొడవ జరగడంతోనే మంటలు చెలరేగాయని పేర్కొంటున్నారు. హార్బర్‌లో ఈ ప్రమాదానికి ఆగంతకులే కారణమై ఉండవచ్చని, ఏపి మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకీరామ్ పేర్కొన్నారు. 40 బోట్లు కాలిపోయాయని, మరో 40 బోట్లు దెబ్బతిన్నాయన్నారు. ఒక్కరి వల్ల ఇంతమంది తీవ్రంగా నష్టపోయారని... జానకీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ విశాఖ ఫిషింగ్ లో ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరగలేదని, బోటు కింద భాగంలో మత్స్యకారులు వలలు, డీజిల్, వంట చేసుకునే గ్యాస్, ఇతర పరికరాలు ఉంటాయని, చిన్న అగ్ని ప్రమాదం జరిగినా పెద్ద నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని అందులో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో భారీ నష్టం వాటిల్లిందన్నారు.

# కులగణన

≫ అంశాన్ని రాజ కీయ ప్రయోజనాల కోసం తీసుకోలేదన్నారు.సామాజిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం అన్నారు.అన్ని సామాజిక వర్గాలపై సీఎం జగన్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు. బీసీల్లో కొన్ని కులాలు గుర్తింపులేని స్థితిలో ఉన్నాయన్నారు.వాటిని గుర్తించి మంచి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికి సమ న్యాయం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. కులగణనపై కీలక ప్రాంతాల్లో అఖిల పక్ష సమావేశాలు పూర్తికాగానే ఈ నెల21 నుంచి కులగణన జరుగుతుందన్నారు. 92 ఏళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగు నుందన్నారు. బీసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ,రాజమహేంద్రవరం,విజయవాడ,తిరుపతి,క ర్నూలు నగరాల్లో కులగణన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తా మన్నారు. బీసిసంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్,ఎక్సెల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు.కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందన్నారు.అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపా మన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయం చిందన్నారు. 25వేల జనాభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.తాజా మంత్రివర్గ సమావేశంలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. సిఎం జగన్ నిరంతరం రాష్ట్రంలోని అన్ని పేదవర్గాలకు న్యాయంజరగాలని తాపత్రయపడుతున్నారన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరుల కీలకంగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ,క్రిష్టియన్ మైనార్టీ స్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

# విశాఖ పోర్టు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**విజయవాడ.నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.ఆ మేరకు ఆయన వై(ట్వీటరు) వేదిక ట్విట్ చేసారు. ఈ ప్రమాదంలో తీ వ్రంగా నష్టపోయిన బోట్ల యజమానులను ఆదుకోవాలని ఏపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వం కొల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి అందించాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి భద్రతాపరమైన అంశాలపై సమీక్షించాలని కోరారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ ఘటన కారణాలను పూర్తి స్థాయిలో అన్వేషించాల న్నారు. ఘటనకు బాధ్యులెవ్వరినైనా గుర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:20/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 248935
2nd Prize Rs.7000/- 74557
3rd Prize Rs.3500/-
13505 18619 35735 50872 54051
55841 61858 74708 82864 83318
4th Prize Rs.200/-
0494 1655 1839 2863 4814 5286 5334
7003 7800 9369
5th Prize Rs.100/-
0172 1340 1550 2352 3110 4327 6580
7568 8227 9994
6th Prize Rs.50/-
0096 1575 2949 4369 5992 7886 9042
0223 1612 2998 4439 5996 7889 9137
0419 1616 3031 4560 6010 7906 9176
0437 2061 3308 4696 6196 8092 9385
0464 2194 3693 4698 6253 8107 9441
0607 2228 3731 4846 6523 8265 9476
0623 2251 3932 4869 6562 8272 9521
0742 2582 3951 5066 6570 8290 9671
0912 2659 3979 5069 6617 8512 9804
1049 2676 4057 5181 7201 8529 9914
1204 2691 4065 5287 7209 8593
1214 2849 4089 5298 7323 8651
1244 2861 4102 5440 7410 8663
1328 2867 4183 5498 7440 8739
1408 2934 4315 5849 7861 8828

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 639837
2nd Prize Rs.7000/- 51914
3rd Prize Rs.3500/-
04125 15828 34008 38877 41576
44550 48914 50636 56754 59115
4th Prize Rs.200/-
0439 1083 2226 3320 4673 6518 6790
7602 8125 9937
5th Prize Rs.100/-
0037 1629 1785 3264 3461 3557 5043
6460 8263 8815
6th Prize Rs.50/-
0008 1128 2759 4651 6382 8127 9283
0013 1220 3093 4723 6425 8142 9300
0025 1295 3134 4786 6437 8163 9425
0061 1499 3232 4796 6627 8250 9526
0106 1739 3368 4824 6645 8272 9619
0323 1844 3493 5050 6882 8320 9662
0382 2033 3508 5127 6941 8379 9718
0521 2116 3880 5356 6977 8388 9806
0652 2152 4033 5472 7007 8467 9874
0670 2170 4140 5576 7146 8511 9983
0747 2182 4170 5720 7398 8710
0750 2255 4220 5846 7418 8892
0798 2295 4233 5967 7803 9018
0905 2576 4274 5968 7968 9132
0960 2650 4276 6326 7989 9212

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:20/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 396452
2nd Prize Rs.7000/- 04827
3rd Prize Rs.3500/-
03640 12735 31102 37620 50210
64749 75213 75585 93714 99486
4th Prize Rs.200/-
1047 1427 1756 3011 3407 5661 6068
7638 8148 9093
5th Prize Rs.100/-
0373 3279 3891 5458 5703 6429 6899
7052 8690 9222
6th Prize Rs.50/-
0001 1041 2218 3262 5421 7897 9343
0038 1094 2226 3390 5601 8157 9403
0126 1293 2233 3393 5701 8272 9546
0222 1544 2298 3414 5750 8279 9563
0234 1548 2319 3437 5904 8425 9566
0449 1564 2557 3454 6067 8523 9587
0483 1640 2612 3579 6121 8811 9638
0538 1710 2660 3806 6321 8941 9800
0594 1740 2737 3923 7080 8972 9823
0654 1766 2816 4014 7144 9037 9957
0866 1818 2957 4195 7310 9078
0912 1857 3004 4198 7329 9202
0930 2050 3010 4338 7581 9240
1023 2059 3023 4454 7666 9274
1038 2163 3149 4489 7887 9321

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166699
2nd Prize Rs.7000/- 80289
3rd Prize Rs.3500/-
07697 08156 23705 41729 42554
49762 55725 62013 75672 98345
4th Prize Rs.200/-
0673 3792 3857 4590 5591 7375 8910
9510 9856 9916
5th Prize Rs.100/-
0594 2207 4322 5455 6890 7146 7198
7261 7815 9731
6th Prize Rs.50/-
0139 1242 2726 4565 5963 7589 9382
0197 1350 2783 4637 5967 7622 9610
0241 1352 3007 4735 6431 7642 9615
0258 1544 3032 4824 6534 7715 9747
0387 1612 3117 4872 6547 7724 9750
0436 1776 3204 4973 6857 7750 9790
0493 1873 3383 5014 7160 7802 9838
0528 1895 3610 5064 7213 7881 9853
0535 1949 3850 5177 7284 8575 9914
0608 1973 3973 5228 7371 8612 9974
0784 2075 4029 5303 7442 8667
0859 2081 4330 5516 7517 8685
0874 2338 4444 5681 7526 8802
0922 2396 4498 5684 7562 8865
1038 2605 4530 5704 7575 8979

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:20/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 887598
2nd Prize Rs.7000/- 91492
3rd Prize Rs.3500/-
26886 37939 49530 52893 59264
66624 71743 82348 91166 99939
4th Prize Rs.200/-
0409 1682 2568 2778 3437 3957 7210
7555 7583 7599
5th Prize Rs.100/-
1211 1512 3743 3762 4269 4724 5601
7495 8254 8576
6th Prize Rs.50/-
0102 1222 2134 4436 6246 7638 8903
0143 1223 2141 4437 6432 7805 9005
0227 1225 2482 4594 6826 7848 9020
0372 1360 2627 4974 6850 7867 9100
0398 1373 2848 4993 6885 7905 9389
0401 1375 2989 4996 6962 7973 9395
0471 1419 3031 5481 6974 8032 9445
0572 1439 3132 5640 6975 8057 9450
0589 1516 3172 5842 6987 8161 9622
0734 1641 3376 5891 7143 8395 9699
0756 1685 3421 5929 7173 8445
0792 1776 3546 5954 7274 8504
0925 1802 4068 6048 7505 8550
0931 2009 4189 6228 7579 8570
0973 2122 4374 6236 7624 8710

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 564269
2nd Prize Rs.7000/- 79534
3rd Prize Rs.3500/-
05922 05962 24945 25733 28628
36043 54279 58884 66177 82687
4th Prize Rs.200/-
1098 1527 2497 2545 2923 4409 4959
7161 8690 9755
5th Prize Rs.100/-
0493 0761 1180 1300 1716 2520 2551
5635 7907 8715
6th Prize Rs.50/-
0008 1877 3312 4906 6527 7492 8861
0470 1890 3562 4978 6597 7559 8966
0572 2037 3787 5080 6677 7821 9110
0631 2287 3798 5103 6714 7872 9181
0647 2555 3845 5310 6813 7909 9375
0681 2643 3868 5421 6857 7953 9457
0817 2741 3895 5441 6978 7976 9705
0889 2813 3938 5608 6999 8379 9722
1182 2978 4180 5642 7001 8435 9770
1305 2980 4399 5671 7014 8518 9802
1315 3146 4469 5893 7175 8559
1335 3194 4528 5959 7217 8572
1441 3212 4705 6156 7269 8686
1591 3263 4890 6279 7278 8719
1813 3285 4898 6345 7280 8842

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:20/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 326842
2nd Prize Rs.7000/- 16668
3rd Prize Rs.3500/-
06297 10472 12064 35709 43173
54806 72557 76850 77943 92461
4th Prize Rs.200/-
1708 1924 3405 3879 4781 5069 5423
6115 9234 9451
5th Prize Rs.100/-
1450 2577 2917 3087 4024 7000 7870
7878 8605 9759
6th Prize Rs.50/-
0062 1587 2556 4050 5250 6710 8698
0113 1733 2590 4075 5334 7311 8788
0157 1741 2642 4185 5381 7492 8833
0239 1757 3053 4205 5504 7646 8858
0343 1824 3083 4242 5538 7669 8979
0359 1895 3127 4247 5578 7698 9549
0391 1907 3248 4261 5641 7743 9623
0492 1973 3251 4324 5704 7754 9808
0542 2129 3269 4341 5761 7811 9820
0601 2131 3540 4406 5825 7842 9991
0734 2258 3549 4573 6045 7868
0765 2280 3730 4600 6223 8151
0917 2401 3736 4808 6417 8226
0934 2424 4013 5063 6465 8376
1350 2518 4025 5244 6619 8404

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697693
2nd Prize Rs.7000/- 83378
3rd Prize Rs.3500/-
05384 07762 12849 28658 34991
42678 43300 51268 59394 75738
4th Prize Rs.200/-
0664 0936 5075 5560 5639 7130 7781
8246 9453 9589
5th Prize Rs.100/-
0135 0452 0563 0571 1000 2118 3242
8449 8551 9345
6th Prize Rs.50/-
0075 1899 3676 4893 6095 7162 8666
0225 2437 3782 4902 6353 7287 8670
0285 2507 4007 5064 6354 7394 8805
0533 2532 4040 5089 6436 7597 8868
0534 2620 4193 5124 6521 7883 9025
0876 2651 4203 5228 6580 7902 9224
0884 2745 4233 5407 6633 7923 9252
1056 2776 4293 5440 6635 7941 9554
1132 3075 4352 5517 6733 7972 9560
1188 3343 4403 5783 6772 8126 9820
1395 3357 4730 5851 6773 8388
1401 3404 4731 5904 6784 8530
1626 3414 4739 5916 6888 8588
1650 3591 4802 5978 6915 8593
1748 3651 4808 6041 7094 8642

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:20/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 128576
2nd Prize Rs.7000/- 68536
3rd Prize Rs.3500/-
02485 03782 19284 25882 40087
47208 48357 56192 62194 91119
4th Prize Rs.200/-
0176 1512 3195 4726 5008 5371 6485
7405 8263 9713
5th Prize Rs.100/-
0265 0419 0590 1827 2719 3556 4990
5387 6702 8644
6th Prize Rs.50/-
0063 0914 1857 4286 5690 7240 8816
0114 0926 1896 4428 5707 7311 8823
0148 0943 1910 4587 5806 7454 8831
0254 1004 2294 4635 6008 7757 9142
0269 1078 2373 4702 6210 7805 9314
0272 1087 2694 4770 6222 7948 9343
0318 1291 2814 4936 6242 7959 9348
0415 1343 3052 5012 6605 7995 9491
0484 1405 3090 5116 6669 8064 9579
0507 1441 3138 5301 6868 8067 9732
0577 1451 3666 5435 6943 8103
0664 1480 3856 5457 6981 8132
0678 1666 3937 5549 7011 8305
0716 1763 3993 5572 7056 8596
0865 1797 4020 5577 7122 8656

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 554541
2nd Prize Rs.7000/- 52749
3rd Prize Rs.3500/-
07655 22252 23533 38460 53111
58586 59915 66123 66263 87392
4th Prize Rs.200/-
1047 1307 1486 1858 2233 2529 3541
3627 9654 9744
5th Prize Rs.100/-
0418 0865 5297 5942 6003 8054 8345
9205 9785 9983
6th Prize Rs.50/-
0129 1537 2549 3943 6142 7361 8600
0212 1737 2794 4093 6183 7501 8652
0256 1823 3023 4193 6544 7661 8792
0291 1831 3068 4431 6627 7664 9079
0373 1930 3287 4489 6632 7771 9081
0414 1966 3409 4662 6656 7780 9240
0490 2087 3451 5073 6749 7987 9249
0721 2130 3480 5159 6816 8006 9301
0729 2132 3547 5192 6984 8055 9911
0756 2134 3655 5434 6998 8114 9986
0823 2180 3714 5441 7036 8145
0992 2222 3760 5552 7073 8216
1067 2335 3769 5644 7175 8250
1082 2445 3815 5836 7286 8410
1337 2446 3941 5911 7290 8557

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:20/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 276276
2nd Prize Rs.7000/- 98237
3rd Prize Rs.3500/-
13685 19898 24755 34867 41321
56342 67851 74363 83406 83659
4th Prize Rs.200/-
0855 2507 3408 5647 5884 6528 6891
7091 7306 8422
5th Prize Rs.100/-
0129 0369 1932 3182 4506 5319 6964
7032 8902 9361
6th Prize Rs.50/-
0119 1325 2872 3918 5933 7416 9335
0157 1388 3003 4182 6137 7434 9392
0200 1801 3146 4368 6263 7635 9528
0322 1861 3177 4414 6422 7690 9531
0498 1883 3280 4458 6440 7715 9541
0543 1918 3284 4517 6561 7970 9622
0615 1975 3314 4749 6580 8214 9824
0635 2062 3321 4902 6693 8229 9859
0723 2162 3341 5490 6894 8392 9921
0731 2179 3420 5505 7126 8396 9980
0856 2199 3460 5603 7164 8463
1126 2257 3525 5614 7185 8915
1159 2312 3679 5687 7290 8939
1167 2536 3708 5822 7365 9012
1184 2707 3779 5850 7368 9107

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697892
2nd Prize Rs.7000/- 18997
3rd Prize Rs.3500/-
14342 15667 25781 38928 47567
53608 62389 75963 87230 99456
4th Prize Rs.200/-
0231 0770 3521 3991 4036 4670 4773
6214 7362 8330
5th Prize Rs.100/-
0283 2991 3120 4420 4724 4784 6206
7080 8238 8411
6th Prize Rs.50/-
0131 2352 3605 5137 6187 7128 9004
0150 2358 3904 5161 6241 7184 9018
0151 2449 3924 5185 6395 7442 9093
0193 2583 3945 5340 6500 7477 9183
0247 2681 4008 5482 6563 7687 9243
0504 2706 4034 5619 6601 7760 9255
0544 2757 4086 5663 6619 7800 9319
0694 2838 4304 5665 6654 7890 9553
0964 3016 4495 5701 6663 7971 9576
1327 3121 4571 5843 6778 8078 9663
1338 3306 4638 5877 6828 8181
1421 3331 4713 5889 6911 8264
2023 3468 4727 5916 6953 8359
2227 3479 4798 5956 6963 8432
2241 3571 4851 6081 6993 8616

# ఓ రాజమహల్

≫ ధనంతో భవంతి నిర్మించుకునన సిఎంకు పేదలు, పెత్తందారులు అంటూ మాట్లాడే అర్హత లేదన్నారు. టూరిజం ప్రాజెక్టు పేరిట కోర్టులు, బ్యాంకులను తప్పుదారి పట్టించిన ఈ ప్రభుత్వంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. రుషికొండపై సిఎం క్యాంపు కార్యాలయం కోసం చేస్తున్న ఖర్చు. విలాసవంతమైన ఏర్పాట్లపై సోమవారం నాదెండ్ల మనోహర్ వీడియో సందేశంలో మాట్లాడారు. విశాఖలో రుషికొండపై రూ.108.30 కోట్ల అంచనాలతో టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పిన పర్యాటకశాఖ... కోర్టులు, బ్యాంకులను తప్పుదోవ పట్టించి గుట్టుచప్పుడు కాకుండా రూ.451.67 కోట్లు వెచ్చించి సిఎం కోసం కార్యాలయం, నివాస భవనాలను నిర్మించిందన్నారు. ప్రపంచంలో ఏదేశ అధినేత కూడ నివాస భవనాల కోసం ఇంతలా ప్రజాధనాన్ని వెచ్చించలేదన్నారు. ప్రభుత్వ ఖజానాకు ధర్మకర్తలా వ్యవహరించాల్సి న సిఎం తన విలాసాల కోసం ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయటం ఏంటని ప్రశ్నించారు.. ఓ మంత్రిగా రెండు రోజులనాడు కూడ అక్కడ కట్టేది టూరిజం రిసార్ట్స్ అని అంటున్నారని, ఆయనే చెబుతున్నారని అన్నారు.. గండికోట దగ్గర ఒబెరాయ్ గ్రూప్ సెవెన్‌స్టార్ హోటల్ నిర్మిస్తుందని చెప్పారన్నారు. ప్రపంచంలోఉన్నవే మూడోనాలుగో 7స్టార్ హోటల్స్ గండికోటలో వస్తుందని చెప్పారన్నారు. ఆ హోటల్ డిపిఆర్ చూస్తే రూ.350 కోట్ల ఖర్చు అని ఉందన్నారు. రుషికొండ ప్యాలెస్‌కుమాత్రం రూ.451.67 కోట్లు అంటే ఏంటని ప్రశ్నించారు.

# రాజీలేదు

≫ ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభతరం అవుతుందన్నారు. విశాఖ నుంచి రాయలసీమ ప్రాంతానికి అత్యంత వేగంగా నడిచే రైళ్ళకోసం హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు కావాల్సి న అవసరం ఉందన్నారు.విశాఖ వయా కర్నూలు మీదుగా కడపకు అత్యంత వేగం నడిచే రైళ్ళ కోసం ఒత్తిడి తీసుకు రావాలన్నారు.దీని వల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయి.విశాఖ రైల్వేజోన్ అంశంపై కుడా దృష్టి పెట్టాలన్నారు.

విజయవాడ, విశాఖ, తిరుపతి ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మారుస్తాన న్నారు. విశాఖలో నేవీ కార్యకలాపాల వల్ల పౌర విమానాలకు తీవ్ర ఇబ్బంది వస్తోంది. దీంతో ఎయిర్‌పోర్ట్‌ను వేరే చోటుకు బదిలీ చేయాల్సి న అవసరం ఏర్పడిందన్నారు.

# సమాజంలోని అంతరాలకు చెక్

≫తిక మండలి చైర్‌పర్సన్ వంగపండు ఉష ఆధ్వర్యంలో ప్రదర్శించిననృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారిత చేయడం దుర్మార్గమా...**

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల పాలనతో విసిగిపోయి నిరాశ, నిస్పృహలతో నిట్టూరుస్తున్న వర్గాలకు జగన్ తన జనరంజక పాల నతో వెలుగులు నింపారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి దుర్మార్గుడని చంద్రబాబు చెప్తున్నాడని, సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారత చేయడం దుర్మార్గమా, పేదలకు అసైన్డ్ భూమిపై అధికారులకు కట్టబెడుతూ చట్టబద్ధం చేయడ దుర్మార్గమా అని చంద్రబాబును ధర్మాన ప్రసాదరావు నిలదీ శారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని డ్వాక్రా, రైతు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయాన్ని ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. తన వర్గానికి చెందిన కొంతమంది ధనవంతులకు సంపద దోచిపెట్టడానికి చంద్రబాబు అధికారం వినియోగిస్తాడని మండిపడ్డారు. విశాఖను రాజధాని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు వస్తే ఈ ప్రాంతం వృద్ధి చెంది మన భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే మేలు జరుగుతుందన్నారు. ప్రతీ కార్యక్రమం జగన్ పాలనతో పారదర్శకంగా జరుగుతోందని, అవినీతి లేని సమాజాన్ని స్థాపిస్తున్నారని వివరించారు. ధనిక, పేద మధ్య ఉన్న అంతరాను తొలగించేది విద్య మాత్రమేనని సిఎం జగన్ గుర్తించారని, అందుకే నాడు-నేడు ద్వారా నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించారన్నారు. చంద్రబాబు పదేపదే అభివృద్ధి చేశారని చెబుతుంటా దని, ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్కటంటే ఒక్కటి చెప్పాలని ధర్మాన ప్రసాదరావు సవాల్ చేశారు.

**ఈ రోజు మహిళలకు కొనుగోలు శక్తి పెరిగింది..**

మనం సంక్షేమం చేస్తూనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో ఉన్నామని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి అన్నారు. తాను మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 18 స్థానంలో ఉంటే జగన్ ప్రభుత్వంలో 7వ స్థానంలోకి వచ్చిందని మహిళల కొనుగోలు శక్తి పెరగడానికి సుమారు లక్ష నుంచి మూడు లక్ష రూపాయలు డిబిటి ద్వారా కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అందించడమే కారణం. జగన్ పాలనలో లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం తిరిగి తమను దీవించాలని కోరారు.

**ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలి..**

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ టిడిపి గతంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేయగా, జగన్ మాత్రం సిఎం అయిన వెంటనే రైతులకు, మహిళలకు, వృద్ధులకు, యువతకు చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ప్రజా ప్రతినిధులను ఉప ముఖ్య మంత్రులను ఉప ముఖ్యమంత్రులను చేసిన జగన్‌కు ఆయా వర్గాలన్నీ రుణ పడి ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ హయాంలో యలమంచిలిలో స్థాపించిన బ్రాండిక్స్ అపరల్ పార్కు, ఫార్మాసిటీ వంటి పారిశ్రామిక సంస్థల కారణంగా, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లా నిరుద్యోగులకు చేయూతనిచ్చి ఉపాధి లభిస్తోందన్నారు.

**యలమంచిలిలో ఎకరా కోటి రూపాయల విలువ ఘనత దివంగత నేత వైఎస్, సిఎం జగన్‌లదే : ఎమ్మెల్యే కన్నబాబు రాజు...**

యలమంచిలి ఎమ్మెల్యే కన్న బాబు రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన హయాంలో బిసిలను తొక్కి పడేశారని, ఏ రోజునా న్యాయం చేయలేదని గుర్తు చేశారు. జగన్ సిఎం అయిన తర్వాత అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చాని కెబినెట్‌లో 17 మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు, 4 రాజ్యసభ సీట్లు ఇచ్చారని, వెనుకబడిన వర్గాల పట్ల ఆయనకున్న ప్రేమకు ఇదే నిదర్శనమని వివరించారు. స్వర్గీయ వైఎస్ ఆనాడు చేసిన ఆలోచనలతో యలమంచిలి విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కన్నబాబు వెల్లడించారు. దీని కారణంగా నియోజకవర్గం విస్తృతంగా అభివృద్ధి చెందని నేపథ్యంలో కోటి రూపాయలకు తక్కువగా ఎక్కడా భూమి దొరకని పరిస్థితి ఉందంటే ఏ స్థాయిలో పురోగతి సాధించామో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల రాష్ట్రాల్లో తనిఖీలు: భారీగా డ్రగ్స్, నగదు, మద్యం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** దేశంలోని 5 రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ ఎన్నికల కమిషన్ అధికారుల తనిఖీలో భారీగా నగదు, మద్యంపట్టుబడుతోంది. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 5 రాష్ట్రాల్లో రూ.1,760 కోట్ల విలువైన మద్యం, నగదు, డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నట్లు ఇసి ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు జరిగిన సోదాల్లో దొరికిన ఆస్తులకంటే ఇవి 7 రెట్లు ఎక్కువని పోల్‌ప్యానెల్ పేర్కొంది. ఇప్పటికే మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఎన్నికలు జరగగా, రాజస్థాన్, తెలంగాణలో నవంబర్ 25, నవంబర్30న పోలింగ్ జరగనుంది.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
నవమి రా.1.10, శతభిష రా.8.01
వ.రా.2.04-3.33, దు.ఉ.8.30-9.15,
2) రా.10.37-11.27
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** లలితకళలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. బహుమతులను ఇచ్చిపుచ్చుకుంటారు.

**మిథునం :** వ్యక్తిగత ప్రతిష్టను పెంపొందించుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు.

**కర్కాటకం :** మీకు మేలు కలిగించే సంఘటనలు చోటు చేసుకుంటాయి. పనులలో వేగం కనబడుతుంది.

**సింహం :** ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి గాను అనుకూలమైన మార్గాలు లభిస్తాయి.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. ధన లాభ సూచన.

**తుల :** ప్రకృతి వైద్యం పట్ల మక్కువను చూపుతారు. క్షణం తీరిక లేకుండా కాలాన్ని గడుపుతారు.

**వృశ్చికం :** సన్నిహిత వర్గం యొక్క అభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**ధనుస్సు :** మిత భాషిత్వాన్ని, సహనాన్ని, ఓర్పును కలిగి ఉంటారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు.

**మకరం :** సహోద్యోగులు అసూయపడే విధంగా మీ పని తీరు ఉంటుంది. వత్తిడికి లోనవుతారు.

**కుంభం :** అకౌంట్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటారు. ఓర్పును కలిగి ఉండండి.

**మీనం :** రావలసిన ధనం సకాలంలో చేతికందివస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 12 వెల : 6.50

నేడు తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 10లో
రేపు పుట్టపర్తి రానున్న రాష్ట్రపతి, గవర్నర్



# చంద్రబాబుకు బెయిలు

## స్కిల్ స్కాంలో మంజూరు చేసిన హైకోర్టు

## 28 దాకా మధ్యంతర బెయిలు షరతులు అమలు

## 29 నుంచి సభలు, సమావేశాలకు అనుమతి

## 30న ఏసిబి కోర్టుకు హాజరు

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఏసిబి కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు.చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసిబికోర్టులో అందించాలని ఆదేశాలుజారీ చేసారు. సాక్ష్యాలను ప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు.నిధులు విడుదల చేసినంత మాత్రాననేరంలో పాత్ర ఉందని చెప్పలేమన్నారు. చంద్రబాబు,తెలుగుదేశం ఖాతాకు నిధులు మళ్లింపుపై ఆధారాలపై స్పష్టమైన సమాచారం అవసరమై ఉంది. ప్రతి ఉపగుత్తేదారుల తప్పులకు సిఎంను బాధ్యుడా అన్న అంశంపైన అధ్యయనం జరగాలన్నారు, అంతవరకు ఆయన బాధ్యుడు అవుతాడని స్పష్టం చేయలేమన్నారు. ఉల్లంఘనలపై అధికారులకు సిఎం జగన్‌కు చెప్పినట్లు ప్రాథమిక ఆధారాలు లేవు.ఈ కేసు విచారణ మొదలయ్యాక 22 నెలలు చంద్రబాబు బయటే ఉన్నారు.

కొద్ది రోజులకు ముందు కొన్ని కీలకాధారాలును సిఐడి ఈ కేసులో సంపాదించినట్లు వెల్లడించింది. వీటి ఆధారంగా ఈ కేసులో చంద్రబాబును కీలక నిందితునిగా పేర్కొంటూ సిఐడి చంద్రబాబును అరెస్ట్‌చేసింది. ఈకేసులో విచారణ కాలంలో చంద్రబాబు కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారంలేదని ఆయనతరపు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తి ఎదుట వాదించారు. విచారణ కాలంలో ఆయన కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారం లేదన్నారు. ≫2



# భగ్గుమన్న ఫిషింగ్ హార్బర్

- 50 బోట్లు పూర్తిగా దగ్ధం
- మరో 40 బోట్ల ధ్వంసం
- దాదాపు 40 కోట్ల ఆస్తి నష్టం
- రోడ్డునపడ్డ వేలాది కుటుంబాలు
- ఘటనా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనంద రెడ్డి
- ప్రమాదంపై సిఎం జగన్ దిగ్భ్రాంతి.. దర్యాప్తునకు ఆదేశం
- ఓ యూట్యూబర్ చర్యగా అనుమానాలు
- పోలీసుల అదుపులో యూట్యూబర్?
- 80 శాతం నష్టపరిహారం ప్రకటించిన సిఎం జగన్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** విశాఖ హార్బర్ చరిత్రలో ఎప్పుడూ రగలేని విధంగా ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మత్స్యకారులందరూ గాఢనిద్రలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదం గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది. లక్షలు విలువ చేసే మత్స్య సంపదతో కూడిన 40 బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారుగా 35 నుంచి 40 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదానికి గురైన ఒక్కో బోటులో 5 నుంచి 6 లక్షల విలువైన చేపలుండడం అగ్ని ప్రమాదంలో అవి పూర్తిగా దగ్ధంకావడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి.. ఆకతాయిలు చేసిన పని వలన మత్స్యకారులు జీవనాధారాన్ని కోల్పోయారు.

**అగ్నికి ఆహుతై బూడిదైన 50 బోట్లు...**

విశాఖ హార్బర్‌లో ఆదివారం రాత్రి సుమారు 11గం. సమయంలో ఓ బోటు నుంచి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.. ఆ తర్వాత ఆ అగ్ని కీలలు హార్బర్లో నిలిచి ఉన్న మరో కొన్నిబోట్లకు వ్యాపించడంతో అవన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 40 కోట్ల మేర ఆస్తీ నష్టం జరిగింది. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న అగ్ని మాపక, పోలీస్ బృందాలు ఘటనా స్థలాన్ని చేరుకున్నాయి. ఎగిసి పడుతున్న అగ్ని కీలలను ఫైర్ ≫2

# హక్కుల సాధనలో రాజీలేదు

## విభజనతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

## కేంద్రం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

## ఢిల్లీలో నేడు జరిగే సమావేశానికి హాజరవులున్న అధికారుల బృందం



**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. విభజిత ఎపికి కేంద్రం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరాల్సిందేనన్నారు.ఈ విషయంలో మన హక్కుల సాధనలో రాజీపడేది లేదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో కొత్తగా కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం కచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మాణానికి కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. వీటన్నింటిపై కేంద్రంపపై వత్తిడి పెంచాలన్నారు,.రాష్ట్ర విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌ల్లో పేర్కొన్న అంశాల పురోగతిపై నేడు కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం జరుగుతుంది.ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా పలువురు అధికారులు హజరవుతున్నారు. వారం దరితో సిఎం జగన్ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.వారికి పలు విషయాలను వివరిస్తూ విభజనజరిగి పదేళ్ల కావొస్తున్న చట్టంలో పేర్కొన్న అంశాలు అమలు కాకుండా అలానే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనన్నారు.

అప్పుల్లో 58శాతం, ఎపికి 42శాతం తెలంగాణాకు కేటాయించారు. కాని రెవిన్యూపరంగా 58శాతం, తెలంగాణాకు కేటాయించారు.రెవెన్యూపరంగా 58 శాతం,42శాతం ఎపికి వచ్చిందన్నారు. పరిస్థితి ఇలాఉంటే రాష్ట్ర ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయన్నాయి. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు. పోలవరంకు నిధుల సమస్యలున్నాయి, తెలంగాణా ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిలు కుడా రాలేదన్నారు. అధికార వికేంద్రీకరణ సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు. మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థను అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిర అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం నుంచి సమగ్ర సహకారం,సహయం అవసరమన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎపి పట్ల కేంద్రం తప్పనిసరిగా ప్రత్యేకత చూపించాల్సిన అవసరం ఉందన్నారు.అప్పుడే విభజన నష్టాల నుంచి మన రాష్ట్రం గట్టెక్కగలుగుతుందన్నారు. అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు.ఈ ప్రాంతాల మధ్య సమతుల్యమైన,సమగ్రమైన అభివృద్ధి మన బాధ్యత అన్నారు.మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమగ్రమైన సహకారం,సహాయం అవసరమన్నారు. దీని కోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం హామీనిచ్చిందన్నారు. స్టీల్ ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్ఎండీసీ నుంచి గనులు కేటాయింపు చేయాలన్నారు. దీంతో ప్రతిపాదిత ≫2

# దగ్ధమైన బోటులన్నిటికి 80% తక్షణ పరిహారం

## - సిఎం జగన్ ప్రకటన

**విజయవాడ,నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సహాయం ప్రకటించారు.దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా అందించాలని ఆదేశించారు.విశాఖ పిషింగ్ హార్బర్ ఘటనపై ఈ ఉదయం జరిగిన సమావేశంలో సీఎంవో అధికారులు సిఎంకు వివరాలు అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు మంత్రి సిదిరి అప్పలరాజు సహా జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికకి వెళ్లారన్నారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్దదెబ్బ అన్నారు.

సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహ రించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్ధం చెబుతూ మత్స్యకారుల జీవితాలను తిరిగి నిల బెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు..అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారం ఇవ్వాలని,వారు తిరిగి జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు.



# సిఎం క్యాంప్ ఆఫీసు ఓ రాజమహల్

## రూ. 451 కోట్లతో రుషికొండలో నిర్మించింది నిజంకాదా?

## జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు యుద్ధం జరుగుతోందని సభలు, సమావేశాల్లో పదేపదే మాట్లాడుతన్న సిఎం.. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం కోసం పేదలకు సెంటు భూమి ఇచ్చి, తనేమో రుషికొండపై 9ఎకరాల్లో రూ.451 కోట్లలో రాజమహల్ నిర్మించుకుంటున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏడు నక్షత్రాల హోటల్‌కంటే ఖరీదైన, విలాసవంతమైన భవంతిని ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు.

ఒబెరాయ్‌గ్రూపు గండికోటలోఏడునక్షత్రాల హోటల్ నిర్మించటానికి రూ.350కోట్లు ఖర్చు అంటూ డిపిఆర్‌ఇస్తే. సిఎం క్యాంపుకార్యాలయానికి మాత్రం రూ.451.67 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజా ≫2



# సామాజిక ప్రయోజనాలకే కులగణన

## - మంత్రి వేణుగోపాల కృష్ణ

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక ప్రయోజనాల కోసమే రా ష్ట్రంలో కుల గణనను చేపట్టామని ఎపి బిసి సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ (వేణు) అన్నారు.కులగణన ద్వారా ఒక చారిత్రక ఘట్టానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఏపీలో కులగణన-2023పై ప్రాంతీయ సదస్సు విజయవాడలో జరుగు తుంది. ఈ సదస్సులో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ సిఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయం చారి త్రాత్మకమన్నారు. దేశంలో అన్నిరాష్ట్రాలు జగన్ ఆలోచనలను అనుసరిస్తున్నాయన్నారు. గతంలో మంజునాథన్ కమిషన్ విఫలమైందన్నారు. అందుకే సిఎం జగన్ శాశ్వత బిసి కమిషన్‌ను వేసారన్నారు. బీహార్‌లో కులగణనకు రాజకీయకోణం ఉందన్నారు. మన సిఎం జగన్ మాత్రం ఈ ≫2

# అన్ని జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌లు

## విమాన ప్రయాణం సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చే దిశలో కార్యచరణ ముమ్మరం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.వ్యాపార వాణిజ్య, రవాణా రంగాల పరంగా ప్రజలకు ప్రయోజనం లభించాలంటే డోమేస్టిక్ విమాన ప్రయాణాలు అందుబాటులోకి రావాలన్నారు.ఈ దిశలో కీలక కార్యచరణ అవసరమన్నారు. విమాన ప్రయాణం సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అందుబాటులోకి తీసుకుని రావాలని తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రవాణా సులభ తరం కావడం వలన విద్య,వాణిజ్య,వర్తక సంబంధాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్ట్ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.అధికారులకు విమానయానానికి సంబంధించి అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీచేస్తూ. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎయిర్ పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు. బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్‌అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు.

నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ తెలిపారు.పోర్టులపైన సిఎం జగన్ సమీక్ష రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యతం ప్రాధాన్యతగా తీసుకొని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సివుందన్నారు.



సోమవారం యలమంచిలిలో జరిగిన సామాజిక సాదికార బస్సుయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

# సమాజంలోని అంతరాలకు చెక్

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మొదటి మెట్టుపైకి తెచ్చిన సిఎం జగన్: మంత్రి ధర్మాన

## ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను డిప్యూటీ సిఎంలను చేసిన జగన్: ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**యలమంచిలి, నవంబరు 20, ప్రభాతవార్త:** సామాజిక అంతరాలను తొలగించడమే జగన్ చేసిన తప్పా, చంద్రబాబు చేసిన అభివృద్ధి ఎంత వరకు జీవన ప్రమాణాలు పెంచాయో చెప్పాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అశేష జనసందోహం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రలో సామాజిక సాధికార బస్సుయాత్ర జోరుగా సాగుతోంది. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ప్రజలు సుస్వాగత నినాదాలతో ఘనంగా సాగింది. బస్సు యాత్రలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కన్నబాబు రాజు తదితరులు కలిసి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం అచ్యుతాపురం పోలీస్‌గ్రౌండ్స్‌లో భారీబహిరంగసభ జరిగింది. సభ ప్రారంభానికి రాష్ట్ర సాంస్కృ ≫2


బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

వార్త

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషికన్నా అద్భుతమైనది ఏమీ లేదు.

- సోఫోక్లిస్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇదే అక్షరాల నిజం అనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా ఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలోనూ పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర నిఘా విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో విమానాశ్రయాల్లోనూ ఇతర ప్రాంతాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ రూ.500 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ మధ్యఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవేకాదు. అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నాయి. ఇక విమానాల్లో రహస్యంగా తీసుకువస్తున్న మత్తుపదార్థాలు తక్కువేమీ కాదు. ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైరెటీల్లో మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అస్సాంలో వెలుగుచూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలు అంగీకరిస్తున్నారు. ముంబయి మహానగరంలో కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడం లేదు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా యథేచ్ఛగా సాగుచేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ పోలీసు అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడతారనే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు, రైతు కూలీలు,ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అంతేకాదు అత్యంత విలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు ఆఫ్ఘనిస్తాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. మరోపక్కన మయన్మార్‌లో రెండేళ్ల క్రితం జరిగిన సైనిక తిరుగుబాటు నుంచి మణిపూర్, మిజోరంలలోకి భారీగా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్యభారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశభద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.ఈ యేడాది జనవరి, అక్టోబరు మధ్యకాలంలో మయన్మార్ వలసదారుల నుంచి పద్దెనిమిది ఆయుధాలు, డెబ్బైనాలుగు కోట్ల రూపాయల విలువైన అక్రమ రవాణా వస్తువులు దాదాపు రెండువందల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. మొత్తం మీద ఈ సరఫరా ముఠాలు కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు, తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా మత్తు పదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం అంచనాలకు మించిపోతున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా అమాంతం కొన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. వాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మరోపక్కన ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు.జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు వేలాది టన్నులకుపైగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం విస్తరించడం అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది.అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.ముఖ్యంగా మాదకద్రవ్యాల సరఫరాలో పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్ర ధారులను కూడా బయటకు తీయాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వ వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరంగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, సింగపూర్, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్ష విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకుంటే తప్ప ఇది ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మానవుని నడక నవగ్రహాల మీద కాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

# సామాజిక మాధ్యమాలదే కీలక పాత్ర!

**వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్తవహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి.**



డా.పోలం సైదులు

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) జీవితంలోఒకభాగం అయిపోయింది. అది లేకపోతే జీవితమే లేనట్లుగా తయారై, అందులో యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడానికే అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సివచ్చేది. కానీ సామాజిక మాధ్యమాల వినియోగం వాడుకలోకి వచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికి రాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనే ఉన్నాం. దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉండటం. అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజిక మాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది. ఎవరైనా, ఎప్పుడైనా, ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది.అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏంజరుగుతుందో, జరగబోతుందో అనే విషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్, న్యూస్ ఛానల్స్ చూస్తేనే తెలిసేది. కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగే విషయాలను తెలుసుకోవడానికి దోహదపడుతుంది. అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పకతప్పదు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ నెట్‌వర్క్స్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పక్కర్లేదు. ప్రత్యేకంగా ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్లతున్నాయి.2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్‌తో ప్రారంభించి ఫేస్‌బుక్, తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్‌లను ఉపయోగించుకుంటూ అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్ని నడుపుతున్న యూపిఏ పార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, మరోకపక్క ఎన్డీయే అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని, అవినీతిరహిత పాలన అందిస్తానని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, తమ మేనిఫెస్టోను రూపొందించి సామాజిక మాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది.

నాటి నుండి నేటివరకు ఆ ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలు పెట్టినా సామాజిక మాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతా పార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజిక మాధ్యమాల వినియోగంలో పరిగెడుతున్నాయని చెప్పవచ్చు. నేడు ఒక్కొక్క ఇంట్లో రెండుకుపైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగుతున్నది. ధనిక,పేద, అక్షరాస్యుడు, నిరక్ష్యరాస్యుడనే బేధాలు లేకుండా వ్యవసాయ కూలీలు,జంతువుల కాపలాదారులు సైతం స్మార్ట్‌ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాల్లో అకౌంట్స్ తెరిచి ఉపయోగిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.అలాగే నేడు ఉన్నతమైన విద్యనభ్యసించి వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు, నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు. ప్రభు





త్వాల పనితీరును, రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలో ఉన్నారు. వీరందరూ తీరిక సమయాల్లోసామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్‌బుక్,ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్‌లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. తెలంగాణ రాష్ట్రంలో సైతం గతంలో ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పలు సమస్యలకు స్పందిస్తూ వెంటనే పరిష్కారానికై చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే ప్రతిపక్షనాయకులు సైతం సామాజిక మాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసి అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు. గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా, తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియచేయాలనుకున్నా ప్రజల మన్ననలు పొందటానికి ఏ పని చేసినా కేవలం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడే వారు. కానీ నేడు ఆ పరిస్థితులు మారి ఏ విషయాన్ని అయినా క్షణాల్లో ప్రజలకు అందచేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పకతప్పదు. ప్రతి విషయం, ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించడానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్స్టాగ్రామ్‌లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను ప్రతి విషయాన్ని కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్, పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు. ఈ మధ్య ప్రజలు సైతం పలురకాల విషయాలను సంఘటనలను సమాచారాలను డ్రాఫ్ట్ ద్వారానో, ఫొటోల ద్వారానో వీడియో రూపంలో గానీ అప్లోడ్‌చేసి ప్రజల్లో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటున్నారు. అందుకే ఈ దఫా జరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీ మేనిఫెస్టో ఏంటి? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు? ఇతరులపై వారు చేసే కామెంట్స్‌ఏంటి? వివిధ రకాల సర్వేలు ఏంచెబుతున్నాయి? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజం లేకపోలేదు. ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవ పరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ చేస్తున్నారు? అందులో సమర్థుడైన వ్యక్తి ఎవరు? ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలరు? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పని చేయగలరు? వాస్తవిక సమాచారాన్ని, వివరాలను వివరిస్తూ ప్రజలకు తెలియచేస్తూ ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్త వహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి. ●

# నిరుద్యోగులను పట్టించుకోని పార్టీలెందుకు?

నామాల ఆజాద్

అరవై యేళ్ల ఆంధ్ర పాలకుల చేతిలో బందీ అయిన తెలంగాణ నేడు స్వరాష్ట్ర పాలకుల చేతిలో బంది అయింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంతో సాగిన పోరాటం సొంత రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ ప్రయోజనాలు కాపాడటానికి మాత్రమే పరిమితం అయింది. విశ్వవిద్యాలయాల కేంద్రంగా,విద్యార్థుల అమరుల త్యాగాల పునాదుల మీద సాగిన తెలంగాణ ఉద్యమం గ్రామస్థాయిలో తెలంగాణ వాదానికి బాటలు వేసింది. నాటి పాలకులు, కుహనా ఉద్యమకారులు ఉద్యమ విచ్చినానికి పన్నిన కుట్రలను, కుయుక్తులను చేధించింది.పోలీసు నిర్బంధాలు, లాఠీ తూటాలు, అక్రమ అరెస్టులు, కేసులకు బెదరకుండా మొక్కవోనిదీక్షతో ఉద్యమం ముందుకు సాగింది. మిలియన్ మార్చ్, సాగరహారం, రైలురోకో, రాస్తారోకో,సకల జనుల సమ్మె లాంటి అనేకరకాల పోరాటాలు, ఉద్యమ జ్వాలలు రాజేయడానికి చేసిన ప్రాణత్యాగాలు స్వరాష్ట్ర సాధనలో అజరామరం. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల పునాదులపైన గద్దెనెక్కిన కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా అమరవీరుల ఆశయాలపై, విద్యార్థుల ఆకాంక్షలపై నీళ్లు జల్లుతూనే ఉన్నది. ఈ తీరు నేడు తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోపడ్డ చందంగా మారింది. గత ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ విద్యార్థి యువతకు అరచేతిలో వైకుంఠం చూపే హామీలను ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు అధికార పీఠాన్ని అడ్డంపెట్టుకొని ఇచ్చినహామీల్లో ఏఒక్కటి నెరవేర్చకుండా పూర్తిగా విస్మరించారు.విద్యారంగ మనుగడను విద్యార్థి, యువత భవిష్యత్తు జీవితాల్లో ప్రశ్నార్థకంగా మార్చివేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు ఊసే లేదు. గత ఎన్నికల్లో అచ్చేదిన్ అంటూ అధికారంలోకి రాగానే యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, ఇంటికొక ఉద్యోగం అన్న కెసిఆర్ ప్రభుత్వాలు తెలంగాణ విద్యార్థి, యువతను మోసపూరిత మాటలతో నయవంచనకు గురి చేశారు. విద్యార్థిలోకం అగ్రభాగాన నిలబడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ ప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. గతనాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థిలోకం అనేక అవస్థలు పడుతున్నారు. కెజి నుండి పీజివరకు ఉచిత ఇద్య అందిస్తామని కులాల వారిగా వర్గీకరణ చేసి ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలలో, అరకొర వసతులతో, కాంట్రాక్టు అధ్యాపకులతో, సరిపడ నిధుల కేటాయింపులు లేక కునారిల్లుతున్నాయి. గురుకులాలు, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం లభించక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తూ అద్దె భవనాలలో, ఇరుకు గదుల్లో అత్తేసరు వసతులతో చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నిరాధారణకు గురై నిధులు లేక విద్యాప్రమాణాలు, పరిశోధనలు కుంటుబడి పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయాయి. కష్టపడి చదివి యూనివర్సిటీలో సీటు సంపాదించిన పేద విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల బూచి చూపి కనీసం హాస్టల్ వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ యూనివర్సిటీల్లో నెలకొంది. విద్యను ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ పేదవర్గాలకు విద్యారంగాన్ని దూరంచేస్తున్నారు. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి చేయకుండా రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూసివేసింది. హైస్కూల్ నుండి యూనివర్సిటీ స్థాయివరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీచేయకపోవడంతో విద్యారంగం అగమ్యగోచరంగా తయారైంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యార్థుల మెదడులో కుల,మతాలనే విష బీజాలు నాటుతూ భావి భారత పౌరులను మతోన్మాదులుగా మార్చేందుకు విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుతంత్రాలకు పాల్పడుతున్నది. నూతన జాతీయ విద్యావిధానం 2020 అమలుతో దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలకు పూనుకున్నది. ఉన్నత చదువులు చదివినా సరైన కొలువులేక విద్యార్థి,యువత నిరుద్యోగ కుంపటిలో కూరుకుపోతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్నీ నేడు నిరుద్యోగ ఖర్ఖానాలుగా మారిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి చదువులకు తగిన ఉద్యోగ,ఉపాధి కల్పనలో ప్రభుత్వాలుపూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.ఉన్న ఉద్యోగాలు,ఊడగొడుతూ పేదల ఉద్యోగ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారు.నియామకాలకోసం టియస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ లీకులై ఉద్యోగాల కోసం విద్యార్థి,యువత పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు అయిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డిలు చేసిన సరైన నోటిఫికేషన్లు లేక కొలువులు రాకబతకలేక భవిష్యత్తు అంధకారంగా మారుతున్నది. విద్యార్థి యువతకు విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేని పార్టీలకు రాష్ట్రాన్ని పాలించే అర్హతలేదు. విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థి, యువత భవిష్యత్తును తెలంగాణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన పార్టీల నిజస్వరూపాన్ని ఈ ఎన్నికల్లో బట్టబయలు చేయాల్సిన అవశ్యకత నెలకొని ఉన్నది. గతంలో వారు చేసిన వాగ్దానాలు అమలు ఏ స్థాయిలో ఉన్నదో ఈ ఎన్నికల్లో అడగండి, కడగండి, ప్రశ్నించండి. ●

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తిస్తేనే పేదరిక నిర్మూలన


దుంగ జయరాం

తరతరాలుగా మానవ జాతిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య పేదరికం. పేదరిక శాపాన్ని రూపుమాపడం అంత సులభంకాదు. పేదరికం నుండి బయట పడడానికి ఒక రోజు చాలదేమోకానీ, పేదరికంలోనికి కూరుకుపోవడానికి ఒక సెకను చాలు. అవి ప్రకృతి ప్రకోపాలు అయినా కావచ్చు. మానవ నిర్మిత చర్యలైనా అవ్వొచ్చు. యుద్ధాలయినా కావచ్చు. లిబియాలో వరదలు, అఫ్ఘానిస్థాన్‌లో భూకంపాలు, ఇజ్రాయిల్ పాలస్తీనామధ్య యుద్ధం రెండు ప్రాంతాలలో పౌరులను పేదలుగా మార్చేశాయి. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనచేతిలో లేదు.కానీ యుద్ధాలు, ఉగ్రవాదం, తీవ్రవాదం లాంటివి ఆపడం మన చేతిలో ఉన్నదే. పేదరికం కొలవడానికి ఒక ప్రమాణం చాలదు. ఇది ఎన్నో అంశాలపై ఆధారపడి ఉంటుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా కుటుంబానికి కనీస జీవన ప్రమాణాలను భరించే ఆర్థిక వనరులు లేని పరిస్థితి పేదరికం అని చెప్పొచ్చు. పేదరికం అనేది కేవలం ఆర్థిక సమస్యకాదు. ఇది ఒక వ్యక్తి ఆదాయం, సమాజంలో గౌరవంగా జీవించేహక్కు రెండింటి కలబోత. వీరు వారి పేదరికానికి తోడుగా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం, సరైన గృహ వసతి లేకపోవడం,పోషకాహారాన్ని తినలేకపోవడం, సమన్యాయం పొందలేకపోవడం, రాజకీయశక్తి లేకపోవడం, నాణ్యమైన వైద్యం లభించకపోవడం మొదలైన ఇతర పరిస్థితులను కూడా కలిగి ఉంటారు. అంతర్జాతీయ నివేదికలు ప్రధానంగా ఒక కుటుంబం ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఐక్యరాజ్యసమితి విభాగమైన ఆర్థిక, సామాజిక వ్యవహారాల శాఖ పేదరికం లేని ప్రపంచం కోసం చర్యలను వేగవంతం చేసేలా ఉండాలని, 2030 అజెండాకు అనుగుణంగా స్థిరమైన అభివృద్ధి అనికూడా పరిగణించింది.దాని తీర్మానం 72,233 లో సాధారణ సభ 2018 నుండి 2027 మధ్య కాలాన్ని పేదరిక నిర్మూలన కోసం మూడవ ఐక్యరాజ్యసమితి దశాబ్దంగా ప్రకటించింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2023 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల్లో 1.1 బిలియన్ల (18 శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్ల (47.8శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్ల (34.9శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్ల (9.5శాతం), అరబ్ దేశాలలో 53మిలియన్ల (4.7శాతం)లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలలో 33 మిలియన్ల (4.7శాతం), యూరప్, మధ్య ఆసియా



దేశాలలో రెండు మిలియన్ల (0.2శాతం) మంది పేద ప్రజలు ఉన్నారు.ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్ప ఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566 మిలియన్ల మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే. 1.84 శాతం మంది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారుఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉందని తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-06లో 44.3 శాతం నుండి 2019-2021లో 11.8 శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5శాతం నుండి 1.5 శాతానికి తగ్గాయి.తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు, వెనుకబడిన వారి శాతం ఈ కాలంలో 16.4శాతం నుండి 2.7కి విద్యుత్ (29శాతం నుండి 2.1 శాతానికి),గృహ నిర్మాణం 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు, సామాజిక, ఆర్థిక సమూ హాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతో సహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర, సామాజిక అభివృద్ధి పథకాలు అయిన ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,సంసద్ ఆదర్శ్ గ్రామయోజన, బలహీనవర్గాల ఆర్థిక సాధికారత,ప్రధానమంత్రి గరబీకళ్యాణ్ యోజన, జాతీయ పోషకాహార మిషన్ పోషణ్ మొదలైనవి. ప్రభుత్వాలు చేయవలసిన పని వ్యాపారాలు, పౌర సమాజ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాలు నెలకొల్పాలి. పేదలందరికీ సమానమైన అభివృద్ధిని సాధించడానికి ఎవరూ మినహాయించబడకుండా లేదా వెనుకబడి ఉండకుండా చూసుకోవడానికి సంక్షేమ పథకాలు ఉండాలి. పరిశ్రమలు స్థాపనకు అనువైన వాతావరణంకల్పించి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నంచేయాలి. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడానికి వ్యవసాయాన్ని ఒకపరిశ్రమగా గుర్తించాలి. దీనికొరకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు గ్యారంటీరుగా వ్యవహరించాలి. వ్యవస్థలో అవినీతిని కట్టడి చేయాలి. అందరూ గౌరవంగా జీవించే పరిస్థితులను కల్పించడంద్వారా పేదరికాన్ని పూర్తిగానిర్మూలించడమే అంతిమలక్ష్యంగా పెట్టుకోవాలి.●

# ప్రజావాక్కు



## ఇంతకీ మీరేవిట్లు?

ఒకప్పుడు పల్లెల్లో, నగరాల్లో ఈ మాట ఎక్కువగా వినబడేది. మీరేకులం? అంటూ ఎంక్వయిరీ చేయడం అన్న మాట. మీరేవిట్లు అని అడగడం. అది ఈ మధ్య వినబడడం తగ్గింది. అంటే తెలుసుకోవాలన్న కుతూహలం తగ్గిందని కాదు. వేరే మార్గాల్లో తెలుసుకుంటున్నారు. డైరెక్ట్‌గా కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ పని ఇప్పుడు ప్రభుత్వం చేయబోతుంది అధికారికంగా. మీఇంటికి ప్రభుత్వ అధికారులు లేదా వలంటీర్లు వచ్చి అధునాతన యాప్‌లు, ట్యాబ్‌లు పట్టుకొని మిమ్మల్ని మీరేవిట్లు? అని అడిగి నోట్ చేసుకుంటారు. గమ్మత్తుగా ఉంది కదా! అయినా మంచికే లేండి. కులగణన అని కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించి దేశంలో తొంభై ఏళ్లు దాటింది. చివరి సారిగా 1931లో అలా లెక్కించారు. అప్పుడున్న 30కోట్ల జనాభాకు 100కోట్లు అదనంగా చేరింది. ఒక్క షెడ్యూల్ కులాలు, తెగలు తప్పించి మిగతా అన్ని కులాల్ని జనరల్ కేటగిరిలో లెక్కవేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌సహా కొన్నిరాష్ట్రాలు కులగణనకు పూనుకుంటున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఎవరి మాటలు నమ్మవొద్దు

మేం అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తాం అన్నారుఒకరు.మేంవస్తే బిసిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడతామని ఇప్పుడు మరొకరు అంటున్నారు.అప్పుడెప్పుడో అన్న మాట ఇప్పటివరకు అమలుకాలేదు.ఇప్పుడు అంటున్న మాటా అమలు కాబోదు. రాజకీయ నాయకుల మాటలు, వారి మేనిఫెస్టోలు ఎప్పటికి అమలుకావు.అలానే ప్రతి యేడాది దీపావళి రోజున రాత్రి పది గంటల తరువాత టపాసులు కాల్చకూడదని, బాంబులు పేల్చకూడదని పోలీసులు విధించే ఆంక్షలు కూడా ఎప్పుడూ నిజంకావు. అర్థరాత్రి సమయంలోనూ చెవులు చిల్లులు పడేలా చప్పుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

## ఆశ నిరాశే

ఎన్నికలు వస్తూంటాయి,పోతుంటాయి. ఆగ్రామం,ఆ వీధిలో అందరూ ఒకరికోసం మరొకరు కలిసి ఉండాలి అనే సోయిపోయింది.జల,శబ్ధ,వాతావరణ కాలుష్యాన్ని మించిన ప్రమాదస్థాయికి రాజకీయ కాలుష్యం చేరింది. ప్రజాధన వ్యయం పెరిగింది.ఎవరు ఏపార్టీలోగెలిచారో తెలియదు.ప్రతిప్రభుత్వంలో ఉంటారువారే.ఎన్నికైన పార్టీ నుంచి మారితే సభ్యత్వం రద్దయి ఆ ఖాళీ అలాగే ఉంచి తదుపరి ఎన్నికల వరకు రాష్ట్రపతి పాలనలోకి వచ్చేయాలి.

- వి.ఆర్.ఆర్.ఎ. రాజు, హైదరాబాద్

## అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలోని పాతబోయిన్ పల్లి ప్రధాన కూరగాయల మార్కెట్, డైమండ్‌పాయింట్, తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డులో సీతాఫల్ మండి టీ జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి యేడాది గడుస్తున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం వలన ట్రాఫిక్‌కు విపరీతమైన అంతరాయంకలుగుతుంది.తద్వారా పద్మవ్యూహంలో వాహనాలు చిక్కుకొని వాయుకాలుష్యంతోపాటు సమయం ఇంధనం వృధా అవ్వడం, తరచుగా ప్రమాదాలకు దారితీస్తూ ఉన్నది. ట్రాఫిక్ సిబ్బంది వాహనాలరాకపోకలను నియంత్రణ చేస్తున్న రాకపోకలకు విపరీతమైన జాప్యం జరుగుతున్నది. లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి అలంకారంగా ఉంచడం విచారించదగ్గ విషయం. డైమండ్ పాయింట్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ ఐదు రహదారులకు సరిగా ఉపయోగపడడం లేదని తెలుస్తున్నది. కావున సత్వరమే ఇక్కడ ఉన్న సిగ్నల్స్‌ను సరిచేసి నగరంలో అలంకారప్రాయంగా ఉన్న ఇతర ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

## బి.సి. ముఖ్యమంత్రి!

ప్రతిపక్షంలో ఉండగా బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఏం చేసారు? ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వడం కుదరదని ఖరాఖండిగా చెప్పేశారు. ఆందోళనలు, అలజడులు, గొడవలు ఎందరు ఎన్ని చేసినాససేమిరాఅన్నారు.అలాగే తెలంగాణలోఎన్నికల ముందు బిసిజపంచేస్తున్నారు.బిసిలపై ఎంతోప్రేమను కనబరుస్తున్నారు. బిజెపి పాలిత అతిపెద్ద రాష్ట్రంలో బిసి వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిగా నియమించలేని వారు తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న బిసిని పదవిలోంచి తీసి పడేసిన వారుఇప్పుడు పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామంటున్నారు. వీరి మాటలు నమ్మేటట్టుగా ఉన్నాయా?

-ఎమ్.ఎస్. శర్మ, హైదరాబాద్

## కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈపాలల్లో ప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులువిక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాల కొరకు ప్రజలజీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ
## : ఎంపి నందిగం సురేష్

విజయవాడ, నవంబర్ 20, ప్రభాతవార్త : ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, ఆ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుందని వారికి అనేక మేలులు చేయడంతో పాటు అనేక క్యాడర్లకు భరోసా కల్పిస్తూ, పేదవర్గాల సంక్షేమకోసం నిరంతరం భరోసా కల్పించడం కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి మాత్రమే సాధ్యమని బాపట్ల ఎంపి నందిగం సురేష్ అన్నారు. సోమవారం విజయవాడ కెఎల్‌రావ్ భవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు



సంక్షేమపథకాలు, రాష్ట్రాభివృద్ధి సమానంగా ఉత్తమంగా కొనసాగిస్తున్న ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక క్యాడర్‌లకు తాము భరోసా అందించామని, కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులైజేషన్, ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం, గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, వైద్య ఆరోగ్య శాఖ కమీషనరేట్ ఉద్యోగులకు జీరో వన్ జిరో పద్దులో జీతాలు, ఈ నెలలో ఉద్యోగులలో రావాల్సిన డిఎ మంజూరు చేశామని, ఆర్డబ్ల్యూఎస్ లో సమగ్ర గ్రామీణ నీటి సరఫరా విభాగంలో భరోసా లేని ఉద్యోగులను ఆప్కాస్ చేర్చే విషయం ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకెళ్ళానని, చంద్రశేఖరరెడ్డి భరోసానిచ్చారు. డా శ్రీనివాసరావు గోచిపాత మాట్లాడుతూ మానవ హక్కుల మెంబర్‌గా తనకు అవకాశమిచ్చిన సిఎం జగన్ మోహన్‌రెడ్డికి తాను రుణపడి వున్నానన్నారు. ఆయన ఆశయాల మేరకు తాను పేద ప్రజల హక్కులకు, మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా కాపాడడానికి కృషి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు సంక్షేమ సలహాదారులు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, లిడ్‌క్యాప్ డైరెక్టర్ కోనేరు సత్యప్రియ, మేడిపల్లి ఝాన్సీరాణి, సంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డా జి భానుమూర్తి, డా పి సిద్దార్ధబోయిన శ్రీనివాసరావు, కె సత్యంరాజ్, ఆర్‌డబు ్యఎస్ సిపిడబ్ల్యు ఎస్ స్కీం రాష్ట్ర నాయకులు రాయుడు శ్రీనివాస్ ప్రసాదబాబు, చినకొండయ్య, గోపాల్, నీలాచలం, మల్లికార్జున్ సంఘ కోశాధికారి ఎస్ హేమలత, పద్మ. షకీలా, రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు పట్ల హర్షం


ఎ కొండూరు, నవంబరు 20, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హైకోర్టు స్కిల్ స్కాం కేసులో బెయిల్ మంజూరు చేసినందుకు సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి



ఇంటివద్ద పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, గడ్డి రోజారాణి, ఎఎంసి మాజీ డైరెక్టర్ మల్లాది చంటి, టిడిపి బూత్ కన్వీనర్ ఒంటేరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు రూ.5వేలు అందజేత

ఎ కొండూరు, నవంబరు 20, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామ పంచాయతీ శివారు అట్లప్రగడ గ్రామంలో పల్లెపోగు నాగమణి (34) అనే దళితమహిళ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందడంతో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) దంపతులు పేద దళిత



కుటుంబానికి మట్టిఖర్చులు నిమిత్తం రూ.5వేలు తన స్వంత డబ్బును అందచేసి ఉదార స్వభావంతో మనవతా విలువలకు దర్పం పట్టారు. అంతేకాకుండా మృతురాలి పిల్లలకు భవిష్యత్‌లో ఎటువంటి సాయం కావాలన్నా ఆ పిల్లలకు అండగా ఉంటామని ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్) దంపతులు వారికి భరోసా కల్పించారు. బాణావతు చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ఎ కొండూరు, నవంబరు 20, ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఎ కొండూరు మండల శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎ కొండూరు సర్పంచ్ వెంపాటి రజని రాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంధాలయ అధికారిణి పి.సత్య ప్రసన్న కుమారి అనేక వ్యయ ప్రయాసలు వోర్చి ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమని ఆమె సేవాభావాన్ని ఉద్యోగ



బాధ్యతను అంకితభావాన్ని సర్పంచ్ రజని ప్రశంసించారు. ఈ వారం రోజులు గ్రంధాలయం వద్ద నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ వెంపాటి రజని రాజ్ బహుమతులు అందచేసి అభినందించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, గ్రంధ పాఠకులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## తెదేపా మైనార్టీ నేతల సంబరాలు

ఎ కొండూరు, నవంబరు 20, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల మైలవరం నియోజకవర్గం గొల్లపూడి (విజయవాడ) రూరల్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద సోమవారం బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ముస్లీం మహిళలు పాల్గొన్నారు.

## 'జీవన విధానంలో ఆధునిక శైలి'

విజయవాడ,నవంబర్ 20, ప్రభాతవార్త : హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఈనో.. ఇపుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్ చూవబుల్ బైట్స్‌ను ఈనో టాంగీలెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచుల్లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలిలో బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఆవిష్కరణలో సహజ పదార్థాలను కలిగి 1000 మి.గ్రా ఖటికా చూర్ణశక్తిని కలిగి ఉండగా, ఇది ఒక నిముషంలోపు ఎసిడిటిపై పనిచేస్తుందని తెలిపింది.


## 'గృహనిర్మాణంలో నాణ్యతకు పెద్దపీట'

విజయవాడ,నవంబర్ 20, ప్రభాతవార్త : దక్షిణ భారతదేశంలో రియల్ ఎస్టేట్ డవలపర్‌అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులోని కొంపల్లిలో ఉన్న తమ అల్ట్రా లగ్జరీ రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అపర్ణ గ్రీన్ స్కేప్స్‌ను గేటెడ్ కమ్యూనిటీ 13 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించినట్లు ప్రకటించింది. తాజా ఆవిష్కరణలో విశ్వాసానికి ప్రతిబింబ గృహాలను రూపొందించడంలో మా అచంచలమైన అంకిత భావాన్ని గృహ విభాగంపై కేంద్రీకృతం చేసినట్టు పేర్కొంది.

# అమరావతి వార్త



## స్మృతివనం పనులు త్వరగా పూర్తి చేయండి



విజయవాడ కార్పొరేషన్,నవంబరు 20,ప్రభాతవార్త: స్వరాజ్య మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ అంబేద్కర్ స్మృతివనం పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్మృతివనం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అంబేద్కర్ పడ్డ కష్టాలు,ఆయన చేసిన సేవలు,భావితరాలకు ఎంతగానో స్పూర్తిదాయకమని,ఆ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ప్రాజెక్ట్ మేనేజర్ జావీద్ పాల్గొన్నారు.

## 'స్పందన'కు 30 ఫిర్యాదులు

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 20,ప్రభాతవార్త: సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజల నుండి 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన




స్పందనలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి-5,టౌన్ ప్లానింగ్-15,రెవిన్యూ విభాగం-1,హెల్త్ విభాగం-1,పిఒ-యుసిడి విభాగం-6,ఎలక్షన్ విభాగం-1,ఎసి ప్రాజెక్ట్ విభాగం-1,మొత్తం 30 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి) రోహిణి,జాయింట్ డైరెక్టర్ అమృత్ కె.లత,సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్,చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) వెంకటలక్ష్మి,ఏడిహెచ్ శ్రీనివాస్,ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం'

విజయవాడ క్రైం,నవంబరు 20,ప్రభాతవార్త: సోమవారం నిర్వహించిన స్పందనలో డిసిపి వేజెండ్ల అజిత ప్రజల నుండి 91 ఫిర్యాదులను స్వీకరించారు. దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారి నుండి ఫిర్యాదులను స్వీకరించడం కొసమెరుపు. సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో నగదు లావాదేవీలకు




సంబంధించి14,సివిల్ వివాదాలకు సంబంధించి-21,వివిధ మోసాలకు సంబంధించి-13,ఇంటి అద్దె విషయానికి సంబంధించి-5,బైక్ చోరీకి సంబంధించి-1,కేసులు తరవగా పరిష్కరించాలని కోరుతూ-1,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు,సంఘటనలకు సంబంధించి 12 ఫిర్యాదులను స్వీకరించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయాన పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## నేడు ఇంటర్వ్యూలు: సిపిడివో భాగ్య రేణుక

నందిగామ, నవంబరు 20, ప్రభాతవార్త: నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకురాండ్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారు నందిగామ ఆర్డీవో కార్యాలయంలో (మంగళవారం) 21న ఉదయం 11 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సిపిడివో భాగ్య రేణుక తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన దేవినేని ఉమా



ఎ కొండూరు, నవంబరు 20, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు సోమవారం రాత్రి ఎస్ కన్వెన్షన్ హాల్లో వలీమా డిన్నర్ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర తెలుగు యువత నాయకుడు ఎస్ఎం సల్మాన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్, లుఖ్‌మాన్, ఏజాజ్, తదితర ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ నిర్లక్ష్యంతో కళ తప్పిన గ్రంథాలయ వారోత్సవాలు'

గుంటూరు కల్చరల్,నవంబర్ 20,ప్రభాతవార్త : వారం రోజులపాటు కొనసాగిన గ్రంధాలయ వారోత్సవాల్లో ఎక్కడా ఉత్సాహం కన్పించలేదని మొక్కుబడిగా మాత్రమే కొన్ని కార్య క్రమాలు జరిగాయని ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు.గతంలో లైబ్రరీలకు వచ్చి విజ్ఞాన సముపార్జనకు సమయాన్ని కేటాయించే విద్యార్థులు నేడు సెల్‌ఫోన్లకే అంకితమవుతున్నారని,వారిని మార్చాలిసిన పరిస్థితి ఉందని అందుకు వారం రోజుల గ్రంధాలయాల వారోత్సవాలను ఉపయోగించుకోవాల్సిందని అయితే ఎవరూ ఈ విషయమై ఆలోచించలేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ప్రభుత్వాలు గ్రంధాయాల వారోత్సవాలు చిత్తశుద్ధితో నిర్వహించి పుస్తకాల ప్రాధాన్యతపై అవగాహన శిబిరాలు ఏర్పాటుచేయాలని,గ్రంధాలయాల వారోత్సవాకు పూర్వ వైభవం కల్పించాలని కోరారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

మైలవరం, నవంబరు 20, ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా మైలవరం శాఖ గ్రంధాలయంలో సోమవారం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మైలవరం గ్రామ సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాధవీలత, రిటైర్డ్ ఎంఈవో జెడ్ నాగిరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం టి.సురేష్‌బాబు, ఎల్బీఆర్‌సి గ్రంథపాలకులు టి.సాంబశివరావు, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బొడ్డపాటి దాసు పాల్గొన్నారు. ఆ



క్రమంలో వారం రోజులు పాటు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రదానోత్సవం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విద్యార్థుల జ్ఞాన విజ్ఞాన ప్రకాశ జీవితానికి ఎంతో దోహదపడతాయన్నారు. సభాధ్యక్షులుగా కోయ సుధా మాట్లాడుతూ గ్రంధాలయాలు ప్రజల విజ్ఞాన ప్రగతికి సోపానాలై మానవాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయన్నారు. అనంతరం జాతీయ గీతం జనగణమణతో 56వ గ్రందాలయ వారోత్సవాల ముంగింపు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది నాగార్జున, సయ్యద్ అహ్మద్, రాంబాబు, కీర్తి, లక్ష్మి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## రజక ఆత్మగౌరవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మైలవరం, నవంబరు 20, ప్రభాతవార్త : సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా రజకులకు రానున్న ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న నాగార్జున యూనివర్శిటీ ఎదుట మైదానంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షమంది రజకులతో రజక ఆత్మగౌరవ మహాసభ నిర్వహించనున్న సందర్భంగా రాష్ట్ర రజక సంఘం (సిపిఐ)




అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావు, మైలవరం నియోజకవర్గ రజక సంఘ అధ్యక్షులు తాళ్ళూరి శేషగిరిరావు'ల అధ్యక్షతన మైలవరం మండలంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఆ క్రమంలో వారు మాట్లాడుతూ రజకులకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని, ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గవ్వలపల్లి చంద్రశేఖర్, తెనాలి అర్జున్‌రావు, బుద్ధవరపు గోపాల్‌రావు, తిరుపతిరావు, చంద్రగూడెంలో మల్లారపు పుల్లయ్య (శ్రీను), తెనాలి సూర్యనారాయణరావు, బుద్ధవరపు గోపాలరావు, మళ్లీ కేసరపు చెన్నారావు, తెనాలి. నరసింహారావు, మల్లారపు సాంబశివరావు, మల్లికేసరపు శ్రీనివాస్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సభలు

కంచికచర్ల, నవంబరు 20, ప్రభాతవార్త : జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సభ కంచికచర్ల శాఖ గ్రంధాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కంచికచర్ల మండల పరిషత్ అధ్యక్షులు మలక్ బషీర్, మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు నన్నపనేని నరసింహారావు, కంచికచర్ల మండల ఎంఈవో-2 బాలజీనాయక్,



మాజీ ఎంపిటిసి సభ్యులు వేల్పుల శ్రీనివాసరావు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆ క్రమంలో వక్తలు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన గ్రంథాలయంలో బాల సాహిత్యం, చరిత్ర, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, కథల పుస్తకాలు అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు విద్యార్థులు లైబ్రరీకి వచ్చి పుస్తకాలను వినియోగించుకుని విజ్ఞానవంతులుగా కావాలని కోరారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్‌లు అందచేశారు. గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో బిడిసి నిర్వాహకులు ఆవుల పేరయ్య, శ్రీను, నాగరాణి,శ్రీలక్ష్మి, వరలక్ష్మి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో సిఎం జగన్ పాలనే నెంబర్-1

నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : దేశంలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనే నెంబర్-1 అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం మొత్తం రావాలి జగన్ ...కావాలి జగన్ అని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. బలహీన వర్గాల వారికి 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత సిఎం వై.ఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. బలహీన వర్గాల వారి కోసం ఎన్నికలకు ముందు ఏది చెప్పారో అధికారంలోకి వచ్చిన తర్వాత చేతల్లో అదే వారికి చేసి చూపారని తెలిపారు. అందుకే సామాజిక సాధికార బస్సుయాత్రకు విశేషమైన స్పందన ప్రజల నుండి వస్తుందన్నారు.



పేదరికం పోవాలన్నది సిఎం జగన్ లక్ష్యమని పల్నాడుజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, కుంభా రవి, మంత్రి మేరుగ నాగార్జున, కర్నూలు ఎమ్మెల్యే అఫీజ్‌ఖాన్‌లు పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు సిద్ధాంతం దోచుకో దాచుకో పంచుకో అన్నారు. ఓటు బ్యాంక్‌గానే చూసిన బిసిలకు రాజకీయంగా, ఆర్థికంగా పెద్దపీఠ వేసింది సిఎం జగన్ అన్నారు. ఎందరో సిఎంలు రాష్ట్రాన్ని పాలించినా ఒక్క జగన్ మాత్రమే బలహీన వర్గాల వారికి అత్యధిక మేలును, సంక్షేమాన్ని, ఆర్థిక అభివృద్ధిని చేశారని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో 88 వేల కుటుంబాలు ఉంటే 80 వేలకు పైగా కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో మేలు జరిగిందన్నారు. అమ్మఒడి పథకాన్ని తమిళనాడు, నాడు - నేడు పథకాన్ని పంజాబ్ రాష్ట్రం, రైతు భరోసాను కేరళ, సచివాలయాన్ని ప్రధాని మోడీ ఆదర్శంగా తీసుకొని వారి వారి రాష్ట్రాలలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటే వైకాపా ఎటువంటి పాలన చేస్తుందో తేలిగ్గానే ప్రజలకు అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## స్కిల్‌కేసు జగన్ కుట్ర అని తేలిపోయింది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన నైపుణ్యాభివృద్ధి కేసు వందకు వంద శాతం రాజకీయ ప్రేరేపితం, జగన్ కుట్ర అని తేలతెల్లమైందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



చంద్రబాబుకి బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలే చంద్రబాబు ఏ తప్పు చేయలేదనటానికి, జగన్ ప్రభుత్వ కుట్రలు, సిఐడి అత్యుత్సాహానికి నిదర్శనమని ప్రత్తిపాటి అన్నారు. మూడు దఫాలుగా సిఎంగా చేసిన వ్యక్తిని, ప్రధాన ప్రతిపక్ష నేతను కనీసం ఆధారాలు లేకుండా ఇన్నిరోజులుగా వేదిస్తున్నారని మండిపడ్డారు. ఇంతకాలంగా మేము చెబుతూనే ఉన్నాం చంద్రబాబు ఏ తప్పుచేయలేదని, ఇప్పుడు న్యాయస్థానం ఆదేశాలే నిజం ఏమిటో ప్రజలకు తెలిశాయని చేస్తున్నాయని తెలిపారు. అడ్డగోలుగా చంద్రబాబుపై అభాండాలు వేసిన సిఐడి అధికారులు సెప్టెంబర్ 9న అర్ధరాత్రి నుంచి హడావుడి చేసి ఆయన్ను అరెస్ట్‌చేశారని దుయ్యబట్టారు. కనీసం మర్యాదలు పాటించకుండా శారీరకంగా, మానసికంగా వేదించారన్నారు. వందలకోట్లు చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారని, ఆ నగదును తర్వాత వ్యక్తిగత ఖాతాలకు తీసుకొని దోచుకున్నారని అనడంతోపాటు అదే విషయంపై సిఐడి, ఏఏజి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ చెప్పి చంద్రబాబు పరువు ప్రతిష్టలపై బురదచల్లాలని చూశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరా కోర్టుకి ఇచ్చిన అఫిడవిట్ సమర్పించిన ఆధారాల్లో ఎక్కడా కూడా చంద్రబాబుగానీ, తెలుగుదేశం పార్టీ ఖాతాకుగానీ రూపాయి జమ అయినట్లు చూపలేక పోయిందన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన మిగిలిన అక్రమ కేసులన్నీ కూడా రాజకీయ ప్రేరేపితం, దురుద్దేశంతో పెడుతున్నవేనని, మధ్యంతర బెయిల్‌కు సంబందించి హైకోర్టు విధించిన షరతులు ఈనెల 28తో తొలగిపోతాయని, 29నుంచి జగన్ ప్రభుత్వానికి అసలైన పండగ ఉంటుందని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో 20 మంది పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు

చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: చిలకలూరిపేట కాకతీయసేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ పరిధిలో ఉన్న కాకతీయ సేవాసమితి ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలోని 20మంది పేద విద్యార్ధులకు ఉపకార వేతనాలను పంపిణీచేశారు. నందమూరి తారకమారామారావు కళా ప్రాంగణంలో జరిగిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జ్యోతిర్మయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరక్టర్, గుంటూరు కమ్మ హస్టల్ భవనానికి రూ 4కోట్లు, శ్రీశైలం కమ్మసత్రంలో కళ్యాణమండపానికి



రూ 2 కోట్లు అందచేసిన దండా బ్రహ్మానందంను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు విద్య అందించే కార్యక్రమంలో తాను ఎల్లవేళలా ముందుంటానని, పేద విద్యార్ధులకు హస్టల్ నిర్మాణాలలో తనవంతుగా హితోదికంగా సహయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియచేశారు. చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న అన్ని కార్యక్రమాలకు తనవంతు సహయ సహకారాలుతప్పనిసరిగా అందచేస్తానని ఈ సందర్భంగా తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవాసమాఖ్య ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూకాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో 6 రాష్ట్రాలలో 90కి పైగా సంఘాలను ఎర్పాటుచేశామన్నారు. ఈ సంఘాల ద్వారా విద్య,వైద్యం తదుపరి కార్యక్రమాలకు సహయ సహకారాలు అందచేస్తున్నామన్నారు. ఎంతోమంది దాతల సహకారంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, చెన్నై, కర్ణాటక, మహరాష్ట్ర, ఒరిస్సా, రాష్ట్రాలలోకూడా ఈ కార్యక్రమాలనుకాకతీయ సేవా సమాఖ్యద్వారా అందచేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవాసమాఖ్య కార్యదర్శి వెలగా కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితి అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ, కోశాధికారి కోనేరు వెంకటరామారావు, చిలకలూరిపేట కాకతీయ సేవాసమితికి స్దలం దానంగా ఇచ్చిన గుంటు మస్తానయ్య, ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పేర్ని వీరనారాయణ, తిరుమల గ్రూప్ డైరక్టర్ పెరవలి కోటిరావు, సిసీ డైరక్టర్ అనిల్ రావిపూడి తండ్రి బ్రహ్మయ్య, చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి గౌరవ అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, అధ్యక్షులు పోట్రు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి దండా గోపి, ఉపాధ్యక్షులు ఈదర వెంకట్రావు, కోశాధికారి గుంటు హరిబాబు, సహయ కార్యదర్శి ముత్తవరపు కృష్ణమూర్తి, కార్యదర్శులు గుర్రం నాగపూర్ణచంద్రరావు, తొండెపు వెంకయ్య, సాదినేని కోటేశ్వరరావు, కొడాలి నాగేశ్వరరావు, రావెళ్ల రవికుమార్, ముప్పసాని ఆదినారాయణ, గుంటు కోటేశ్వరరావు, మద్దినేని జగదీష్‌బాబు, నాగబైరు శ్యాంప్రసాద్, గోపాళం నాగేశ్వరరావు, అంబటి సోంబాబు, కక్కెర నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## దుష్టశక్తులు ఏకమైనా బాబుగారిని ఏమి చేయలేవు : టిడిపి నాయకులు

చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద పండుగ వాతావరణం



నెలకొంది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు భారీగా బాణాసంచా కాల్చి, తదుపరి కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజం గెలిచిందని, ఎన్ని దుష్టశక్తులు ఏకమైనా అధినేత చంద్రబాబునాయుడుని ఏమి చేయలేవని తెలిపారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సోమవారం గడియారస్థంభం, సుభానీనగర్ రెండు అన్నక్యాంటీన్ల ద్వారా 610మంది పేదలకు, కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.

## చిలకలూరిపేట రోటరీ క్లబ్ విద్యార్థినికి ఆర్థికసాయం

చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గుంటూరులోని పారామెడికల్ ఇనిస్టిట్యూట్‌లో అనస్థీషియా కోర్సు చదువుకుంటున్న విద్యార్థినికి రెండు సంవత్సరాల



ఫీజును అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కావు వెంకట్రావు మాట్లాడుతూ అనస్థీషియాలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న పి బిందు అనితకు రెండు సంవత్సరముల ఫీజును అందించామన్నారు. బిందు అనిత తండ్రి రవిశంకర్ నరసరావుపేటలో కూలీపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, తన కుమార్తె ఫీజును కట్టలేని పరిస్థితులలో రోటరీక్లబ్ సభ్యులను ఆయన సంప్రదించడం జరిగిందన్నారు. కాగా అమెరికాకు చెందిన జాగర్లమూడి జ్యోతిర్మయి సహకారంతో క్లబ్ సభ్యులు బిందు అనితకు ఆర్థిక సహాయం ఎర్పాటుచేశామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థినికి ప్రతిరోజు నరసరావుపేటనుండి గుంటూరు ప్రయాణం కష్టమైతే గుంటూరులో ఉండేందుకు సరిపడా హాస్టల్ ఫీజుకూడా జ్యోతిర్మయి ఏర్పాటుచేసారని తెలిపినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జాగర్లమూడి జ్యోతిర్మయికి బిందుఅనిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా క్లబ్ సభ్యులు జ్యోతిర్మయి ఉదార స్వభావానికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆళ్ల వేమారెడ్డి, వివేకానంద సేవా సమితి కార్యదర్శి సత్యనారాయణ, రోటరీ డైరక్టర్లు తోటకూర వెంకటనారాయణ, కందిమళ్ల అంజిబాబు, ముత్తినేని వేంకటేశ్వర్లు, కందిమళ్ల సాంబశివరావు, యూసఫ్ అలీ, కొల్లా శివప్రసాద్, ముక్తార్ అహ్మద్, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: పట్టణంలో 27 వ వార్డులో రూ16లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చక్కా గోవిందరావు, వార్డు కౌన్సిలర్ శ్రీలక్ష్మి, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఏఈ జ్యోతి, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, కో ఆప్షన్ మెంబర్ అల్లాభక్షు, వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కుల దినోత్సవం



చిలకలూరిపేట,నవంబర్20,ప్రభాతవార్త: పట్టణంలో శాఖా గ్రంథాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన 56వ జాతీయ వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. సోమవారం బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐపి దాసరి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు



నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాలలో అరుదైన పుస్తకాల ప్రదర్శన, గాంధీ జీవిత చరిత్ర ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ గ్రంథాలయాలు ప్రజలను ఎంతో చైతన్యవంతులను చేశాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తెలుగు సాహితీమూర్తులు గాంధీ మహాత్ముని జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ సోము మల్లయ్య, గ్రంథాలయ అధికారి పోతిరెడ్డి రామాంజనేయరెడ్డి, కమిటీ సభ్యులు బత్తుల మురళీ, అధ్యాపకులు ఎం.ఎస్.సుధీర్, డాక్టర్ పిఎన్‌విడి మహేష్ పాల్గొన్నారు.

## బిసిల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : బిసిల అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని జమిందార్ ఫంక్షన్‌హాల్లో జిల్లా స్థాయి అఖిలపక్ష బిసి రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం జరుగుతుందన్నారు. టిడిపి కార్యాలయంలో బిసి నాయకులతో ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశానికి టిడిపితో పాటు జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి పాల్గొంటారన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో బిసిలపై అనేక దాడులు జరిగాయన్నారు. బిసిలకు ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంపై హర్షం

నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : చంద్రబాబుకు షరతులు లేని బెయిల్ మంజూరు కావడంపై టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ఎంతో అభివృద్ధిని అందించిన చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసు పెట్టారని తెలిపారు. చంద్రబాబుకు బెయిల్ రావడంతో అధికారపార్టీలో వణుకు ప్రారంభమైందన్నారు. నియోజకవర్గం మొత్తం సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. 53 రోజులు జైల్లో పెట్టినా, రెండేళ్ళుగా విచారణ చేస్తున్నా చంద్రబాబు అవినీతిని నిరూపించలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, విశ్వేశ్వరరావు, గూడూరు శేఖర్, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఖోఖో జట్టుకు కృష్ణవేణి విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త : జిల్లా ఖోఖో జట్టుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. పురుషుల, మహిళా జట్ల ఎంపిక ఈ నెల 19న



నిర్వహించారని తెలిపారు. దాసరి కోటేశ్వరరావు, వీరబ్రహ్మారెడ్డి, సి.హెచ్.పుల్లయ్య ఆధ్వర్యంలో జట్టు సభ్యులను ప్రకటించారు. కృష్ణవేణి కళాశాలకు చెందిన అశోక్, వెంకటేష్, సింహాద్రినాయక్, శ్రీహరి, శ్రీకాంత్, వెంకటేశ్వరరెడ్డి, గణేష్, రవి, నాగరాజు, రాఘవేంద్ర, అల్లాభక్షు, గోపినాధ్ తదితరులు జట్టు సభ్యులుగా ఉన్నారు. మహిళా జట్టులో లక్ష్మిప్రసన్న, చంద్రిక, సౌజన్య, హేమలత, శిరీష, రమ్య, శ్రీలక్ష్మి, పూజిత, అలేఖ్య, లక్ష్మిప్రసన్న, తిరుపతమ్మ తదితరులు జిల్లా జట్లకు ఎంపికైన వారిలో ఉన్నారు.

## 'గ్రంథాలయాలు సమాజ ఉన్నతికి దోహదం'

నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : గ్రంథాలయాలు సమాజ ఉన్నతికి దోహదపడతాయని విశ్రాంత హెచ్ఎం ఎం.కోటేశ్వరరావు, క్విజ్ మాస్టర్ టి.వి.హనుమంతరావులు అన్నారు. శ్రీనాధసాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి, గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో పాల్గొన్నారు. ఊరికొక గ్రంథాలయం, ఇంటికొక స్వచ్ఛాలయం అనే నినాదాన్ని వారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి తెలియజేశారు. తెలుగు వారసత్వాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలను మేలుకొలిపే జాతీయ సంపద గ్రంథాలయాలు అని అన్నారు. సామాజిక ఉద్యమాలలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. గ్రంథాలయాల పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేశారన్నారు. టి.వి.హనుమంతరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కవి ఈవూరి వెంకటరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

నకరికల్లు, నవంబర్ 20 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లు శాఖా గ్రంథాలయంలో సోమవారం ముగింపు వారోత్సవాలు జరిగాయి. పాఠశాల హెచ్ఎం బి.శివకుమారి, గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా మారుస్తున్నాయన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అదే విధంగా వారోత్సవాల్లో భాగంగా పోటీలలో విజేతలైన వారికి కార్యక్రమంలో బహుమతులను అందజేశారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



దుర్గి, నవంబర్ 20, ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని దుర్గి ఎస్సై శివ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం దుర్గిశాఖ గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి పాల్గొన్నారు. చిన్నతనం నుండే గ్రంథాలయాలకు వెళ్ళి పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానాన్ని పొందేందుకు దోహద పడతాయన్నారు. వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులను అందచేశారు. బహుమతులను అందచేసిన వెచ్చ శివను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారె ్కట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, కటకం చిన్నవెంకటయ్య, రిటైర్డు యంఈఒ శెట్టిపల్లి గోపాల్‌రావు, జంగా కొండలు, కోరె కొండలు, షేక్ అబ్బాస్, పి.లక్ష్మీనారాయణ, వై.కొండలు, గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి, యం.మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సుయాత్ర భారీ ర్యాలీ

### - మంత్రులకు, ఎం.పి., ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఘన స్వాగతం

నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో సామాజిక సాధికార బస్సుయాత్ర పూర్తి స్థాయిలో విజయవంతమైంది. ఉదయం నుండే పట్టణంలో వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు సందడి



చేశారు. వైకాపా బ్యానర్లు, జెండాలు, ఫ్లెక్సీలతో నినాదాలు చేస్తూ పట్టణం మొత్తం కలియతిరిగారు. నియోజకవర్గంలోని వార్డులు, రొంపిచర్ల, నరసరావుపేట మండలాల్లోని గ్రామాల నుండి టూ వీలర్స్, ఫోర్ వీలర్స్, ఆటోలు, కార్లు, బస్సులు పెద్ద ఎత్తున వేలాది మంది ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. అదే విధంగా వేల సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. ఉదయం ఎం.పి. విజయసాయిరెడ్డికి కేసానుపల్లి గ్రామం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని దేవాలయంలో తొలుత వారు ప్రత్యేక పూజలను నిర్వహించారు. భారీ సంఖ్యలో వచ్చిన ద్విచక్ర వాహనాల మధ్య ఎం.పి.విజయసాయిరెడ్డి పట్టణంలోకి ప్రవేశించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ జరిగింది.

**డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపారులతో ఎం.పి. విజయసాయిరెడ్డి ప్రత్యేక సమావేశం...**

స్థానిక ప్రకాష్‌నగర్‌లో ఎం.పి.విజయసాయిరెడ్డి పట్టణంలోని ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారులు, ఫాస్టర్లు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని వర్గాలకు జరుగుతున్న మేలును వివరించారు. ముఖ్యంగా వైద్య రంగంలో వచ్చినటువంటి విప్లవాత్మకమైనటువంటి మార్పులను తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యం

### - సాధికార బస్సుయాత్రలో ఎం.పి.లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నరసరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో వైకాపా సామాజిక సాధికార బస్సుయాత్ర వేల సంఖ్యలో హాజరైన బిసిలు, ఎస్సీలు, ఎస్.టి.లు, మైనార్టీ సోదరులతో విజయవంతమైంది. వేల సంఖ్యలో ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలిరావడంతో కార్యక్రమానికి నాయకత్వం వహించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎం.పి. విజయసాయిరెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కేసానుపల్లి గ్రామం నుండి వేల సంఖ్యలో పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో పార్టీ వర్గాలలో ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా పల్నాడు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో



మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎం.పి.లు విజయసాయిరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, డొక్కా మాణిక్యవరప్రసాద్, కుంభా రవి, జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, కర్నూలు ఎమ్మెల్యే ఆసిఫ్‌ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. బలహీన వర్గాలకు మేలు చేసే కార్యక్రమాలు మాటల్లో కాకుండా చేతల్లో చూపిన సంక్షేమ ప్రభుత్వం వైకాపాదేనన్నారు. పీడిత ప్రజల నమ్మకానికి, విశ్వసనీయతను ఒమ్ము కాకుండా వైకాపా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా పేద వర్గాలకు మంచి జరిగే అన్ని పథకాలను అమలు చేస్తున్న బిసిల పక్షపాత పార్టీ వైకాపా అన్నారు. నవరత్నాలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కళాశాల, వరికపూడిసెల ఎత్తిపోతల పథకం, జెఎన్‌టియు శాశ్విత భవనాలు, పిజి కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రజలకు వరంగా ప్రకటించిందన్నారు. ప్రజలకు జరిగిన మంచిని వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర జరుగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ జనసేనతో ఏ ఇతర తోక పార్టీలతో కలిసి వచ్చినా ఓటమిని మాత్రమే చూడగల్గుతుందన్నారు. ఆ పార్టీలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రాజకీయంగా, ఆర్థికంగా వారు మరింతగా ముందుకు వెళ్ళాలంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎం.పి.లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

ఈపూరు,నవంబర్20,ప్రభాతవార్త: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయం నందు ఘనంగా జరిగింది. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. వ్యాసరచనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా సిహెచ్ బ్లెస్సి, ఫణిశశిధర్, శ్రావణ సంధ్య, చిత్రలేఖనం నందు ఎం. షీఫ, ప్రణతి, వినయ్‌చరిత్, డిబేట్



నందు ఎస్.కె మౌలాలి, ఎం. ఆనంద్, కార్తిక్‌కుమార్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ బొల్లా నరసింహారావు, ఎంపిటిసి ఎన్. శ్రీనునాయక్, హెచ్ఎం ఎంపిపి స్కూల్ గ్రంథాలయ అధికారిణి ఎస్. నాగలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంగన్‌వాటర్ కార్యాలయం ప్రారంభం

వినుకొండ,నవంబర్20,ప్రభాతవార్త: స్థానిక నరసరావుపేట రోడ్డులోని రాధాకృష్ణ పెట్రోల్ బంక్ పక్కన ఎనాజిక్ జపాన్ కంపెనీకి సంబంధించిన కంగన్ వాటర్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు డిస్ట్రిబ్యూటర్స్ తోట హనుమ, అచ్యుత మోహన్, గర్రె నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్లోబల్ లీడర్స్ కె. నందకుమార్, పి. ఆంజనేయులు హాజరయ్యారు. విశిష్ట



అతిథిగా బెజవాడ చారిబబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బెజవాడ వెంకట నాగేశ్వరరావు, వెంకాయమ్మ దంపతులు పాల్గొన్నారు. పీహెచ్ 8.5, 9 ఉన్న ఆల్కలైన్ వాటర్ త్రాగుట వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. కార్యక్రమంలో కొల్లి శివ, ఈ రమేష్, టి. పిచ్చయ్య, సురా గుప్త కజ్జాయం విజయలక్ష్మి, గజవల్లి పవన్‌కుమార్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు

నూజెండ్ల,నవంబర్14,ప్రభాతవార్త: మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని పవిత్రమైన మనస్సుతో ఆ పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ, మండల స్థాయి ప్రముఖులు, రాజకీయ, వ్యాపారస్తులు, విద్యా వేత్తలు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ధర్మం గెలిచింది....న్యాయం నిలిచింది

దుర్గి, నవంబర్ 20, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు అక్రమ కేసులో రెగ్యులర్ బెయిల్ రావటం పట్ల ధర్మం గెలిచి...న్యాయం నిలిచిందని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. చంద్రబాబునాయుడుకు బెయిల్ రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్నిరోజులు అక్రమ కేసులపై పోరాటం చేయటం జరిగిందన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాల న్నారు. న్యాయ స్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని సిఐడి మానుకోవాలన్నారు. తప్పుడు కేసులో తమ నాయకుడు 53రోజులు జైల్లో ఉండటం దురదృష్టకరమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తాడన్నారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు నిర్దోషిగా న్యాయస్థానం తీర్పు వెల్లడించనుందన్నారు.

## విశ్వసనీయతకు చిరునామా జగన్ ప్రభుత్వం

పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: చెప్పిన మాట చెప్పినట్లు, ఇచ్చిన హామీలను ఇచ్చినట్లు నిలబెట్టుకుని రాజకీయాలలో విశ్వసనీయతకు చిరునామాగా, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా సీఎం జగన్మోహనరెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని భజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి



మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి, గరువుపాలెం గ్రామాలలో నేత్రజ్యోయతి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ మాట చెప్పడం చాలా తేలికైన పని అయితే నిలబెట్టుకోవడం ఎన్నో సవాళ్ళతో కూడి ఉంటుందన్నారు. సంకల్ప శుద్ధి ఉంటేనే ఆ సంకల్పం కార్యరూనం దాల్చుతుందన్నారు. పేద ప్రజలందరి సంక్షేమాన్ని మహా సంకల్పంగా సీఎం జగన్ కార్యరూపంలోకి తీసుకువస్తున్నారన్నారు. గత నెల కాలంలో 12వేల మందికిపైగా ప్రజలకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను అందజేశామన్నారు. శిబిరంలో టైకాన్ క్లినిక్స్ సహకారంతో 105మందికి ఫిజియోథెరపి సేవలు అందించామన్నారు. నిపుణులైన డాక్టర్లు నాణ్యమైన పరికరాలను గ్రామాల వద్దకు తీసుకెళ్ళి అక్కడే పరీక్షలు జరిపి, తిరిగి ఏడు రోజుల్లో అక్కడే కళ్ళజోళ్ళను అందజేస్తున్నామన్నారు. భజరంగ్ సేవా విభాగం బృందం ఇంటింటి ప్రచారం చేపట్టి శిబిరానికి 917మందిని రప్పించి వారికి వైద్య పరీక్షలను నిర్వహించారన్నారు. భజరంగ్ ఫౌండేషన్ సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం



పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మమని సర్పంచి కందుల దుర్గాదేవి అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పమిడి వెంకటలక్ష్మీ అద్దెకు ఉంటున్న ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకొన్నా సర్పంచి దుర్గాదేవి, వైకాపా నాయకులు సంఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల చిన వెంకట సుబ్బారావు, ములుదుటి రఘురాం విద్యాసాగర్, మునుస్వామి రామాంజనేయలు తదితరులున్నారు.

## ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి

పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకొంటే లక్ష్యాన్ని చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని ఏకలవ్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవరకొండ గోపి అన్నారు.



స్థానిక ఐలాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహానికి నిత్యం పూలమాలలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తమ కులదైవం ఏకలవ్యుడని, ఆయనకు ప్రతి నిత్యం పూలమాలలు సమర్పించడం ద్వారా ఆయనలోని పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. గురువు లేకుండా గురువు ప్రతిమతోనే విలువిద్యలో తనకు ఎదురులేని విధంగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీను, దుర్గారావు, తదితరులున్నారు.

## విజయవంతంగా వారోత్సవాలు ముగింపు

పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: గ్రంథాలయ వారోత్స వాలను సోమవారంతో విజయవంతంగా ముగింపు చేశామని గ్రంథాలయాధికారి జి.కృష్ణమోహన్ అన్నారు. పాతపొన్నూరులోని



శాఖాగ్రంథాలయంలో వారోత్స వాల సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పాఠకులు కూడా గ్రంథాలయానికి వచ్చి అవసరమైన పుస్తకాలను తీసుకొని విజ్ఞానాన్ని పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించా మన్నారు. విజేతలకు బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు పి.నరేష్‌కుమార్, టి.తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ

పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన తాను కార్తీక మాసంలో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో భక్తులకు ఉచిత అన్న సంతర్పణ కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు, స్థానికంగా దేవాలయానికి వచ్చే భకు ్తలందరికీ కార్తీక భోజనాలను అందిస్తున్నామన్నారు. తనకు వచ్చిన ఆలోచనను ఆకుల రామమోహన్, భవనం వంశీరెడ్డి, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావులతో పంచుకొనగా వారు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. దీంతో విజవయంతంగా ఎన్ని వందల మంది వచ్చినా అన్న సంతర్పణ చేస్తూనే ఉన్నామన్నారు. అన్ని దానములలోకి అన్నదానమె మిన్న అన్న ఆర్యోక్తిని అనుసరించి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు కూడా ముందుకు వస్తున్నారని, ఇది శుభపరిణామమన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి అవసరమైన బియ్యాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అందించడం కూడా తమ కార్యక్రమం సులభమయ్యేందుకు దోహదపడిందన్నారు.

## సేవాతత్పరుడు వీర్లపల్లి శంకరయ్య



పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: సేవా తత్పరుడు వీర్లపల్లి శంకరయ్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణాలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళిన జక్కా పలువురు అభ్యర్థుల గెలుపుకు ప్రచారంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా వీర్లపల్లి శంకరయ్య పోటీలో ఉన్నారు. ఈసందర్భంగా శంకరయ్య గెలుపుకు జక్కా శ్రీనివాసరావుతోపాటు టిడిపి మాజీ కౌన్సిలర్ యరసాని శ్రీరామమూర్తి కూడా పాల్గొని శంకరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## చదువుతోపాటు దైవభక్తిని అలవరచుకోవాలి

కొల్లూరు, నవంబరు 20,ప్రభాతవార్త: కొల్లూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఉప్పు శిరీష, కొల్లూరు మండల వైస్ ఎంపిపి మురాల రాంబాబు, కొల్లూరు గ్రామ పంచాయితీ సర్పంచి రామావత్ విజయాభాయి, కొల్లూరు మండల సీనియర్ వైసీపి నాయకులు కమ్మెల సాంబయ్య, కనపర్తి మోహనరావు, సాయి వాసవి విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావులు మీద పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఛైర్మన్ శిరీష మాట్లాడుతూ చదువుతోపాటు దైవభక్తిని కూడా అలవరచుకోవాలన్నారు. వైస్ ఎంపిపి రాంబాబు మాట్లాడుతూ ఈ తరం విద్యార్థినీ విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగం తగ్గించ రోజు గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భగీరధ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ



మంగళగిరి,నవంబర్ 20,ప్రభాతవార్త : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భగీరధ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ నేరెళ్ళ లక్ష్మీ రాధిక హాజరై ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భగీరథ ట్రస్టు శివాలయంలో జరిగే ఉత్స వాలు, పర్వదినాల్లో భక్తులకు ప్రసాదాలు పంపిణీ వంటి ధార్మిక కార్యక్ర మాల్లో ముందుండటం అభినందనీయ ఎమన్నారు. ట్రస్టు ఛైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ ప్రతినిధులు కగా శ్రీనివాసరావు, రెడ్డి రాఘవ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'స్పందన' పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



బాపట్లరూరల్, నవంబర్20, ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన పిర్యాదులపై తక్షణమే స్పందించి బాదితులకు న్యాయం చేయాలని జిలా ్ల ఎస్పీవకుల్ జిందాల్ అదికారులనుఅ దేశించారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ స్పందన పిర్యాదులను అధికారులు చట్ట పరిదిలో విచారణ జరిపి బాదితులకు త్వరిత గతిన న్యాయం చేయాలన్నారు. స్పందనలో పిర్యాదు చేసిన వ్యక్తి పదే పదే పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. పోలీస్‌అధికారులే బాధితుల వద్దకు వెల్లి అప్రదేశంలో విచారించి చట్ట పరిదిలో పిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా వా ్యప్తంగా 73 పిర్యాదులుఅందాయన్నారు. వాటిని సంబందిత పోలీస్ స్టేషన్‌లను పంపించటం జరిగిందన్నారు. ఈ పిర్యాదులన్నింటిని త్వరిత గతిన పరిష్కరించడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 17న గ్రాండ్ క్రిస్మస్

బాపట్ల, నవంబర్20, ప్రభాతవార్త : బాపట్ల పట్టణంలో డిసెంబర్ 17వవ తేదిన కోనా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో గ్రాండ్ క్మిసన్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని శాసన సభ్యులు కోనా



రఘుపతి తెలిపారు. స్థానిక కోనా చాంబర్‌లో సోమవారం ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పట్టణంలోని ఎబిఎం గ్రౌండ్‌లో డిసెంబర్ 17వ తేదిన గ్రాండ్‌క్రిస్మస్ వేడుకలు, 18వ తేదిన స్వస్థత ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు ప్రపంచ ప్రఖ్యాత సువార్తికులు పాల్ దినకరన్ ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాల కాలంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఆయన సువార్త సభలకు విచ్చేసిందిలేదన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆయన కోసం ప్రయత్నాలు చేస్తుండగా దేవుని కృపతో బాపట్ల నూతన జిల్లా గా ఏర్పడిన తరువాత ఈ సంవత్సరానికి ఆయనను తీసుకురావడానికి వీలు కల్గిందన్నారు. 17వ తేదిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన అనంతరం 18వ తేదిన సేవకుల కూడితో పాటు ప్రత్యేక స్వస్థత ప్రార్ధనలు నిర్వహిస్తామన్నారు. గత అనేక సంవత్సరాలుగా గ్రాండ్‌క్రిస మ్స్ వేడుకలు అనవాయితీగా ప్రారంబించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో కుల, మతాలకు అతీతంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాగిత సుధీర్‌బాబు, కొకి రాఘవరెడ్డి, మణిభూషణ్, మాల్యాద్రి, రాజా, గవిని కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మాడా సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ

బాపట్ల, నవంబర్20, ప్రభాతవార్త : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని నల్లమోతువారిపాలెం సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు మాడా సుబ్రమణ్యం అధ్వర్యంలో ఘనంగా అధివారం భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా సముద్రతీరానికి



వచ్చేటువంటి భక్తులు, పర్యాటకులకు స్వామివారి ప్రసాదాన్ని, అకలిని తీర్చడానికి ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమోతు వారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రమణ్యం మాట్లాడుతూ కార్తీక మాసాన్నిపు స్కంరించుకుని తీరంలో సముద్రస్నానాలు అచరించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు, పర్యాటకులు బాపట్ల సముద్రతీరానికి చేరకుని సముద్ర స్నానాలు అచరించి, మొక్కులు తీర్చుకుంటారన్నారు. అందువలన తీరానికి వచ్చేటువంటి వారి అకలిని తీరా ్చలనే సంకల్పంతో కార్తీక మాసంలోని నాల్గు సోమవారాలు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా తొలి కార్తిక సోమవారం రోజున ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రాసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, పర్యాటకులు అధిఖ సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలనుస్వీకరించారు.

## సోమలింగేశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

బాపట్ల, నవంబర్20, ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్ఎస్పీ అగ్రహారం శ్రీ గంగాపార్వతీవర్ధనీ సమేత



రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో సోమవారం స్వామివారు సోమలింగేశ్వరునిగా భక్తులకుదర్శనమిచ్చారు. కార్తీక మాసం మొదటి సోమవారం ప్రాతకాల అభిషేక అనంతరం అలయ అర్చకులు కొల్లిపర వెంకటశివవరప్రసాద్ సా ్వమి అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పజలు నిర్వహించి అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులుఅ ధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయఅర్చకులు గూడూరు చిట్టిబాబు, పంగులూరి కౌండిన్య, నెమలికంఠి హనుమంతరావు, అలయ దర్మకర ్త అదూరిహారి నారాయణ, యల్లాప్రగడ రమణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భంగం కల్గితే కఠిన చర్యలు

బాపట్ల, నవంబర్20, ప్రభాతవార్త : బాపట్ల పట్టణంలో శ్రీనివాస కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ చైతన ్య పాఠశాలలో ప్రభుత్వ నిబందనలు పాటించ పోవడం పై బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ కెసని అప్పారావు అ గ్రహంవ్యక్తం చేశారు. బాలల హక్కుల వారోత్స వాలు ఈనెల 14 నుంచి 20వ తేది వరకు నిర్వహించారు. దీనిలో భాగంగా వారోత్స వాల ముగింపు కార్యక్రమం సందర్భంగా



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, మండల పరిదిలోని కొండుబోట్లవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను సోమవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో చైతన్య పాఠశాల్లో ప్రభుత్వ నిబందనలు పాటించక పోవడం పై అగ్రహ ం వ్యక్తం చేశారు పాఠశాలలో వికలాంగులకు ప్రత్యేకంగా నిర్మించాల్సిన ర్యాంపు లేకపోవడం, లిఫ ్ట్ ఏర్పాటు చేయకపోవడం, విద్యార్థుల నుంచి వసూళ్లు చేస్తున్నఫీజు వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించకపోవడం ,బాలల హక్కుల టోల ్ఫ్రీ నెంబర్1098 తరగతి గదుల్లో రాయకపోవడం సీసీ కెమేరాలు పనిచేయకపోవడం, అగ్ని మాపక సామగ్రి లేకపోవడం ,ఫస్ట్ ఏయిడ్ బాకు ్స లేకపోంం, ఉపాధ్యాయుల వివరాలు ప్రదర్శింక పోవడాన్ని గుర్తించి కమీషన్‌సభ్యులు అ పాఠశాకు నోటీసులు ఇవ్వాలని జిల్లా విదా ్యశాఖాధికారికి సూచించారు. పాఠశాల నిర్వహణ ఈ విధంగానా నిర్వహించటం అధికారులు పట్టించుకోవడం లేదా ప్రభుత్వ నిభందనలు ఒక్కటి కూడా శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పాటించపోతే అధికారులు పర్యవేక్షణ ఎమైందని ప్రశ్నించారు. తక్షణమే పాఠశాల పై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలపరిదిలోని కెబిపాలెం జడ్పీ ఉన్నతపాఠలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు తక్కువగా ఉండటం, దీనికి సంబందించి సరైన రికార్డులు నిర్వహించక పోవడం పట్ల అగ్రహంవ్యక్తం చేశారు. సిఆర్‌పిలు, వెల్‌ఫేర్‌అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు పాఠశాలను సందర్శించక పోవడానికి కారణమేమిటనిప్రశ్నించారు. విధులుసక్రమంగా నిర్వహించి విద్యార్థుల హాజరు పెంచే విధంగా సిఆర్‌పి, వెల్‌ఫేర్‌అసిస్టెంట్‌లు కృషి చేయాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు బాలల హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు, తప్పకుండా ప్రతి పాఠశాల్లో మద్యాహ్న భోజన మెనూను ప్రదర్శించాలన్నారు. కంప్లెయింట్ బాక్సు రెకుతో తయారు చేసి ఉంచాలన్నారు. అనంతరం మద్యాహ్న భోజన పథకంనిర్వహణ, భోజనాన్ని కమిటి సభ్యులు స్వయంగా పరిశీలించి మార్పులు చేయాలని సూచించారు. ఈ కార ్యక్రమంలో బాలల హక్కులకమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి, జిల్లా ఉపవిద్యాశాఖాదికారి వెంకటేశ్వర్లు, ఎంఈవోలు నిరంజన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రంథాలయాలు అధునిక దేవాలయాలు'

పిట్టలవానిపాలెం, నవంబర్20, ప్రభాతవార్త : గ్రంథాలయాలు అధునిక దేవాలయాలని మండల విద్యాశాఖాధికారి ఎస్ రాజారత్నం అన్నారు. మండలకేంద్రంలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయాల ముగింపు వారోత్సవాలను గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు అధ్వర ్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈఓ-2 రాజారత్నం మాట్లాడుతూ గ్రంథాలయాల్లో చదువుకునిఎంతో మంది మేధావులు అయ్యారన్నారు. గొప్పగొప్ప

## గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

కొల్లూరు, నవంబరు 20,ప్రభాతవార్త: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, వీటిని పరిరక్షించుకోవాల్సి బాధ్యత ప్రతిపౌరునిపై ఉందని సర్పంచి ఉషారాణి అన్నారు. మండల పరిధిలోని అనంతవరం శాఖా గ్రంథాలయంలో వారోత్స వాల ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ మానవుని మనుగడకు, విజ్ఞానాన్ని సంపాదించేందుకు గ్రంథాలయాలు,



అందులోని గ్రంథాలు ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. తరతరాల విజ్ఞానాన్ని అందించేవే గ్రంథాలని చెప్పారు. అలాంటి గ్రంథాలను భద్రపరిచే ఆలయమే గ్రంథాలయమని చెప్పారు. విద్యార్థులు తప్పని సరిగా గ్రంథాలయాలకు వెళ్ళడం నేర్చుకోవాలన్నారు. వారోత్స వాల సందర్భంగా పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కనకదుర్గ, పంచాయితీ కార్యదర్శి టి.మణిరాజు, జి.విజయ, ఉపాధ్యాయురాలు ఎం.వి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రేస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు

కొల్లూరు, నవంబరు 20,ప్రభాతవార్త: గ్రేస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మన్ ఖైతేపల్లి జ్యోత్స్న ఆనందకరమైన పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని గ్రేస్ ఫౌండేషన్ ఎపి ఇంచార్జి యన్నం సురేష్ అన్నారు. సోమవారం వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు, వేమూరు, కొల్లూరు, అమర్తలూరు మండల కేంద్రాలలో జ్యోత్స్న పుట్టినరోజు వేడుకలు అభిమానుల మధ్య



ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి యన్నం సురేష్ మాట్లాడుతూ గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో పేద, నిరుపేద కుటుంబాల వారికి కుల, మత, వర్గ బేధాలు లేకుండా అనేక సేవా కార్యక్రమాలు గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు, జ్యోత్స్నల సహాయ సహకారాలతో జరుగుతున్నాయన్నారు. బందెల సురేష్, పచ్చిగళ్ళ అనిల్, వెలిచర్ల సురేష్, లుక్కా గోపిగౌడ్, కూచిపూడి సురేష్, నల్లూరి రవి, యన్నం కార్తీక్, గొరిగపూడి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మాది ప్రజా ప్రభుత్వం: ఎంపిపి భవనం పద్మలీల

పొన్నూరు, నవంబరు 20,ప్రభాతవార్త: ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో సోమవారం ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలతోపాటు అగ్రవర్ణ పేదల సంక్షేమానికి జరుగుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే తప్పని సరిగా మళ్ళీ జగన్మోహనరెడ్డే ముఖ్యమంత్రి కావాలన్నారు. 80శాతంపైగా ఉన్న పేద వర్గాల అభ్యున్నతికి జగన్మోహనరెడ్డి నవరత్నాలు అమలు చేసి వారి



జీవన ప్రమాణాలను పెంచారన్నారు. గత ప్రభుత్వాలు సంపన్నులకు మేలు చేసే విధంగా పథకాలను రూపకల్పన చేస్తే జగన్ మాత్రం పేదరిక నిర్మూలన జరగాలంటే పేదలు ఎదగాలని పథకాలను రూపకల్పన చేసి అమలు చేశారన్నారు. మేనిఫెస్టోను 95శాతంపైగా అమలు చేసిన ఘనత మా వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ నాలుగున్నరేళ్ళలో గ్రామానికి జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేసే బ్యానర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, సర్పంచి సిద్దంశెట్టి సంజీవమ్మ, మండల పార్టీ అద్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, తాళ్ళపాలెం సర్పంచి చుండూరు వీరయ్య, మనోహర్, దాసరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: ఆలపాటి

కొల్లిపర, నవంబరు 20 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దంతలూరులో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్ర తెలుగు రైతు



కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలపాటి మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేసారన్నారు. పాదయాత్రకు వచ్చే ప్రజలను చూసి వైకాపా నేతలు గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. ధీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, కోఠారు ఆంజనేయులు, దాసరి నరసయ్య, దర్శి జీవరత్నం, ఆళ్ళ సురేష్‌రెడ్డి, మున్నంగి వెంకటేశ్వరరావు, నసేన నాయకులతు యర్రు వెంకయ్యనాయుడు, వెలివెల మధుబాబు, దివ్వెల రాంచాబు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో ఘటంకుండ ఊరేగింపు

కొల్లిపర, నవంబరు 20 ప్రభాతవార్త: శ్రీగంగానమ్మ కొలుపులు పురస్కరించుకుని మండల కేంద్రం కొల్లిపరలో ఆదివారం అర్ధరాత్రి గ్రామ నడిబొడ్డున మారెమ్మ, ముత్యాలమ్మ విగ్రహాలను ప్రతిష్టించి జాతర చేసారు. ఆ సమయంలో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ముత్యాలమ్మ, మారెమ్మలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం విగ్రహాలను గ్రామ పొలిమేరలో ఉంచారు. తెల్లవారు జామున



శ్రీగంగానమ్మ వేప చెట్టు వద్ద పురాన్ని నిర్మించి అందులో అఖండ జ్యోతిని వెలిగించారు. గంగానమ్మ ప్రతీకగా ఘటాన్ని నెలకొల్పారు. ఆ తరువాత శ్రీగంగానమ్మ కొలుపులను పురస్కరించుకుని కొల్లిపర గ్రామంలో గంగానమ ్మ ప్రతి రూపమైన ఘటంకుండను సోమవారం ఊరేగింపు నిర్వహించారు. మహిళలు వండిన అన్నంలో తొలిముద్దను అమ్మవారికి నైవేద్యంగా నిష్టతో పూజించి ఘటంకుండలో పెట్టారు. మేళతాళాలతో ఘటంకుండ గ్రామం అంతా తిరుగుతూ అమ్మవారికి పెట్టిన అన్నం సాయంత్రం గంగానమ్మ చెట్టు వద్ద ఉన్న పురం వద్దకు తీసుకొచ్చి పేదలకు అన్నదానం చేసారు. రాత్రికి పంబలోళ్ళు అమ్మవారి కధను బుర్రకథ రూపంలో చెప్పటంతో ప్రజలు భక్తి శ్రద్దలతో విన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సృజనాత్మక శక్తిని పెంచే గ్రంథాలయాలు



కొల్లిపర, నవంబర్ 20 ప్రభాతవార్త: విద్యార్థులలో సృజనాత్మక శక్తిని, మేదస్సును పెంపొదించేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని మాజీ విశ్రాంత విద్యాశాఖాధికారి ఆరిమండ బసవకుటుంబరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు ప్రాంతమైన గుదిబండివారి పాలెం, తూములూరు, మున్నంగి శాఖా గ్రంథాలయాలలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు కార్యక్రమాలు జరిగాయి. గుదిబండివారిపాలెంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైనా బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొదించుకోవచ్చని చెప్పారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. లైబ్రరీయన్ సుబ్బారావు, స్థలదాత భీమవరపు సీతారామిరెడ్డి, తూములూరు, మున్నంగి, వల్లభాపురం గ్రంథాలయాధికారులు సత్యమ్మ, బి. నాగసాంబశివనాయక్, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలన్నారు బొలగాని సుబ్బారావు మాట్లాడుతూ మన గ్రంథాలయంలో జెఈఈ, ఐఐటి బుక్స్ కూడా లబిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినీయోగం చేసుకోవాలన్నారు. గురుదేవ్ శ్రీ గోకరాజు సుబ్బరాజును ఘనంగా సన్మానించారు. పోటీల్లో గెలుపొందినవిద్యార్థుకు పెద్దలు బహుమతులు అందించారు. విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. గ్రంథాలయ అభివృద్ధి క మిటి ఛైర్మన్ మున్నం చిన్న సుబ్బారెడ్డి, బాపట్ల మార్కెట్‌యార్డు డైరెక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసరాఉ, మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసరావు, పివిపాలెం వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'బ్రీత్'



నందమూరి జయకృష్ణ, బసవ తారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తన కుమారుడు చైతన్య కృష్ణని హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'.. ఈచిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బ్రీత్‌ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చిం ది.. తాజాగా మేకర్స్ బ్రీత్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. సీట్‌ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. చైతన్యకృష్ణ ఇంటెన్స్ అండ్ డైనమిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు.. మార్క్ కె.రాబిన్ నేపథ్య సంగీతంఅందించారు.. వైదిక సెంజలియా హీరోయిన్‌గా నటిస్తోంది.

# 'మాధవే మధుసూదన' రిలీజ్‌కు రెడీ

తేజ్ బొమ్మదేవర, రిషికి లోక్రే జంటగా నటించిన సినిమా 'మాధవే మధుసూదన'. ఈచిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తూ,దర్శకత్వం వహించారు బొమ్మదేవర రామచంద్ర రావు. ఈ మూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈనెల 24న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.. సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ, ఈచిత్ర దర్శకుడు బొమ్మదేవర చాలా క్లారిటీగా రూపొందించారని అన్నారు. ఆయనకు చాలా అనుభవం ఉందన్నారు. మంచి టీం కుదరిందని అన్నారు.. అర్టిస్టులు కొత్తవారైనప్పటికీ చాలా బాగా నటించారని తెలిపారు.. ఈచిత్రంతో బొమ్మదేవర రామచంద్రరావు కుమారుడు తేజ్‌ను



హీరోగా పరిచయం చేస్తున్నారని తెలిపారు. అతను మంచి హీరో అవుతాడని అన్నారు. దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలోనాకు 46ఏళ్ల అనుభవం ఉందన్నారు. టచప్ బాయ్ నుంచి మేకప్‌మెన్‌గా ఇండస్ట్రీలోమంచి గుర్తింపు తెచ్చుకున్నానని అన్నారు. నాగార్జుగారి వద్ద పనిచేస్తున్నపుడు అందరూస్టార్ డైరెక్టర్లతో అనుబంధం ఏర్పడిందన్నారు. మా అబ్బాయినే హీరోగా పెట్టి సినిమా చేయాలని అనుకున్నానని తెలిపారు.. అబ్బాయి బాగా పెర్ఫార్మ్ చేశాడన్నారు.. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా చిత్రం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు ప్రభు, డైలాగ్‌రైటర్ సుదర్శన్, యాక్టర్ నవీన్, యాక్టర్ రవి శివతేజ, హీరోబొమ్మదేవర తేజ్ తదితరులు మాట్లాడారు.

# అసలు సిసలైన హారర్ అనుభూతి 'పిండం'

హారర్ జాన్ చిత్రాల పట్ల ప్రేక్షకుల్లో ఎపుడూ మంచి ఆసక్తి ఉంటుంది.. అయితే మన దగ్గర పూర్తిస్థాయి హారర్ చిత్రాలు రావటం అరుదు.. కొన్నిచిత్రాలోల రొమాంటిక్ లేదా కామెడీ ట్రాక్‌ల వల్ల హారర్ మోతాలు తగ్గిపోతుంది.. అలాంటి ట్రాక్‌ల జోలికి పోకుండా , కేవలం ప్రేక్షకులను భయపెట్టటమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రంరాబోతోంది.. ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం... ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈసినిమా థియేటర్లలో విడుదల కానుంది.. ప్రేక్షకు లకు అసలైన హారర్ అనుభూతిని అందించటానికి రాబోతోంది.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. డిసెంబర్ 7న హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక ఉంటుందని మేకర్స్ తెలిపారు. డిసెంబర్15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.. ప్రేక్షకులను భయపెట్టటమే లక్ష్యంగా పిండం సినిమా ఉంటుందన్నారు.. ఓ కంప్లీట్ హారర్‌చిత్రంగా రూపొం దించటం జరిగిందని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని బాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని, ఒంటరిగా కూర్చొని ఈ సినిమాను చూడలేరని యూనిట్ చెబుతోంది.



# 'ఉపేంద్రగాడి అడ్డా' విశేషాలు

కంచర్ల ఉపేంద్ర హీరోగా సావిత్రికృష్ణ హీరోయిన్‌గా అర్జున్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ ఎల్ఎస్ క్రియేషన్స్‌పతాకంపై కంచెర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం ఉపేంద్రగాడి అడ్డా... డిసెంబర్ 1న విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో మీడియా సమావేశంలో నిర్మాత అచ్యుతరావు తెలిపారు. ట్రైలర్‌ను తెలుగు నిరానమతల మండలి అధ్యక్షుడు , తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఆవిష్కరించారు.. నిర్మాత అచ్యుతరావు కుమారుడు కంచర్ల ఉపేంద్రను హీరోగా పెట్టి ఇదే బ్యానర్‌లో వరుసగా ఐదుసినిమాలు తీస్తుంటం ఒక సంచలనమే. కార్యక్రమంలో నిర్మాతఅచ్యుతరావు మాట్లాడుతూ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో డిసెంబర్ 1న సినిమాను భారీగా విడుదల చేస్తున్నామని తెలపారు. కార్యక్రమంలో హీరో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు ఆర్యన్ సుభాష్ ఎస్‌కె. హీరోయిన్ సావిత్రి కృష్ణ మాట్లాడారు.






# అడివి శేష్ సరసన హీరోయిన్‌గా

అడివి శేష్ అప్ కమింగ్ మూవీ జి2 మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురచూస్తున్నారు. ఫస్ట్‌లుక్ ఈసినిమాపై అంచనాలను పెంచింది.. తాజాగా ఈచిత్రంలో హీరోయిన్‌ను అనౌన్స్ చేశారు. గూఢాచారి జి2లో అడివిశేష్ కు జోడీగా బనితా సందు నటిస్తోందని మేకర్స్ తెలిపారు. జి2, మేజర్, కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 మేకర్స్ నుంచి వస్తున్న యాక్షన్ స్పైథ్రిల్లర్. ఇలాంటి ప్రతిభావంతులైన నటీనటులు స్టార్‌కాస్ట్‌లో చేరటంతో చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ అవుతుందని హామీ నిచ్చింది.. అక్టోబర్, సర్దార్ ఉదయ్ వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది బనిత.. అంతే కాదు. ఆమె ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషు, పంజాబిచిత్ర పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. జి2లో సరికొత్త పాత్రలో ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు.. దీని గురించి ఆమె మాట్లాడుతూ, ఇది నా మొదటి పాన్‌ఇండియా చిత్రం అనానసరు. ఇలాంటి అరుదైన, అద్భుతమైన విజనరీతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. నన్ను పూర్తిగా కొత్త అవతార్‌లో చూడబోతున్నారని అన్నారు. దీనికోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈసినిమాలో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో అడివి శేష్ మాట్లాడుతూ, అద్భుతమైన కొలాబరేషన్ కోసం ఎదురు చూస్తున్నానని అన్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఏకె ఎంటర్‌టైన్ మెంట్స్ పతా కాలపై టీజీ విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. =



# ఇంటరాగేటివ్ థ్రిల్లర్‌గా 'ది ట్రయల్'

స్పందన పల్లి, యంగ్ రామ్, వంశీ కోటు లీడ్స్ రోల్స్‌లో నటించిన సినిమా ది ట్రయల్.. ఈసినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తోంది.. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు.. సుదర్శన్‌రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్‌గా రూపొందించారు దర్శకుడు రామ్ గన్ని. ఈసినిమా ఈనెల 24న విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడు రామ్ గన్ని మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే... నా పూర్తిపేరు రామానాయుడు గన్ని.. మాది వైజాగ్.. కాలేజీలో చదువుకున్నప్పటి నుంచి సినిమాపై మక్కువ ఉండేది. ఎస్ఐ పరీక్ష రాసి జైళ్లశాఖలో డిప్యూటీ జైలర్‌గా సెలక్ట్ అయ్యాను.. 2012నుంచి 22 వరకు పదేళ్లు ఆ జాబ్ చేశాను. సినిమాపై ఇంట్రస్ట్‌తో జాబ్‌కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చాను.. సాధారణంగా జాబ్ వదులకుని సినిమాల్లోకి వస్తామంటే ఎవరూ ఒప్పుకోరు.. కానీ నా ప్యాషన్ చూసి కుటుంబ సభ్యులు సపోర్ట్‌చేశారు.. ఇక్కడికి వచ్చి సెహరీ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోవర్క్‌చేశాను. ది ట్రయల్ కథ రాసుకోవటం ప్రారంభించా... డిప్యూటీ జైలర్‌గా నా పదేళ్లకెరీర్‌లో ఎన్నో క్రైమ్ ఇన్‌సిడెంట్స్ గురించి, ఆ క్రైమ్స్ చేసి ఖైదీలుగా ఉన్న వారి కథలను విన్నాను... వాటి ఇన్‌స్పిరేషన్‌తో ది ట్రయల్ కథలో కొంత ఉంది కానీ, మొత్తం ఒకరి లైఫ్ స్టోరీ కాదు.. ఫారిన్‌లో జరిగిన కొన్ని ఇన్సిడెంట్స్ మన దగ్గర అన్వయించుకుంటే ఎలా ఉంటుందని ఫిక్షనల్‌గా రాసుకున్న స్టోరీ ఇది. ట్రైలర్‌లో చూసినట్టు ఒక జంట తమఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేషన్స్ జరుపుకుంఆరు.. అబ్బాయి ఒక సర్‌ప్రైజ్ ఉందికళ్లు మూసుకోమని చెబుతాడు.. ఆ అమ్మాయి కళ్లు తెరిచే లోగా అబ్బాయి ల్డింగ్ మీద నుంచి కిందిపడి చనిపోతాడు.. అతనిది హత్యా, ఆత్మహత్యా...;? అనే అంశంతో కథ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. ఇంటరాగేషన్ ఆఫీసర్ విచారణ చేస్తున్నది ఒక మహిళా ఎస్ఐని అయితే వారి మధ్య సంభాషణ ఎంత టఫ్‌గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.. ఇలాంటి కథలు ఆసక్తికరంగా ఉంటాయి.. ప్రస్తుతం వర్గో పిక్చర్స్, జీ 5 వాళ్ల ప్రాజెక్టు చేస్తున్నా... ఆ తర్వాత డార్క్ హ్యూమర్‌తో ఒక సినిమా చేయాలనుకుంటున్నా.. అలాగే సూపర్ హీరో కథ ఒకటి రెడీ చేస్తున్నాను.



# తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'అన్వేషి' నిర్మాత గణపతిరెడ్డి

విజయ్ ధరణ్, సిమ్రాన్ గుప్తా, అనన్యా నాగళ్ల హీరో,హీరోయిన్లుగా నటించిన హారర్ అండన కామెడీ ఫిల్మ్ అన్వేషి. అరుణ శ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ సెలబ్రేషన్స్ నిర్వహించింది.. నిర్మాత గణపతిరెడ్డి మాట్లా



డుతూ, మా చిత్రానికి బ్లాక్‌బస్టర్ విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. ఈ సక్సెస్‌తో మా కష్టాన్న మర్చిపోయామన్నారు..సినిమాను సపోర్ట్‌చేసిన అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరో విజయ్ ధరణ్ , అశోక్‌కుమార్, దుర్గేష్, కోప్రొడ్యూసర్ కిరణ్, యాక్టర్ నాగి, హీరోయిన్ సిమ్రాన్‌గుప్తా, చిత్ర దర్శకుడు విజే ఖన్నా తదితరులు మాట్లాడారు.

# అశ్విన్‌బాబు హీరోగా చిత్రం ప్రారంభం

యువకథానాయకుడు అశ్విన్‌బాబు కొత్త సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా మహేశ్వర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. అప్సర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా నిర్మాతలు సుధాకర్ రెడ్డి, రాగూర్ మధు, శిరీష్‌రెడ్డి, ఎర్రబెల్లి విజయ్‌కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సుబ్బు మంగాదేవి కెమెరా స్విచ్చాన్ చేయగా, నాంది దర్శకుడు



విజయ్ కనకమేడల క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ దర్శకుడు వశిష్ట తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు..దర్శక ,నిర్మాత ఓంకార్ స్క్రిప్టును అందించారు.. నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, అశ్విన్‌బాబుతో సినిమా చేయటం సంతోషంగా ఉందన్నారు. వైవిధ్యమైన కథతో ఆయన నటిస్తున్నారని తెలిపారు. కొత్త కథ, కథనాలతో రూపొందుతున్న న్యూఏజ్ సినిమా అన్నారు. సోమవారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమైందన్నారు. తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతుందన్నారు. అశ్విన్‌బాబు సరసన దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో హైపర్ ఆది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# 'క్లీన్ కామెడీతో నవ్వులు తెప్పిస్తుంది'

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్‌పార్టీ. వీజే సన్నీ , హ్రితిక శ్రీనివాస్ జంటగానటించారు. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు.. మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. ఈచిత్రం ఈనెల 24న విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మీడియాతో మాట్లాడారు..వారి మాటల్లోనే.. మేం తెలంగాణలో పుట్టిపెరిగాం..అమెరికాలో బిజినెస్ చేస్తూ ఫ్రెండ్స్ అయ్యాం.. సినిమాపై ఇంట్రెస్టుతో నిర్మాతలుగా మారాం. భాగస్వామ్యంతో ఈచిత్రాన్ని నిర్మించాం.. కామెడీ జానర్ సినిమాలను ఎక్కువగా ప్రేక్షకులు ఇష్టపడతారు.. సంజయ్ చెప్పిన కథ నచ్చింది..28 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేశాం.. అవుట్‌పుట్ బాగా వచ్చింది. జయ శంకర్ మాకు బాగా సపోర్ట్‌చేశారు.. ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రమిది.. ఇక్కడ 100 థియేటర్లు, యుఎస్‌లో 150 ప్లస్ థియేటర్లలో విడుదల చేస్తున్నాం. కథపై నమ్మకంతో ముందుకెళుతున్నాం. అవుట్‌పుట్ చూశాక బాగా నమ్మకం ఏర్పడింది. కంప్లీట్ కామెడీతో రాబోతునన చిత్రాన్ని ప్రేక్షకులు కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది.



# స్వర్గం నుంచి దిగివచ్చిన అప్సరస

కోలీవుడ్ భామ సాక్షి అగర్వాల్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఆమె తన సున్నితమైన చిత్రాలను అభిమానులు, ఫాలో వర్స్‌తో పంచుకుంటూ ఉంటుంది. సోమవారం ఈ అందాల భామ స్వరం నుంచి దిగివచ్చిన అప్స రసలా కన్పించింది.. అద్భుతమైన ఆమె ఫొటోను షేర్ చేసింది.. స్కై బ్లూ, వైట్ కాంబినేషన్‌లో మ్యాచిం గ్ ఆభరణాలు ధరించింది.. అమె ఈ రకం దుస్తుల్లో చాలా అందం గా కన్పిస్తున్న ఫొటోలు క్షణాల్లోనై వైరల్ అయ్యా.. అంతేకాదు అమ్మడు ఓ క్యాప్షన కూడ పెట్టింది.. 'మనం నివసించే గొప్ప జైలు, ఇతర వ్యక్తులు ఏమను కుంటున్నారోఅనే భయ , మనం దాన్ని విచ్ఛిన్నం చేస్తే, రెక్కలు విప్పితే తప్ప, మనంఎంత దూరం ఎగరగలమో మాకు తెలియదు' అంటూ సెలవిచ్చింది.



# అల్‌షిఫా ఆస్పత్రిలో భారీ సొరంగం

## గుర్తించిన ఇజ్రాయెల్.. ఖండించిన గాజా ఆరోగ్యమంత్రి

**టెల్‌అవీవ్, నవంబరు 20:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం కొనసాగనున్నది. గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఒకేసారి ఐదువేల రాకెట్లతో దాడులకు దిగిన తర్వాత భీకర యుద్ధం మొదలైంది. గాజాలో అతిపెద్ద ఆస్పత్రి అల్‌షిఫా ఆస్పత్రి కేంద్రంగా హమాస్ జరుపుతున్న కార్యకలాపాలపై ఇజ్రాయెల్ ఖండించింది. పట్టుబడిన సైనికుడిని హమాస్ చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇటీవల డిఫెన్స్ ఫోర్సు అల్‌షిఫా ఆస్పత్రితో పాటు కిండర్‌గార్టెన్‌లలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో విడుదల చేసింది. అయితే, అక్టోబరు 7 తర్వాత గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ సైనికులు కిడ్నాప్‌నకు గురయ్యారని, దీనిపై సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ పేర్కొన్నది. అపహరణకు గురైన వారిలో నోహ్‌మార్సియానో అనే 19 యేళ్ల ఇజ్రాయెల్ సైనికుడు ఉన్నాడని పేర్కొంది. అయితే, నోహ్ మృతదేహాన్ని అల్‌షిఫా ఆస్పత్రిలో స్వాధీనంచేసుకున్నది. ఇదిలా ఉండగా.. నోహ్ ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించినట్లు హమాస్ ప్రకటించింది.

ఫోరెన్సిక్ దర్యాప్తులో అనేక దాడులకు గురైనట్లు తేలిందని సైన్యం వెల్లడించింది. నోహ్‌ను హమాస్ ఉగ్రవాదులు షిఫా ఆస్పత్రిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాన ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి తెలిపారు.

అయితే, తాజాగా ఇజ్రాయెల్ అల్‌షిఫా ఆస్పత్రిలో 55 మీటర్ల సొరం గాన్ని గుర్తించినట్లు డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది. గాజాలో సొరంగాలు, బంకర్ల పెద్ద నెట్‌వర్క్ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది.



దీన్ని హమాస్ ఖండించింది. సొరంగంపై ఇజ్రా యెల్ సైన్యం చేసిన ప్రకటన పూర్తిగాఅబద్ధమని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునీర్ ఎల్ బార్స్ పేర్కొన్నారు. ఎనిమిది రోజులుగా ఆస్పత్రి లోనేఉన్నానని, అలాంటిదేమీ కనిపించలే దన్నారు.

**Ref.C1/196/2023, dt. 16-11-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25,సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, పేరంటాలపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్ళు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా మన అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : **పశ్చిమగోదావరి** మండలం : **వేలేరుపాడు** గ్రామం : **పేరంటాలపల్లి**

| వరుస సంఖ్య | రి.సర్వే. నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడములు | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | — | 6-42 | వెట్ల శారద భర్త మంగి రెడ్డి | పుంజ | గోదావరి | ఖాళీ స్థలం | సి సి రోడ్ | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | — |
| 2 | గ్రామ కంఠం | — | 6-61 | కోపల బుల్లబ్బాయి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | సోలార్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కోపాల లక్ష్మి | ఐరాన్ షీట్ షెడ్, వెదురు గోడలు | సీతా ఫలం-1, టేకు-1 |
| 3 | గ్రామ కంఠం | — | 6-46 | వెట్ల మురళి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెట్ల గౌరమ్మ | కమ్యూనిటీ హాల్ | సి సి రోడ్ | తాటాకు ఇల్లు | — |
| 4 | గ్రామ కంఠం | — | 6-60 | వెట్ల గౌరమ్మ భర్త లచ్చి రెడ్డి | పుంజ | వెట్ల మురళి రెడ్డి | సి సి రోడ్ | కమ్యూనిటీ బిల్డింగ్ | సి సి రోడ్ | తాటాకు ఇల్లు | — |
| 5 | గ్రామ కంఠం | — | 6-24 | వెట్ల నారాయణ రెడ్డి తండ్రి కన్నా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల శారదమ్మ | సోలార్ పవర్ ప్లాంట్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్ | చింత-2, మామిడి-3, నిమ్మ-2, జామ-1, సీతా ఫలం-3, బత్తాయి-1 |
| 6 | గ్రామ కంఠం | — | 6-25 | వెట్ల భీములమ్మ భర్త కన్నం రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | వెట్ల నారాయణ రెడ్డి | సోలార్ పవర్ ప్లాంట్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | — |
| 7 | గ్రామ కంఠం | — | 7-66 | వెట్ల నరేప రెడ్డి తండ్రి రామ కృష్ణ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వెట్ల సీతమ్మ | వెట్ల గోపాల రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | సీతా ఫలం-10, మామిడి-2, జామ-3 |
| 8 | గ్రామ కంఠం | — | 6-44 | వెట్ల సీతమ్మ భర్త తమ్మి రెడ్డి | పుంజ | వెట్ల నరేప | వెట్ల రామకృష్ణ రెడ్డి | కోపాల అంజనేయులు రెడ్డి | కమ్యూనిటీ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | రావి-1, నిమ్మ-1, సీతా ఫలం-10, బొప్పాయి-1, వెలగ-1 |
| 9 | గ్రామ కంఠం | — | 6-50 | వెట్ల రామకృష్ణ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి | పుంజ | వెట్ల సీతమ్మ | సి సి రోడ్ | కోపాల అంజనేయులు రెడ్డి | కమ్యూనిటీ హాల్ | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | — |
| 10 | గ్రామ కంఠం | — | 6-23 | కోపల అంజనేయ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | వెట్ల శరత్ కుమార్ రెడ్డి | సి సి రోడ్ | కోపాల భీమిరెడ్డి | వెట్ల రామకృష్ణ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ బాత్ రూమ్ | సీతా ఫలం-14, ఖర్జూరం-1 |
| 11 | గ్రామ కంఠం | — | 6-14 | వెట్ల శరత్ కుమార్ రెడ్డి తండ్రి గోపాల రెడ్డి | పుంజ | వెట్ల గోపాల రెడ్డి | కోపాల అంజనేయులు రెడ్డి | కోపాల సుందర రెడ్డి | వెట్ల నరేప రెడ్డి | పెంకుటిల్లు, వంట పాక | — |
| 12 | గ్రామ కంఠం | — | 6-15 | వెట్ల గోపాల రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెట్ల శరత్ కుమార్ రెడ్డి | కోపాల సుందర రెడ్డి | వెట్ల నరేప రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్, మేకల పాక | సీతా ఫలం-10, రావి-1, బొప్పాయి-1 |
| 13 | గ్రామ కంఠం | — | 6-13 | కోపల భూమి రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | కోపాల సుందర రెడ్డి | సి సి రెడ్డి | కోపాల వివేకనంద రెడ్డి | కోపాల అంజనేయులు రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్, వంట పాక | — |
| 14 | గ్రామ కంఠం | — | 6-54 | కోపల సుందర్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | కోపాల భీమి రెడ్డి | వెట్ల కమల | వెట్ల గోపాల రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్, మేకల పాక, పాప్ | కొబ్బరి-1, జామ-1, సీతా ఫలం-5, బత్తాయి-1 |
| 15 | గ్రామ కంఠం | — | 6-26 | వెట్ల కమల భర్త సత్యనారాయణ రెడ్డి | పుంజ | కోపాల యశోద | కోపాల వివేకనంద రెడ్డి | వెన్నెల దేవి రెడ్డి | కోపాల సుందర రెడ్డి | ఐరాన్ షీట్ షెడ్, వంట పాక | సీతా ఫలం-2 |
| 16 | గ్రామ కంఠం | — | 6-34 | కోపల వివేకనంద రెడ్డి తండ్రి సుందర రెడ్డి | పుంజ | వెట్ల కమల | సి సి రోడ్ | వెన్నెల దేవి రెడ్డి | కోపాల భీమి రెడ్డి | పెంకుటిల్లు, వంట పాక, మేకల పాక | — |
| 17 | గ్రామ కంఠం | — | 6-8 | కోపల భరత్ కుమార్ రెడ్డి తండ్రి దశరథ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం పోరంబో | కోపాల దశరథ రెడ్డి | కోపాల శారదమ్మ | పెంకుటిల్లు, వెదురు మట్టి గోడలు | చింత-7, అరటి-8 |
| 18 | గ్రామ కంఠం | — | 6-7 | కోపల దశరథ రెడ్డి తండ్రి పోతు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | వెట్ల విశాలక్ష్మి | కోపాల భరత్ కుమార్ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్, పూర్తి కాని బాత్ రూమ్ | సీతా ఫలం-7 |
| 19 | గ్రామ కంఠం | — | 6-11 | వెట్ల దేవమ్మ భర్త సూరపు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల చిన్న శివాజీ రెడ్డి | కోపాల విశ్వనాథ రెడ్డి | కోపాల విశాలక్ష్మి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్, పూర్తి కాని బాత్ రూమ్ | కుంకుడు-1, సీతా ఫలం-2 |
| 20 | గ్రామ కంఠం | — | 6-22 | కోపల చిన శివాజీ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి | పుంజ | వాళ్ళ దేవమ్మ | ఖాళీ స్థలం | కోపాల పెద్ద విశ్వనాథ రెడ్డి | కోపాల విశాలక్ష్మి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్ | — |
| 21 | గ్రామ కంఠం | — | 6-16 | వెట్ల విశాలాక్షి భర్త ఆది రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వాళ్ళ రామ్ కుమార్ రెడ్డి | వాళ్ళ దేవమ్మ | కోపాల దశరథ రెడ్డి | ఏసి షీట్ షెడ్, వెదురు గోడలు | సీతా ఫలం-2, మామిడి-1 |
| 22 | గ్రామ కంఠం | — | 6-12 | వెట్ల రామ్ కుమార్ రెడ్డి తండ్రి సూరపు రెడ్డి | పుంజ | వెట్ల విశాలక్ష్మి | పోరంబో | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్ | సీతా ఫలం-4, కుంకుడు-1 |
| 23 | గ్రామ కంఠం | — | 6-6 | వెన్నెల దేవి రెడ్డి తండ్రి సూరపు రెడ్డి | పుంజ | వెట్ల రమణమ్మ | సి సి రోడ్ | కోపాల అర్జున్ రెడ్డి | కోపాల వివేకనంద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, పెంకుటిల్లు, బాత్ రూమ్ | మామిడి-2 |
| 24 | గ్రామ కంఠం | — | 6-3 | వెన్నెల మురళీ రెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | వెట్ల రమణమ్మ | వెన్నెల దేవి రెడ్డి | కోపాల అర్జున్ రెడ్డి | వెట్ల కమల | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, పెంకుటిల్లు | సీతా ఫలం-2 |
| 25 | గ్రామ కంఠం | — | 6-41 | కోపల యశోద భర్త కృష్ణ రెడ్డి | పుంజ | కోపాల చైతన్య రెడ్డి | కోపాల సుందర రెడ్డి | వెట్ల కమల | కోపాల సుధాకర్ రెడ్డి | ఆర్ సిసి బిల్డింగ్ హౌస్ | చింత-2, బొప్పాయి-1, సీతా ఫలం-10, అరటి-2, మునగ-1, వెలగ-1 |
| 26 | గ్రామ కంఠం | — | 6-43 | కోపల సుధాకర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | పుంజ | కోపాల చైతన్య రెడ్డి | కోపాల సుందర రెడ్డి | కోపాల యశోద | ఖాళీ స్థలం | ఆర్ సిసి బిల్డింగ్ హౌస్ | — |
| 27 | గ్రామ కంఠం | — | 6-19 | వెట్ల రమణమ్మ భర్త సహదేవ్ రెడ్డి | పుంజ | వెట్ల తులసి రెడ్డి | వెన్నెల మురళీ రెడ్డి | వెట్ల మహేష్ | కోపాల చైతన్య రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ హౌస్, వంట పాక | మునగ-1, మామిడి-1, సీతా ఫలం-5, బొప్పాయి -1 |
| 28 | గ్రామ కంఠం | — | 6-35 | వెట్ల తులసి రెడ్డి భర్త పోతు రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెట్ల రమణమ్మ | వెట్ల మహేష్ రెడ్డి | కోపాల చైతన్య రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం-2 |
| 29 | గ్రామ కంఠం | — | 6-20 | వెట్ల మహేష్ రెడ్డి తండ్రి తులసి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల అరవింద రెడ్డి | కోపాల గోవింద రెడ్డి | వెట్ల తులసి రెడ్డి | పెంకుటిల్లు | సీతా ఫలం-2, జామ-2 |
| 30 | గ్రామ కంఠం | — | 6-27 | కోపల అర్జున్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | కోపాల అరవింద రెడ్డి | సి సి రోడ్ | కోపాల రాంబాబు రెడ్డి | వెన్నెల దేవి రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, వంట పాక, బాత్ రూమ్, మేకల పాక, పశువుల పాక | సీతా ఫలం-4 |
| 31 | గ్రామ కంఠం | — | 6-28 | కోపల అరవింద్ రెడ్డి తండ్రి రాజు రెడ్డి | పుంజ | వెట్ల మహేష్ రెడ్డి | సి సి రోడ్ | కోపాల రాంబాబు రెడ్డి | వెన్నెల మురళీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, వంట పాక | సీతా ఫలం-4 |
| 32 | గ్రామ కంఠం | — | 6-29 | కోపల పెద్ద విశ్వనాధ్ రెడ్డి తండ్రి పోతు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల చిన్న విశ్వనాథ రెడ్డి | వాళ్ళ దేవమ్మ | పెంకుటిల్లు, వెదురు మట్టి గోడలు, వంట పాక | సీతా ఫలం-20, చింత-1, బొప్పాయి-3, టేకు-1, నిమ్మ-1 |
| 33 | గ్రామ కంఠం | — | 6-30 | కోపల విశ్వనాథ్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | కోపాల పెద్ద విశ్వనాథ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ షెడ్, వంట పాక, మేకల పాక, కిరాణా షాప్ | రావి-2, జామ-1, చింత-1, కరివేపాకు-1 |
| 34 | గ్రామ కంఠం | — | 6-9 | కోపల పెద శివాజీ రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కోపాల బుచ్చమ్మ | వాళ్ళ లక్ష్మమ్మ | కోపాల పెద్ద విశ్వనాథ రెడ్డి | పెంకుటిల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, మేకల పాక, పశువుల పాక | జామ-1, సీతా ఫలం-2, మామిడి-1 |
| 35 | గ్రామ కంఠం | — | 6-56 | కోపల రాంబాబు రెడ్డి తండ్రి మంగి రెడ్డి | పుంజ | కోపాల గోవింద రెడ్డి | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల అర్జున్ రెడ్డి | పెంకుటిల్లు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక | సీతా ఫలం-10, మామిడి-2, చింత-1, బొప్పాయి -2 |
| 36 | గ్రామ కంఠం | — | 6-4 | వెన్నెల భానుమతి భర్త మాధవ రెడ్డి | పుంజ | కొల్నటి కుసుమ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కోపాల గోవింద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, వంట పాక | జామ-1, సీతా ఫలం-2, మామిడి-1 |
| 37 | గ్రామ కంఠం | — | 6-45 | కొల్నటి కుసుమ భర్త సత్యనారాయణ రెడ్డి | పుంజ | వెన్నెల రామి రెడ్డి | వెన్నెల భానుమతి | ఖాళీ స్థలం | కోపాల గోవింద రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం-1 |
| 38 | గ్రామ కంఠం | — | 6-32 | వెన్నెల మారుతి రెడ్డి భర్త లచ్చి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెన్నెల వెంకటేశ్వర రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ | సీతా ఫలం -4, మామిడి-1, పనస-1, బత్తాయి-1 |
| 39 | గ్రామ కంఠం | — | 6-53 | కోపల చైతన్య రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెట్ల కమల | వెట్ల రమణమ్మ | కోపాల యశోద | పెంకుటిల్లు | — |
| 40 | గ్రామ కంఠం | — | 6.63 | కోపల చిన్న రాంబాబు రెడ్డి తండ్రి సోమి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కిరాణం కొట్టు (కోపాల చిన్న విశ్వనాధ రెడ్డి) | దారి | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్ | రావి-1 |
| 41 | గ్రామ కంఠం | — | 6-49 | కోపల రవి కుమార్ రెడ్డి తండ్రి రాంబాబు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | కొట్ల విమల | కోపాల చిన్న రాంబాబు | గవర్నమెంట్ పాఠశాల షెడ్ (ఐరన్ షీట్ షెడ్) | ఏసి షీట్ షెడ్, ఇటుకల సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, షాప్ | చింత-2, మామిడి-2, సీతా ఫలం-5 |
| 42 | గ్రామ కంఠం | — | 6-48 | వెట్ల బాల కృష్ణ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | గవర్నమెంట్ ఐరన్ షీట్ షెడ్ | కిరాణం కొట్టు (కోపాల చిన్నం విశ్వనాధ రెడ్డి) | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, కిరాణా షాప్ | చింత-12, కుంకుడు-6, మామిడి-6, పనస-2, సీతా ఫలం-12 |
| 43 | గ్రామ కంఠం | — | 6-37 | కోపల సావిత్రి భర్త బజారు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వెట్ల చిరంజీవి రెడ్డి | వెట్ల రాజేశ్వరి | కోపాల దమయంతి | పెంకుటిల్లు | — |
| 44 | గ్రామ కంఠం | — | 6-56 | కోపల జగదంబా D/o బజారు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | ఖాళీ స్థలం పోరంబో | కిచ్చల బాబు రావు రెడ్డి | పెంకుటిల్లు | టెడి మామిడి-6 |
| 45 | గ్రామ కంఠం | — | 6-18 | వెట్ల నరసింహారెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | వెట్ల చిరంజీవి రెడ్డి | సి సి రోడ్ | సి సి రోడ్ | వెట్ల జానకి | తాటాకు ఇల్లు | మామిడి-1, నిమ్మ-1 |
| 46 | గ్రామ కంఠం | — | 6-39 | వెట్ల చిరంజీవి రెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | వెట్ల రాజమ్మ | వెట్ల నరసింహా రెడ్డి | సి సి రోడ్ | వెట్ల శివాజీ రెడ్డి | పెంకుటిల్లు | మునగ-2, నిమ్మ /డబ్బా -1, చింత-1, గులాబీ జామ -1, నారింజ-1 |
| 47 | గ్రామ కంఠం | — | 6-16 | కోపల కని రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వెట్ల చిరంజీవి రెడ్డి | సి సి రోడ్ | వెట్ల రాజేశ్వరి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ వంట పాక, పశువుల పాక | జామ-1, ఎర్ర చందనం -3, మామిడి-2, చింత-2, పనస-2 |
| 48 | గ్రామ కంఠం | — | 6-52 | వెన్నెల లచ్చి రెడ్డి తండ్రి మంగి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | దారి పోరంబో | పోరంబో | కోపాల కాసి రెడ్డి (వంట పాక) | పెంకుటిల్లు | టెడి మామిడి-6, సీతా ఫలం-4, డబ్బా -1, నారింజ-1 |
| 49 | గ్రామ కంఠం | — | 10-30 | కిచ్చల బాబు రావు రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | పోరంబో | కోపాల యశోద | ఏసి షీట్ షెడ్స్-2, వెదురు మట్టి గోడలు, పూల పాక | మామిడి-1, బొప్పాయి-2 |
| 50 | గ్రామ కంఠం | — | 6-22 | కోపల యశోద భర్త ముత్యాలు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో (టెడి మామిడి తోట) | కిచ్చల బాబురావు రెడ్డి | కిచ్చల సరోజినీ | పెంకుటిల్లు, వంట పాక | చింత-1, టేకు-1, టెడి మామిడి-2 |
| 51 | గ్రామ కంఠం | — | 6-2 | కిచ్చల సరోజినీ భర్త శ్రీనివాస రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | కోపాల యశోద | కిచ్చల హరిబాబు రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్ | చింత-1, సీతా ఫలం-2, టెడి మామిడి-3 |
| 52 | గ్రామ కంఠం | — | 6-1 | కిచ్చల హరిబాబు రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | కిచ్చల సరోజినీ | వాళ్ళ లక్ష్మమ్మ | పెంకుటిల్లు, వంట పాక, బాత్ రూమ్, కిరాణా షాప్ | మునగ-2, నిమ్మ-3, మామిడి-1, చింత-1, సీతా ఫలం-4, రావి-2 |
| 53 | గ్రామ కంఠం | — | 6-55 | కోట్ల చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి భీమి రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | కిచ్చల హరి బాబు రెడ్డి | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, కిరాణా షాప్ | సీతా ఫలం-2 |
| 54 | గ్రామ కంఠం | — | 6-47 | వెట్ల లక్ష్మమ్మ భర్త వీరపు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | పోరంబో | కిచ్చల హరి బాబు రెడ్డి | కోపాల పెద్ద శివాజీ రెడ్డి | ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, పెంకుటిల్లు, బాత్ రూమ్ | కొబ్బరి-1, రావి-1, పాల చెట్టు -1, సీతా ఫలం-3, కరివేపాకు-1 |
| 55 | గ్రామ కంఠం | — | 6-5 | వెన్నెల బాలనంద రెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | సి సి రోడ్ | వెన్నెల వెంకటేశ్వర రెడ్డి | ఖాళీ స్థలం | పెంకుటిల్లు | సీతా ఫలం-5 |
| 56 | గ్రామ కంఠం | — | 6-33 | కోపల శారదమ్మ భర్త బాబు రావు రెడ్డి | పుంజ | సి సి రోడ్ | ఖాళీ స్థలం | కోపాల భరత్ కుమార్ రెడ్డి | వెట్ల నారాయణ రెడ్డి | తాటాకు ఇల్లు | — |
| 57 | గ్రామ కంఠం | --- | 7-55 | వెట్ల రాజేశ్వరి భర్త దేవిరెడ్డి | పుంజ | సి సి రోడ్ | వెట్ల చిరంజీవి రెడ్డి | కోపాల దమయంతి | కోపాల కాశిరెడ్డి | RCC బిల్డింగ్ సిమెంట్ గోడలు, సి.సి. ఫ్లోరింగ్. | సీతాఫలం-1, జామ-4, పాల చెట్టు -1 |
| 58 | గ్రామ కంఠం | --- | 7-37 | వెన్నెల జయశ్రీ భర్త రామిరెడ్డి | పుంజ | రోడ్ | కొల్నటి కుసుమ | వెన్నెల గోవిందరెడ్డి | ఖాళీ స్థలం | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం-4 |
| 59 | గ్రామ కంఠం | --- | 7-6 | కోపల లక్ష్మి భర్త చిన్న రవికుమార్ రెడ్డి | పుంజ | స్కూల్ | ఖాళీ స్థలం | గోదావరి | కోపాల బుల్లబ్బాయి రెడ్డి | తాటాకు ఇల్లు | --- |
| 60 | గ్రామ కంఠం | --- | 7-15 | వెన్నెల ప్రతాప్ రెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి | పుంజ | వెన్నెల మూర్తిరెడ్డి | సి.సి.రోడ్ | వెన్నెల బాలానందరెడ్డి | ఖాళీ స్థలం | RCC స్లాబ్ బిల్డింగ్ | మామిడి-1, చింత-2, సీతాఫలం-10 |
| 61 | గ్రామ కంఠం | --- | 7-4 | కొండ్ల విమల భర్త ప్రసాద్ రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | AC షీట్ షెడ్ | సీతాఫలం-2 |
| 62 | గ్రామ కంఠం | — | 7-52 | వెట్ల జానకి భర్త బాలకృష్ణ రెడ్డి | పుంజ | వెట్ల శివాజీ రెడ్డి | సి.సి.రోడ్ | ఖాళీ స్థలం | వెట్ల నరసింహా రెడ్డి | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం-12, చింత-6, మామిడి-5, టెడి -3, పనస-1 |
| 63 | గ్రామ కంఠం | --- | 7-58 | కోపల గోవింద రెడ్డి తండ్రి మంగిరెడ్డి | పుంజ | దారి | కోపాల రాంబాబురెడ్డి | వెట్ల మహేష్‌రెడ్డి | వెన్నెల భానుమతి | RCC స్లాబ్ బిల్డింగ్ | సీతాఫలం -4, జామ-2 |
| 64 | గ్రామ కంఠం | --- | 7-35 | కోపాల బుజ్జమ్మ భర్త రాజిరెడ్డి | పుంజ | కోపాల పెద్ద శివాజిరెడ్డి | ఖాళీ స్థలం | కోపాల పెద విశ్వనాధ రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మట్టి గోడలుతో | బొప్పాయి-2 |
| 65 | గ్రామ కంఠం | --- | 7-60 | వెట్ల శివాజిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వెట్ల జానకి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | AC షీట్ షెడ్ | మామిడి-5, సీతాఫలం -5, పనస-1, వెలగ-1 |
| 66 | గ్రామ కంఠం | --- | 7-57 | కోపాల దమయంతి భర్త బజార్ రెడ్డి | పుంజ | సి సి రోడ్ | వెట్ల చిరంజీవి రెడ్డి | గవర్నమెంట్ బాంబూ షెడ్ | కోపాల సావిత్రి | RCC స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్ | బొప్పాయి-1, సీతాఫలం -2, మామిడి-2 |
| 67 | గ్రామ కంఠం | --- | --- | M.P.U.P.స్కూల్ | పుంజ | సి సి రోడ్ | కోపాల లక్ష్మి | గోదావరి | సోలార్ | RCC స్లాబ్ బిల్డింగ్ | -- |
| 68 | గ్రామ కంఠం | --- | --- | సోలార్ పవర్ ప్లాంట్ | పుంజ | సి సి రోడ్ | కోపాల బుల్లబ్బాయిరెడ్డి | స్కూల్ | వెట్ల నారాయణరెడ్డి | ఐరన్ షీట్ షెడ్ విత్ ఐరన్ వాల్స్ | --- |
| 69 | గ్రామ కంఠం | --- | --- | శ్రీ రామ కృష్ణ ముని మఠం (శివాలయం) | పుంజ | కాలువ | కాలువ | ఖాళీ స్థలం | కాలువ | గుడి | మామిడి-500, పనస-500, కొబ్బరి -6, రావి-1, చింత-1, బత్తాయి-10, సపోటా-20, నిమ్మ-10, జామ-10, నాగమల్లి-3, మందార-2, రామ బాణాలు -4 |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములోగాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



# రష్యా సైనికుడిని కాల్చివేసిన ఉక్రెయిన్ స్నైపర్

**ఉక్రెయిన్, నవంబరు 20:** 'సైనిక చర్య' పేరిట తమ భూభాగంలోకి అడుగుపెట్టిన రష్యా దళాలతో దాదాపు యేడాదిన్నరకుపైగా ఉక్రెయిన్ సైన్యం పోరు సాగిస్తోంది. యుద్ధంలో భాగంగా తాజాగా ఓ ఉక్రెయన్ స్నైపర్ (షార్ప్ షూటర్).. చాలా దూరం నుంచి రష్యా సైనికుడిని కాల్చివేసినట్లు తెలుస్తోంది. ఏకంగా రెండున్నర మైళ్ల దూరం నుంచి ఈ షార్ప్ షూటర్ గురిచూసి కాల్చినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ విభాగానికి చెందిన ఓ స్నైపర్.. 3.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా సైనికుడిని కాల్చి చంపినట్లు ఆ విభాగం అధికారికంగా ధ్రువీక రించింది. ఈ క్రమంలోనే షార్ప్ షూటింగ్‌లో అతడు ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు ఉక్రెయిన్ మీడియాకు తెలిపింది. గతంలో 2017లో కెనడియన్ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన ఓ స్నైపర్. ఇరాక్‌లో 3.54 కి.మీ. దూరంలో ఉన్న శత్రువును కాల్చి చంపాడు. అంతకు ముందు, 2009లో ఓ బ్రిటిష్ స్నైపర్.. అఫ్గానిస్థాలోని తాలిబన్ ఫైటర్‌ను రెండున్నర కి.మీ. దూరం నుంచి చంపేశాడు. ఇప్పుడీ రికార్డులను ఉక్రెయిన్ స్నైపర్ అధిగమించి నట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

2022 ఫిబ్రవరిలో సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగిన విషయం విదితమే. అప్పటినుంచి రెండు దేశాల మధ్య పోరు కొనసాగు తూనే ఉంది. ఈయుద్ధంలో ఇప్పటివరకు ఇరువై పులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పో యారు. లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

# నౌక హైజాక్‌లో మా పాత్ర లేదు: ఇరాన్




**టెహ్రాన్,నవంబరు 20 :** జపాన్ నిర్వహిస్తున్న ఓ కార్గోనౌకహైజాక్ ఉదంతంలో ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ హైజాక్‌లో తమపాత్ర లేదని స్పష్టం చేసింది. మరో పక్క ఇజ్రాయెల్ మాత్రం ఈనౌక అపహరణ వెనుక ఇరాన్‌పాత్ర ఉందని బలంగా ఉందని వాదిస్తోంది. ఇక జపాన్ ప్రభుత్వ బృందాలు ఈ నౌకను విడిపించడానికి పనిచేస్తున్నాయి.తుర్కియో నుంచి భారత్‌కు వస్తున్న గెలాక్సీ లీడర్ నౌకను యెమెన్ వద్ద హౌతీ హైజాక్ చేయడంలో తమ పాత్ర ఏమాత్రం లేదని ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాస్సెర్ కనానీ ఓ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతంలోని సంస్థ స్వతంత్రంగా వారి ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తోందని గతంలో మేము ఎన్నోసార్లు చెప్పాము. ఇక ఇజ్రాయెలీలు వారి పరాజయంపై నుంచి దృష్టి మళ్లించడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. మరోవైపు ఈ నౌక జపాన్‌కు చెందిన ఓ సంస్థ నిర్వహిస్తోందని గుర్తించారు. తాజాగా జపాన్ ఈ హైజాక్‌పై స్పందించింది. జపాన్ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. పరిష్కారానికి కేబినెట్ సెక్రటరీ పని చేస్తున్నారని వెల్లడించారు. జపాన్‌కు చెందిన నిప్పన్ యూసేన్ అనే సంస్థ ఈ నౌకను నిర్వహిస్తోంది. ఈఘటనపై ఆ సంస్థ దీనిపై స్పందిస్తూ.. ప్రస్తుతం రవాణా శాఖ విదేశాంగ శాఖలు సమచారాన్ని సేకరిస్తున్నాయి. నౌక విడిపించడానికి సంబంధించి ఆయా దేశాలతో చర్చిస్తున్నాయి అని జపాన్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో పేర్కొన్నారు. మరోవైపు హౌతీ రెబల్స్ ప్రతినిధి యాహ్యా అల్ సరయా మాట్లాడుతూ ఆ నౌక ప్రస్తుతం యెమెన్ దేశ తీరం లోనే ఉందని వెల్లడించారు. ఈ నౌక ఇజ్రాయెల్‌కు చెందిందని అతడు పేర్కొన్నాడు. ఈ నౌకలో బల్గేరియా, ఫిలిప్పీన్స్ మెక్సికో, ఉక్రేయిన్‌కు చెందిన సిబ్బంది ఉన్నారు. అందులో తమ దేశస్థులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ వెల్లడించింది. భారతీయులూ లేరని ధ్రువీకరించింది. ఇరానియన్ ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది. ఈనౌక బ్రిటన్ కంపెనీ యాజమాన్యం లోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియల్స్ అనే సంస్థ ఈ నౌక యమంలోని దని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు.

# జైషే మొహమ్మద్ ఉగ్రవాది తాజ్ మహ్మద్ కాల్చివేత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ సభ్యుడు తాజ్ మహ్మద్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనేక హింసాత్మక ఉగ్రవాద ఘటనలతో సంబంధ మున్న మోస్ట్ వాంటెడ్ జైష్ ఇ మహ్మద్ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్‌కు తాజ్ మహ్మద్ రైట్ హ్యాండ్, సమీపబంధువు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, జైషే ముఠాలో అత్యంత కీలకమైన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్. ముఖ్యంగా ఇండియాలో పఠాన్‌కోట్, నగ్రోటా, యూరీ, పుల్వామా వంటి ఉగ్రదాడుల్లో అతనిదే కీలకపాత్ర. 1999లో అఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌లో భారత విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో రవూఫ్ ప్రధాన సూత్రధారి.

అంతేగాక, 2001లో భారత పార్లమెంట్‌పై ఉగ్రదాడి, 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో భారత వాయుసేన స్థావరంపై దాడి, అలాగే 2014,2019 మధ్య భద్రతా సిబ్బందిపై జరిగిన అనేక దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలున్నాయి. 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 42 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీట్‌లో రౌఫ్ అస్గర్, మసూద్ అజర్ పేర్లు ఉన్నాయి.

# కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టులో రూ.కోట్ల అవినీతి - సభ్యుల ఆరోపణ

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టులో చోటు చేసుకున్న రూ.కోట్ల అవినీతి జరిగినట్లు ఆ ప్రాజెక్టు సభ్యులు ఆరోపిస్తున్నారు. లెక్కలు ఈ హౌసింగ్ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని పలువురు కోరారు. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు కేతనకొండ హౌసింగ్ ప్రాజెక్టు ప్రతినిధులు మీడియాకు విడుదల చేసారు. సమావేశంలో ఏపి తెలంగాణ నుంచి వచ్చిన సభ్యులు మాట్లాడుతూ రూ.12లక్షల నుంచి రూ.50లక్షల వరకు చెల్లించి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. అయితే వారిని తాజాగా మళ్లీ గజానికి రూ.1500 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇది సరైన చర్య కాదని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇలా చేయడం వలన ఒక్కో సభ్యుడిపై రూ.3లక్షల నుండి రూ.7లక్షల వరకు అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంఘం అధ్యక్షుడు అడ్డాల సుబ్బరాజు స్పందిస్తూ తాను డైరెక్టర్లు అవినీతికి పాల్పడలేదన్నారు. కరోనా కారణంగా అంచనాలు తారుమారు కావడంతో ఈ దుస్థితి వచ్చిందని వివరించారు. సంఘం తనపై అభ్యంతరకరంగా ఫిర్యాదులు చేసిన 29 మంది సభ్యులపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సభ్యత్వం రద్దు చేయాలని తీర్మాన ప్రవేశపెట్టారు. దీనికి సభ్యులంతా వ్యతిరేకించారు. సభ్యులు కానివారు సమావేశానికి వచ్చారంటూ కొంతరు వాస్తవ సభ్యులు అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారమైంది.



# కార్తీక మాసం సందర్భంగా మహిళల దీపారాధనలు

**తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ, నదుల్లో పుణ్యస్నానాలు.. శివాలయాల్లో ప్రత్యేక పూజలు**

**నందిగామ, నవంబరు 20, ప్రభాతువార్త' ప్రతినిధి :** కార్తీక మాసం సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు, నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరిసాయి. దాదాపు అన్నిన ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువజాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కర ఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్త వాహినిగా ప్రవహించే ముక్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు, నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉండే పర వ్రతశ్రేణులపై వేంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచా ్చరు. గుడిమెట్ల, రామన్నపేట, కాసరబాదా, ముక్త్యా ల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్య స్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు. ఇక ప్రసిద్ద పుణ్యక్షేత్రాలన్నింటి లోను మహిళలు ఆలయాలల్లో దీపారాధనలు చేసారు.

# విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో దుర్ఘటన బాధాకరం

**- భద్రతా చర్యల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం: లోకేష్**



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40 బోట్లు, కోట్లాది రూపాయల మత్స్యసంపద అగ్నికిఆహుతి కావటం బాధకల్గించిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొనాననరు.. అత్యంత సున్నితమైన షిప్‌యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం దారుణమని తెలిపారు.. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా రెక్కాడితేగానీ, డొక్కాడని పేద మత్స్యకారులైనందున ప్రభుత్వం పెద్దమనసుతో స్పందించి వారికి కొత్తబోట్లు, మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.. అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, మరోసారి ఇటువంటివి పునారావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని లోకేష్ తెలిపారు.

# భద్రతా చర్యలు లేకనే ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాదం

## నిర్లక్ష్యంతో మత్స్యకారుల ప్రాణాలకు ముప్పుతేవద్దు: అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్‌హార్బర్‌లో అగ్నిప్రమాదానికి భద్రతా చర్యలు లేకపోవటమే కారణమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. వరుస ప్రమాదాలు జరగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికులు, మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదముందని అన్నారు. విశాఖలోని పలు పరిశ్రమల్లో ఇది వరకే ఎన్నో ప్రమాదాలు అగ్నిప్రమాదంలో 40కిపైగాబోట్లు దగ్ధమైనట్టు తెలిసిందని, బోట్లు కోల్పోయిన వారికి ప్రభుత్వమే కొతనత బోట్లు అందజేయాలన్నారు. మరోమారు అగ్నిప్రమాదాలకు తావులేకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# 22న పుట్టపర్తి రానున్న రాష్ట్రపతి, గవర్నర్



**- భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, డిఐజి, ఎస్‌పి**

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి** భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది పుట్టపర్తి చేరుకోనున్నారు. అధికారిక ప్రకటన మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటే ముందుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా ఈ నెల 21 మంగళవారం రోజున గన్నవరం విమానాశ్రయం నుండి బెంగుళూరు కెపేగౌడ విమానాశ్రయం చేరుకొని, ఆరోజురాత్రి బెంగుళూరు లాల్‌బాగ్‌రోడ్డులోని రంకాపార్క్ అపార్ట్‌మెంట్స్‌లో బసచేయనున్నారు. 22వ తేది ఉదయం 10:00 గంటలకు అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గం గుండా చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకకి 11:45 గంటలకు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 12:00 గంటలకు రక్షా అకాడమీ నుండి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పుట్పటర్తి ప్రశాంతి నిలయం చేరుకోనున్నారు. అక్కడ శాంతిభవన్ అతిథి గృహం నందు మధ్యాహ్నభోజనం ముగించుకొని 02:15 గంటలకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటుండంతో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోనున్నారు. మధ్యాహ్నం 02:45 గంటలకు రాష్ట్రపతికి స్వాగతం పలికి అక్కడి నుండి రాష్ట్రపతితో పాటు రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయం చేరుకొని భగవాన్‌సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోనున్నారు. ప్రశాంతి నిలయంలో జరిగే 42వ స్నాతకోత్సవ వేడుకలలో రాష్ట్రపతి, గవర్నర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. సాయంత్రం 04:15 గంటలకు స్నాతకోత్సవం ముగిసిన వెంటనే 04:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం బయలుదేరి వెళ్ళి అక్కడ 04:30 గంటలకు రాష్ట్రపతికి గవర్నర్ వీడ్కోలు పలకనున్నారు. అక్కడి నుండి గవర్నర్ తిరిగి ప్రశాంతి నిలయం చేరుకొని శాంతిభవన్ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకోనున్నారు. అటుపిమ్మట సాయంత్రం 05:30 గంటలకు ప్రశాంతి నిలయం నుండి రోడ్డు మార్గం గుండా బయలుదేరి రాత్రి 06:30 గంటలకు చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకి చేరుకుంటారని అధికారులు తెలియజేశారు. అక్కడ 15 నిమిషాలు ఉండి రాత్రి 06:45 గంటలకు అక్కడి నుండి బయలుదేరి బెంగుళూరులోని జయమహల్ మేయిన్‌రోడ్డులో గల ఛాముండిహోటల్స్ లోని చామరవజ్ర మాణిక్యకు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికారులు తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు భగవాన్‌సత్యసాయి 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా పుట్టపర్తి రానుండడంతో ఏర్పాట్లను జిల్ల కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఐజిలు ఆర్.ఎన్. అమ్మిడిరెడ్డఇ, రవిప్రకాష్, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డితో పాటు ఎఎస్‌ఎల్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలి - మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 20, ప్రభాతవార్త :** అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట బస్టాండ్ సెంటర్లో సోమవారం తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు న్యాయపరమైనవని జగన్ ప్రభుత్వం తక్షణమే వాటిని పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు టిడిపి మద్దతుగా ఉంటుందని, అవసరమైతే వారితో కలిసి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాయమని సత్యానందరావు తెలిపారు.



# అక్రమ కేసులు చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు

**కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి**

**మాజీ మంత్రులు ఆనంద్‌బాబు, నిమ్మకాయల చినరాజప్ప**

**చంద్రబాబుకు బెయిల్ మంజూరు సందర్భంగా పార్టీ కేంద్రకార్యాలయంలో సంబరాలు**

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడి ఆత్మస్థైర్యాన్ని జగన్‌రెడ్డి దెబ్బతీయలేరని టిడిపి నేతలు పేర్కొనాననరు.. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటంపై టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో స్వీట్లు పంచి టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిలువెత్తు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.. ఈసందర్భంగా నేతలు మాట్లాడారు.. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావటం సంతోకరమన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రజులు అక్రమ కేసులపై పోరాడమని అన్నారు. తప్పుడుకేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు.. జగన్‌రెడ్డి అక్రమ కేసులు చంద్రబాబు నాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని అన్నారు. సంబంధం లేని ప్రతిదానికీ బాబును బాధ్యుడిని చేయలేరన్నారు. ఈ కేసులో ఆయన పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడ లేవని కోర్టు స్పష్టం చేసిందన్నారు.. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి ఇన్ని రోజులు గడిచినా, ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు.. కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వైకాపా అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించి చంద్రబాబునాయుడిని సిఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టిడిపి నేతలు కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ, మేకా శివప్రసాద్, పాతర్ల రమేష్, అజీ హసన్ బాషా, దామచర్ల శ్రీనివాసరావు, నల్లూరి మురళీకృష్ణ, ప్రేమ్‌కుమార్, బండారు వంశీ, వీరారెడ్డి, వడ్డేశ్వరం ప్రసాదరావు, వడ్డేశ్వరం రాజారావు, దుర్గారావు, చప్పిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌చే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభం**

**- మాంబట్టు పారిశ్రామికవాడ సమీపంలో సభా వేదిక**

**- ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**తడ, నవంబర్ 20 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో పాల్గొంటున్నారు. తిరుపతి జిల్లా తడ మండలంలో.. ప్రత్యేకించి పులికాట్ సరస్సు అభివృద్ధి కోసం పూడిక తీత పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. సరిగ్గా ఏడాది క్రితం ఇక్కడ మత్స్యశాఖ అధికారులు కనీసం మత్స్యకార దినోత్సవాన్ని జరపలేదు. ఏడాదిలోనే ఎంతో మార్పు వచ్చింది. ఏకంగా ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తుండటం విశేషం. తిరుపతి జిల్లా తడ మండలం పరిధిలో పులికాట్ సరస్సు విస్తరించి ఉంది. ఈ సరస్సులో ఎప్పుడూ నీళ్ల ఉండేలా మత్స్యకారులకు చేయూతనిచ్చేందుకు సముద్రం నుంచి డ్రెజ్జింగ్ ద్వారా నీటిని రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి. మత్స్యకారులను ఈ ప్రాంతంలో పులికాట్ జాలర్లుగా పిలుస్తున్నారు. సూళ్లూరుపేట ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపోటములను శాశించే ఓటర్ల సంఖ్య ఈ పులికాట్ జాలర్లకు ఉంది. జాలర్లను తమ బుట్టలో వేసుకునేందుకు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తుంటాయి. వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు గతంలో ఎన్నోసార్లు ప్రకటించిన కొన్ని పనులకు నిధులు మంజూరు కాలేదు. అయితే ఈ సారి ఏకంగా వందకోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు ప్రకటించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో భారీ శిలఫలకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో పాటు మరికొన్ని శాఖల మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికార వైసీపీ ప్రముఖ నాయకులు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సోమవారం మాంబట్టు వద్ద ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎప్పుడూ పర్యవేక్షించే తలసిల రఘురామ్‌తో పాటు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తదితరులు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ట్రయల్ నిర్వహించారు.

# తిరుమల సమాచారం



## ఆ పదిరోజులు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో వారికే విఐపి బ్రేక్ దర్శనాలు

**డిసెంబర్ 23నుంచి 2024 జనవరి 1వరకు వైకుంఠద్వార దర్శనం**

**సాధారణ సర్వదర్శనాలు, ప్రత్యేక దర్శనాలు రద్దు**

**తిరుమల, నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉన్న సామాన్యభక్తులతో బాటు రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వారికే విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేసేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్ణయించింది. ఇతరుల నుండి పది రోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు తిరుమల ఆలయంలో పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతారు. ఈదర్శనాలకు సంబంధించి తిరుమలలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, దర్శనం అమలు విషయాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో అధికారులతో ఇఒ సమీక్షించారు. వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు చేయాలని ఆదేశించారు. నిఘాభద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో బాటు తిరుపతిలోని తొమ్మిదిప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తల్లిదండ్రులతో బాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దుచేసినట్లు ఇఒ తెలిపారు. భక్తులు క్యూలైన్లలో గంటలతరబడి వేచివుండ కుండా నివారించేందుకు భక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. ఈ టోకెన్లు డిసెంబర్ 22వతేదీ నుండి మంజూరు చేస్తామన్నారు. భక్తుల కోసం 7లక్షల లడ్డూలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కల్యాణ కట్టలో తగినంతమంది క్షురకులను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో కాలభైరవ హోమం



**తిరుమల, నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కాలభైరవహోమం వేడుకగా జరిగింది. కార్తీకమాస ఉత్సవాలు, హోమాలు లో భాగంగా డిసెంబర్ 12వతేదీ వరకు పలు ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు యాగశాలలో పూజ ,అష్టభైరవ హోమం. మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతిఅభిషేకం, కాలభైరవ మూలవర్లకు కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం నవగ్రహకళశస్థాపన, పూజ, జపం, హోమం, విశేషదీపారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## పురాతన కళలను కాపాడేలా పార్వేట మండపం పునరుద్ధరణ

**ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి**

**తిరుమల, నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంలోని పాపవినాశనం మార్గంలో ఉన్న పార్వేటమండపం రాజుల కాలంలో నిర్మించినట్లే పురాతన కళాఖండాలను పునరుద్ధరణ సమయంలోనూ వినియోగించారని ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి తెలిపారు. పురాతన కళలను కాపాడేలా పార్వేట మండపాన్ని చక్కగా పునరుద్దరణ చేయడం టిటిడి నైపుణ్యమన్నారు. గతంలో రాజుల కాలంలో నిర్మించిన ఈ మండపం శిథిలావస్థకు చేరుకోకముందే పరిశీలించి పునరుద్దరణ చేయడం అభినందనీయమని సత్యాత్మతీర్థస్వామి ప్రశంసించారు. ఇటీవల బిజెపి నాయకులు పార్వేట మండపం పునరుద్దరణ సమయంలో పాతకళాఖండాలను నిర్వీర్యం చేశారనే ఆరోపణలపై టిటిడి అధికారుల విజ్ఞప్తి మేరకు ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి సోమవారం తిరుమలలోని పార్వేట మండపాన్ని సందర్శించారు.

# దర్శనాల మోసగాడు అరెస్టు




**తిరుమల, నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రోటోకాల్ దర్శనాల పేరుతో భక్తులను నమ్మించి మోసగించిన దళారీ కర్నాటక బెంగుళూరు యలహంకకు చెందిన హెచ్.మారుతి(29)ని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. భక్తులను పలు రకాలుగా బోర్డు మెంబర్ పేరుతో నకిలీ మొబైల్‌నంబర్‌ను వినియోగిస్తూ వారికి శ్రీవాణి బ్రేక్ దర్శనాలు, లైఫ్‌టైమ్ డోనార్ టిక్కెట్లు, వస్త్రం టిక్కెట్లు ఇప్పిస్తానని నమ్మించి బురిడీకొట్టించాడు. దర్శనాల పేరుతో కర్నాటకకు చెందిన నలుగురు వ్యక్తులకు శ్రీవాణి టిక్కెట్లు ఇప్పిస్తానని 42వేలు రూపాయలు, అలాగే బళ్ళారికి చెందిన న్యాయవాది వద్ద 28లక్షలు రూపాయలు తీసుకుని లైఫ్‌టైమ్ డోనార్‌టిక్కెట్లు ఇప్పిస్తానని మోసం చేశాడని తిరుమల 2టౌన్ ఎస్ఐ సాయినాథచౌదరి తెలిపారు. గతంలో ఇతను ఓ బోర్డు సభ్యుడి పిఆర్ఒగా వ్యవహరించడం, ఆ తరువాత భక్తులను ఆయన పేరుతో నమ్మించి మోసం చేసేవాడని తెలిపారు. దీనిపై బాధితుల ఫిర్యాదుతో కర్నాటకలో, తిరుమలలో పోలీసు కేసులు నమోదు చేయడంతో సోమవారం అరెస్టుచేశామని తెలిపారు. ఎవరైనా భక్తులను పిఆర్ఓల పేరుతో దర్శనాలు ఇస్తామని చెప్పి మోసంచేయడానికి ప్రయత్నిస్తే నమ్మవద్దని, అలాంటి వారి సమాచారం అందించాలని కోరారు.

# మృత్యుంజయునికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేకాలంకారాలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 30వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ రామారావు, పర్యవేక్షించారు.ఆలయంలో రికార్డు స్థాయంలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 194 మందిని అనుమతించారు.దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు.



# స్వర్ణమ్మ హారతి ఉత్సవాల పనుల పరిశీలన

## - డిసెంబర్ 12 స్వర్ణమ్మకు హారతులు

**శ్రీకాళహస్తి, నవంబర్ 20 ప్రభాతవార్త** కార్తీకమాసం పవిత్రమైంది. శివకేశవులకు ప్రీతిపాత్రం. ఈనేపథ్యంలో ప్రతి ఏడాది దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంకు ఆనుకుని ఉన్న పవిత్ర స్వర్ణముఃనదికి కార్తీకమాసంలో ప్రతి ఏడాది హారతులివ్వడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో ఈఏడాది కూడా స్వర్ణమ్మహారతులకు ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పనులను పరిశీలించి పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ఈఈ నూతకరత్నంతో కలసి పనులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వైభవంగా 40 నుంచి 50 అండుగులతో ఐదు సార్లు నదీహారతులు ఇచ్చేందుకు అనుగుణంగా శాశ్వతవేదిక ఏర్పాటు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈవేదిక ద్వారా స్వర్ణమ్మ మహాహారతిని సామాన్యభక్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ అధికారులను కోరారు. నేటి నుంచి జెసిబి సాయంలో ప్రాంగణం మొత్తం పరిశుభ్రం చేసి పనులను ప్రారంభిస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సని న్ధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలకు స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రంలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచే ్చసినపుడు ఇక్కడి స్వర్ణముః నదిలో కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముః నదికి నీళ్ళు కూడా వచ్చాయి. అంతేకాక రెండేళ్ళ క్రితం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించిన మేరకు స్వర్ణముః ఆధునీకరణ పనులు చక చకా సాగుతున్నాయి.

# తప్పుడు కేసులు నిలబడవు

## సిఐడి బుకాయింపులు సిగ్గుచేటు

## మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తమ అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావటం సంతోషకరమని తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు వ్యాఖ్యానించారు. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఎపి సిఐడి మానుకోవాలన్నారు. జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం ఇప్పటికే సిఐడి తప్పుడు కేసులు బుకాయించటం సిగ్గుచేటన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సిఎం చంద్రబాబు 53 రోజులు జైలులో ఉండటం దురదృష్టకరం అన్నారు.. తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు భారతదేశ , మరియు వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారందరూ కూడ వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారన్నారు. నిరసనలు, ఆందోళనలు చేశారన్నారు. ఒక్కనాయకుడిని అరెస్టు చేస్తే ప్రజల్లో ఆందోళన, ఆగ్రహావేశాలను ఎపుడూ లేనవిధంగా చూశామని, అన్యాయంగా తమ నాయకుడు చంద్రబాబును జైలులో ఉన్నారు అనే బాధ కసి మాలో ఉన్నాయన్నారు.. ఇవాళ రెగ్యులర్ బెయిల్ వచ్చిందని, మేమేమీ పొంగిపోవటం లేదని మిగిలిన కేసుల్లో కూడ బెయిల్ వస్తుందన్నారు. జగన్‌రెడ్డి తన బినామీల ద్వారా లిక్కర్ వ్యాపారం చేస్తూ సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్‌కు కోట్లు వెళుతున్నాయని, ఇసుక ద్వారా దాదాపు 40వేల కోట్ల అవినీతి జరిగిందని మేము ఆధారాలతోచూపించామన్నారు. 15 నెలలు జైల్లో ఉండి 12 చార్జిషీట్లను జగన్‌మోహన్‌రెడ్డి ఎదుర్కొంటూ ఉండగా, చంద్రబాబు ఏ మరకలేకుండా ఉన్నారన్నారు. ఆయనకు కూడ ఏదో ఒక మరక అంటిస్తే ప్రజల్లో పలచన చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదన్నారు. ప్రజలందరూ అర్ధంచేసుకున్నారని, ఈ సిఎం జగన్ పెట్టిన కేసులన్నీ కూడ తప్పుడు కేసులు అని తెలుసు కున్నారన్నారు.

# ఇసుక,మద్యం,మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని పురందేశ్వరి కలగనడం హాస్యాస్పదం: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:** అవినీతికేసులో ముద్దాయి చంద్రబాబుని వెనకేసుకొచ్చే పురధేశ్వరిగారు ఇసుక, మద్యం, మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని కలగనడం హాస్యాస్పదం అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ప్రజలంతా ఒకలా అనుకుంటే, పురందేశ్వరిగారు ఇంకోలా భ్రమపడుతుంటారని,ప్రభుత్వంపై నిందలేసే ముందు మీరు మీ భర్త, మీ కుమారుడు ఎంత నిజాయితీపరులో ఆలోచించుకోవాలని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.-పురందేశ్వరిగారు మీరు ఇసుకర్యాంప్స్, వైన్‌షాప్ ్సకి వెళ్తుంటే కనీసం నలుగురు బిజెపి నాయకులైనా మీతోవస్తున్నారా? మీరు ఏ పార్టీకోసం పని చేస్తున్నారో బిజెపి నాయకులకే కాదు, ఆ పార్టీ క్యాడర్‌కు తెలుసు. మీకుసపోర్ట్‌గా టిడిపి వారు మాత్రమే మైకుల ముందుక వస్తున్నారు. తరచుగా పార్టీలు మారే మీరు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకే పనిచేయండని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిసలహా ఇచ్చారు.

# పనిచేసే నాయకుడు జగనన్న పనిచేయించుకునే సత్తా మనలో ఉండాలి

## - మాజీ మంత్రి తోట నరసింహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి నవంబర్ 20, ప్రభాతవార్త :** పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఆయనతో పని చేయించుకునే సత్తా మనలో ఉండాలని అప్పుడే రాష్ట్రంతో పాటు నియోజకవర్గం అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవవచ్చునని మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సింగరంపాలెంలో కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యధికంగా గృహ నిర్మాణ పథకంలో వ్యక్తిగతంగా ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా దేశంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు అత్యధికంగా చేయించి అవార్డు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకంపై అదనపు లిఫ్టులు మంజూరు చేయించామన్నారు.

# విజ్ఞాన సమపార్జనకు గ్రంథాలయాలు ఆలవాలం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలలకు జ్ఞాపికలు బహూకరించిన ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేట, నవంబర్ 20, ప్రభాతవార్త** గ్రంథాలయాలు విజ్ఞాన సమపార్జనకు ఆలవాలంగా నిలుస్తాయని, నిరుద్యోగ యువత గ్రంథాలయాల్లోని పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను వినియోగించుకోవాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో సోమవారం జరిగిన 56వ గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు పోటీల్లో పాల్గొన్న చిన్నారులను ప్రోత్సహిస్తూ జా ్ఞపికలు బహూకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, గ్రంథాలయాలను వినియోగించుకునే వారు తమ భవితకు ఉన్నత స్థాయికి అవసరమైన విజ్ఞానాన్ని పొంద వచ్చునని అన్నారు. వారోత్సవాల సందర్భంగా సాహితీ, వ్యాసరచన, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్‌స, ముగ్గుల పోటీలు, పుస్తక ప్రదర్శనాది కార్యక్రమాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నారని గ్రంథాయాధికారిని, సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ కృష్ణ, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ, బిడిసి నాగమల్లిక, సత్యవతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వైభవంతో పులకించిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్20,ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రం కార్తిక వైభవంతో భక్తిపారవశ్యంతో శ్రీశైల క్షేత్రం పులకించింది.కార్తికమాసంలో మొదటి సోమవారం రోజున భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు.ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది.క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు.భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు. దర్శనం ఏర్పాట్లు:-కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు,కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది.భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.కార్యనిర్వహణాదికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను,ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువ జామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్బాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతున్నాయి.

# ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయండి : సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చేపట్టిన ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్.జవహర్‌రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని తన నివాస బంగ్లాలో అధికారులతో సమావేశం అయిన రాష్ట్రంలో జరుగుతున్న 11 ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల పనుల ప్రగతిని సమీక్షించారు. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్అండ్‌బి, పురపాలక పట్టణాభివృద్ధి, జలవనరులు, పాఠశాల విద్య, పరిశ్రమలు, ఆరోగ్యశాఖకు సంబందించిన రూ.27,259. 52కోట్ల ఖర్చుతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.5996.97కోట్ల విలువైన పనులను మాత్రమే నిర్వహించటం జరిగిందన్నారు. మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈప్రాజెక్టులకు రాష్ట్రవాటాతోపాటు లోన్ కాంపోనెంటును కూడా సమకూర్చుకోవటం జరిగిందన్నారు.

# ప్రజల సొమ్ముతో జగన్‌రెడ్డి విలాస జీవితం

## రూ.433 కోట్లతో రుషికొండపై భారీ ప్యాలెస్ నిర్మాణం

## రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపాల్సిన సిఎం ప్రజల సొమ్ముతో విలాసాలు - ఎపిలోనే చూస్తున్నాం

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి చినరాజప్ప



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడపాల్సిన సిఎం ...ప్రజల సొమ్ముతో విలాస వంతమైన జీవితం గడపటం ఈ రాష్ట్రంలోనే చూస్తున్నామని ,ప్రకృతి వనరుల దోపిడీపై జగన్‌రెడ్డికి ఉన్న మోజు ఇంకా తీరలేదని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆరోపించారు.. సోమవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు.. సిఎం జగన్ తన దోపిడీని మరింత యధేచ్ఛగా కొనసాగఇదంచటానికి ఆయన విశాఖలో మకాం పెట్టబోతున్నారని అన్నారు. ప్రజారాజధాని అమరావతిని విధ్వంసం చేసిన జగన్‌రెడ్డి, మూడు రాజధానుల నాటకమాడి చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండాచేశారన్నారు. మూడు రాజధానుల ముసుగులో తన పార్టీ వారితోరాష్ట్ర వ్యాప్తంగా భూకబ్జాలు చేయించిన జగన్‌రెడ్డి, తన దోపిడీని ఇకపై విశాఖ కేంద్రంగా కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. ఆ క్రమంలోనే విశాఖలోని రుషికొండపై రూ.433 కోట్లతో విలాస వంతమైన భారీ భవనాన్ని నిర్మింపజేస్తున్నారన్నారు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవటంతో రాష్ట్రంలో ఎవరూ రోడ్లు వేయటానికి, మరమ్మతులు చేయటానికి ముందుక రావటం లేదన్నారు. మరోపక్క ఆరోగ్యశ్రీ బిల్లులు తాలూకా బకాయిలు ఆసుపత్రులకు దాదాపు రూ.వెయ్యికోట్ల వరకు బకాయి పెట్టంతోపేదలకు వైద్యసేవలు నిలిచిపోయే పరిస్థితి ఉందన్నారు.. ఇలా రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చే అనేక రకాల చెల్లింపులు పక్కన పెట్టిన సిఎం తన విలాసాలకోసం ఏకంగా రూ.450 కోట్ల వరకు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయటానికి సిద్ధమవ్వటం నిజంగా బాధాకరం అన్నారు. రుషికొండపై జగన్‌రెడ్డి నిర్మింపజేస్తున్న భారీ రాజభవన నిర్మాణ బిల్లుల వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టకపోవటంపై న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తం చేశాయని చినరాజప్ప తెలిపారు.. పర్యాటక ప్రదేశమైన రిషికొండను తన నివాసానికి అనుకూలంగా జగన్‌రెడినడ మార్చుకోవటం ముమ్మాటికీ చట్టవిరుద్ధమని అన్నారు. అలాగే రుషికొండపై తన విలాస జీవనం కోసం సిఎం నిర్మించుకుంటున్న రాజభవనం నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్ని, ప్రజలముందు పెట్టకుండా దాచిపెడుతున్నారని అన్నారు.

# కడపలోని ప్రతి గడప గర్వపడేలా జగన్ పరిపాలన

## - మైదుకూరులో పండుగలా సామాజిక బస్సుయాత్ర

**మైదుకూరు,నవంబర్ 20ప్రభాతవార్త:** కడప జిల్లాలోని ప్రతి గడప గర్వపడేలా ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన చేయగా నేడు అదే స్ఫూర్తితో ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తున్నాడని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి విడుదల రజిని తెలిపారు. ఇంత గొప్ప నాయకుడిని అందించినందుకు ఈ జిల్లాకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. సాధికార బస్సు యాత్ర ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారంచేడితే తండ్రి బాటలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభించారన్నారు. సోమవారం మైదుకూరు పట్టణంలో వైఎస్ఆర్‌సిపి నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర పండుగలా జరిగింది. నియోజకవర్గంలోని చాపాడు, మైదుకూరు, ఖాజీపేట,బి.మఠం, దువ్వూరు, మైదుకూరు మున్సిపాల్టీల నుండి వేలాదిమంది ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలతో బాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వైఎస్ఆర్‌సిపి అభిమానులు, ప్రజా ప్రతినిధులు మైదుకూరు పట్టణా నికి చేరుకున్నారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సారధ్యంలో నిర్వహించిన సాధికార సామాజిక బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు, అభిమా నులు, ప్రజా ప్రతినిధులు జైజగన్, జైజైజగన్ అంటూ నినదించారు. మైదుకూరు మున్సిపాల్టీలో నంద్యాలరోడ్డులో కెవిఎస్ఆర్ కళ్యాణమండపం నుండి ప్రారంభమైన బస్సు యాత్ర సుమారు 3కిలోమీటర్లు పాలకులు, కార్యకర్తలు,ప్రజలు వైఎస్ఆర్‌సిపి జెండా లతో కళకళలాడుతూ డప్పువాయిద్యాలతో కోలాట లతో స్వాగతం పలుకుతూ ప్రొద్దుటూరురోడ్డులోని రాయల్‌కూడలిలో సభావేదిక వద్దకు చేరింది. జనం పెద్ద ఎత్తున రావడం సంతోషంగా ఉందన్నారు.

# నిజం గెలిచింది న్యాయం నిలిచింది

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త** నిజం గెలిచింది...న్యాయం నిలిచింది టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరు కావడం హర్షణీయమని మాజీ మంత్రి,ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ మంజూరు అంశం సర్వసాధారణమైన రాజ్యాంగ హక్కు..ఇప్పటికే ఇది కాలాతీతం అయ్యిందన్నారు. లక్షలాది మంది ప్రజల ఆశలు ఫలించాయన్నారు. రేయింబవళ్ళు ప్రజల కోసమే పరితపించే ప్రజా నేతకు పూర్తిస్థాయిలో బెయిల్ రావడం ఇదే ప్రజా గెలుపునకు మొదటి సంకేతం..మరియు ఆంధ్ర రాష్ట్రానికి శుభసూచికమన్నారు.

# కార్తీక స్నానాలకు తరలివచ్చిన భక్తజనం



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 20, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భక్తులు కార్తీకమాసం సోమవారం సందర్భంగా కృష్ణానది స్నానాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. పవిత్ర సా ్ననాలు ఆచరించిన పిదప దుర్గమ్మను దర్శించుకోడానికి బారులు తీరారు. దుర్గాఘాట్‌లో భక్తులకు స్నానాలాచరించటానికి ఎటువంటి ఇబ ్బందులు లేకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ముందుగా పవిత్ర కృష్ణవేణి మాతకు పూజాదికాలను ఆలయ పండితులు నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదన లందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం ఉదయం 8 గంటల నుండి లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. మహామండపంలోని 6 వ అంతస్తులో ఈ లెక్కింపులు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మను సోమవారం నాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాద్ రావు దంపతులు దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పి రాజన్న దొర సతీసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.


# సిగ్గుతో తలదించుకుంటున్న వైఎస్సార్సీ నేతలు

## - టిడిపి నేత వర్ల రామయ్య

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త** ప్రతినిధి: ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, అబద్ధం పాతవేయబడుతుందనేది చంద్రబాబుకు బెయిల్ మంజూరులో నిజమైందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. సోమవారం ఆయన టిడిపి జాతీయ కార్యాయంలో మీడియాతో మాట్లాడారు.. ఎపి హైకోర్టు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటం హర్షదాయకం అన్నారు. కోర్టు బెయిల్ ఇస్తూ చేసిన కామెంట్లు చూసి సిఐడి చీఫ్ సంజయ్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఫండ్స్ రిలీజ్ చేయమనటం నేరం చేసినట్టు కాదు అని కోర్టు చెప్పిందనానరు.. ఎక్కడైనా సిఎం ఫండ్స్ ఇవ్వొద్దని చెబుతారా? అని కోర్టే ప్రశ్నించిందనానరు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పమన్నారని సిఐడి చీఫ్ చెబితే కోర్టు అంగీకరించదు అని అన్నారు.. కోర్టు దర్యాప్తు అధికారిని ఆ చెంప, ఈ చెంప వాయించిందన్నారు.. పేరుకే దర్యాప్తు అధికారి ధనుంజయరెడ్డి అని,కానీ అంతా చేసింది సిఐడి చీఫ్ సంజయ్ అని అన్నారు.. సిఐడి చీఫ్ ఎందుకిలా తప్పుచేయాల్సి వచ్చింది;? ఎందుకు సిఐడి చీఫ్ సంజయ్, జగన్‌రెడ్డి ఏం చెబితే అది చేస్తున్నారు. సబ్ కాంట్రాక్టర్లు, వేరేవారు చేసింది చంద్రబాబుకు ఆపాదించటానికి వీలులేదని క్లియర్‌గా జడ్జిమెంట్‌లో చెప్పటం జరిగిందన్నారు.. వీటికి జగన్‌రెడ్డితోపాటు వైకాపా నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. సబ్ కాంట్రాక్టర్లు, డీవియేట్ చేశారనటానికి చంద్రబాబుకు ఏం సంబంధం ఉందన్నారు.. కోర్టు బెయిల్ ఇస్తూ చేసిన కామెంట్స్ అధికార యంత్రాంగం కూడ డీవియేట్ అయిందని చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చినట్టుగా సాక్ష్యాలు లేవని తేల్చి చెప్పిందన్నారు. వీటన్నింటిని బట్టి చూస్తుంటే దర్యాప్తు అధికారులు దిక్కుమాలిన దర్యాప్తు చేస్తున్నారని అన్పిస్తోందన్నారు. వీటికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇది తప్పుడు కేసు అని అర్థమవుతోందని, హైకోర్టు చేసిన కామెంట్ విని వైకాపా నేతల గుండెల్లో రైళ్ల పరిగెడుతు న్నాయని అన్నారు. హైకోర్టు కామెంట్‌తో వైకాపా నాయకులు సిగ్గుతో తలదించుకుంటున్నారన్నారు.

# కార్తీకదీపం సర్వశ్రేష్టం

## - కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీతీర్థస్వామి



తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం


**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందని, కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని స్వామివారిని ప్రార్థించి నట్లు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతీతీర్థస్వామి ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోనిమైదానంలో 2వేలమందితో కార్తీకదీపోత్సవాలు నిర్వహించారు. టిటిడి ఈ దీపోత్సవాలను వెలిగించడం వల్ల సర్వశ్రేష్టమని అన్నారు. ఈ దీపోత్సవం మనందరిలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నారు. సోమవారం కార్తీకదీపోత్సవంలో టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓ సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వర రావు, డిఎల్ఓ వీర్రాజు, పిఆర్ఓ డాక్టర్‌తలారి రవి ,భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతిలో క్రికెట్ అభిమాని మృతి

**తిరుపతిరూరల్, నవంబర్20 ప్రభాతవార్త:** ఇండియా - ఆస్ట్రేలియా వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా ఓడిపోయిందని ఓ క్రికెట్ అభిమాని మృతి చెందిన ఘటన ఆదివారం అర్థరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాలు మేరకు.....తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన జ్యోతీష్ కుమార్ యాదవ్ (35) క్రికెట్ వీరాభిమాని. ఇతను సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా బెంగళూరులో విధులు నిర్వర్తిస్తున్నాడు. దీపావళి సెలవుల నిమిత్తం సొంత ఊరికి వచ్చాడు. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన వరల్డ్ కప్ మ్యాచ్‌ను టివి చూస్తూ. ఆస్ట్రేలియా చేతిలో ఇండియా ఓడిపోవడంతో, జీర్ణించుకోలేక హఠాత్తుగా గుండె నొప్పి రావడంతో హుటాహుటీన కుటుంబసభ్యులు తిరుపతి రుయా హాస్పిటల్‌కు తీసుకెళ్ళుతుండగా మార్గమధ్యలలో మృతి చెందారు. యుక్త వయస్సులో ఆకారణంగా మృతి చెందడంతో దుర్గసముద్రం ప్రజలు దిగ్భ్రాంతికి గురైయ్యారు. ఉన్నత భవిష్యత్ ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీరు హఠత్తు మరణం కలిచివేసిందని ప్రజలు వాపోయారు.

**జ్యోతీష్ కుమార్ మృతికి నివాళులర్పించిన తుడ చైర్మెన్**

జ్యోతీష్ కుమార్ యాదవ్ ఆకాల మృతి బాధాకరమని తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం జ్యోతీష్ కుమార్ భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.



# వరల్డ్ కప్ పట్ల ఆసిస్ జట్టు అహంకారం

## ట్రోఫీపై కాళ్లు పెట్టి అవమానించిన మిచెల్ మార్ష్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ ట్రోఫీ పట్ల ఆస్ట్రేలియా జట్టుకు ఏ మాత్రం గౌరవ లేకపోగా, అవమానించేలా వ్యవహరించింది. గెలుపు అహంకారమో, బలుపో ఏమో వరల్డ్ కప్‌పై కాళ్లు పెట్టి తీవ్రంగా అవమానించడం ఇప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వరల్డ్ గప్ గెలవడంతో ఆస్ట్రేలియా జట్టు సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీని తీసుకున్న తర్వాత ఆటగాళ్లు దాన్ని వారు బస చేసిన హోటల్ గదులకు తీసుకెళ్లారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే హోటల్‌కు వెళ్లిన అక్కడ మందు పార్టీ చేసుకున్నారు. కాకపోతే సోఫాలో కూర్చుని చేతిలో బీరు బాటితో ఉన్న ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ వరల్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టడం వివాదాస్పదమవుతోంది. అంతేకాకుండా ఈ ఫొటోను సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో సైతం పోస్టు చేయడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ దుమ్మెత్తిపోస్తున్నారు. కనీసం కప్‌కు గౌరవం ఇవ్వాలి కదా, ఇంత బరి తెగింపా, కప్ అంటే అంత చులకనా అంటూ తిట్టిపోస్తున్నారు. ఆరోసారి కప్ గెలిచాక ఆసిస్ తన బుద్ధి చూపించిందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వరల్డ్ కప్ అంటే అంత అహంకారమా అని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.

## వరల్డ్ కప్ 2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వచ్చే వరల్డ్ కప్ 2027 మరో నాలుగేళ్లలో జరగబోతున్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఉమ్మడిగా ఆతిథ్యమివ్వబోతున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు, నమీబియా దేశం ప్రపంచ కప్‌ను హోస్ట్ చేయనుంది. ఈ టోర్నీలో పలు కీలక మార్పులు జరగనున్నాయి. 2023 వరల్డ్ కప్ 9 మ్యాచ్‌ల్లో 10 జట్లు ఆయా దేశాలతో తలపడ్డాయి. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన నాలుగు జట్లు సెమీస్‌కు చేరాయి. కాగా 2027 మ్యాచ్‌ల్లో 14 జట్లు పోటీలో నిలవబోతున్నాయి. ఈ జట్లను రెండేసి గ్రూపులుగా విడదీస్తారు. ప్రతీ టీమ్ ఆరు జట్లతో తలపడుతుంది. తొలి నాలుగు స్థానాల్లో నిలిచే జట్టు సెమీస్‌కు చేరతాయి. అలాగే ఈ సారి 48 మ్యాచ్‌లు జరగ్గా, వచ్చే వరల్డ్ కప్‌లో వీటి సంఖ్య 54కు పెరగనుంది. వన్డే ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలో నిలిచిన జట్లు నేరుగా ప్రపంచ కప్ ఆడనుండగా, అర్హత టోర్నీలో క్వాలిఫై అయిన మిగిలిన 4జట్లు వరల్డ్ కప్ సమరంలో పాల్గోనున్నాయి.

# 23 నుండి టి20 సిరీస్

## విశాఖపట్నంలో తొలి మ్యాచ్

## హైదరాబాద్ వేదికగా డిసెంబరు 3న చివరి మ్యాచ్

## భారత్‌తో మరోసారి తలపడనున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** భారత్, ఆస్ట్రేలియా మధ్య నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనున్నాయి. ఈ సిరీస్ కింద జరుగనున్న ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ప్రారంభం కానుంది. తదుపరి చివరి మ్యాచ్ డిసెంబరు 3తో ముగియనుంది. ఈ నెల 23న విశాఖపట్నంలోని వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి క్రికెట్ స్టేడియంలోను, 26వ తేదీన కేరళలోని తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, 28వ తేదీన అస్సాంలోని గౌహతి వేదికగా బర్సాపారా క్రికెట్ స్టేడియం, డిసెంబరు 1వ తేదీన మహరాష్ట్రలోని నాగపూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో, చివరి మ్యాచ్ 3వ తేదీన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనూ భారత్, ఆస్ట్రేలియా మధ్య రాత్రి 7 గంటల నుండి మ్యాచ్‌లు జరుగనున్నాయి.

అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గోవడం లేదు. ఈ మ్యాచ్‌లో ఆడే భారత్ జట్టులో యువ ఆటగాళ్లు ఉన్నారు. వీరిలో తిలక్ వర్మ, రింకు సింగ్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. అక్షర పటేల్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ భారత్ ఆల్ రౌండర్లు కాగా, హార్ధిక్ పాండ్యా తదితరులు పాల్గోనున్నారు. హార్ధిక్ పాండ్యా ప్రపంచ కప్ సమయంలో గాయం కారణంగా విశ్రాంతి తీసుకోవడంతో టీ20లో పాల్గొనబోతున్నాడు. ఇక ఆసియా క్రీడల్లో సుందర్, దూబే మంచి ప్రతిభ కనపరచగా, అక్షర్ గాయం నుండి కోలుకుని పునరాగమనం చేయనున్నాడు. జితేష్ శర్మ, రిషబ్ పంత్ కూడా ఉండే అవకాశం ఉంది. అయితే ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ ఆడటం లేదు. వరల్డ్ కప్‌లో పాల్గొన్న వీరంతా విశ్రాంతి తీసుకోనున్నారు. ఆస్ట్రేలియా టీమ్‌లో మార్క్యూస్ స్టోనీస్, జెలెన్ మ్యాక్స్‌వెల్, తన్వీర్ సింగ్, నేతన్ ఎల్లీస్ తదితరులు ఉన్నారు. కాగా ఐదవ, చివరి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు డిసెంబరు 3 నుండి షెడ్యూల్ చేయబడింది. ఈ ఏడాది అగస్టులో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్ తొలి రెండు గేముల్లో ఆధిక్యం సాధించిన తర్వాత స్వదేశంలో భారత్ 2-0 సోర్కుతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వాతావరణం కారణంగా మూడో టీ20 రద్దయింది. అగస్టు 2023లో ఆస్ట్రేలియా తన ఆఖరి టీ20 సిరీస్‌ను విదేశీ పర్యటనలో ఆడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేఇయా మూడు గేములను సులువుగా గెలుచుకుంది. 3-0తో విజయం సాధించింది.

# వరల్డ్ కప్ కోసం మళ్లీ నిరీక్షణ

## మరో నాలుగేళ్లకు మెగా టోర్నీ

## అప్పటి భారత్ జట్టులో ఉండే దెవరు?

## రోహిత్, కోహ్లీ, షమీ తదితరులు ఔట్!

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** క్రికెట్‌లో వరల్డ్ కప్ సాధించి విశ్వ విజేతగా నిలవాలని 12 ఏళ్లుగా భారత్ నిరీక్షణ ఈ సారి కూడా ఫలించ లేదు. 2003 వరల్డ్ కప్ చరిత్ర ముగిసింది. ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న భారత్ ఈ సారి కచ్చితంగా ట్రోఫీని కొడుతుందని యావత్ భారత్‌తో, పాటుగా, వివిధ దేశాలు సైతం ఎంతో నమ్మకంగా ఉన్నాయి. కానీ చివరి మ్యాచ్‌లో భారత్ జట్టుకు కలిసి రాలేదు. వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించాలంటే మరో నాలుగేళ్ల పాటు భారత్‌కు ఈ నిరీక్షణ తప్పదు. ఈ నేపధ్యంలో ఇప్పుడున్న ప్లేయర్లు అప్పటి భారత్ జట్టులో ఎందరు ఉంటారనేది ఇప్పుడు భారత్ ముందున్న ప్రశ్న. ఈ టోర్నీలో ఆడిన పలువురు ప్లేయర్లు వయసు రీత్యా 2027 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే భారత్ జట్టులో ఉండే అవకాశాలు అరుదుగా ఉన్నాయి. ఫిట్‌నెస్ ఇబ్బందులతో ఆయా ప్లేయర్లు 2027లో జరిగే వరల్డ్ కప్‌లో వీరు కనిపించే పరిస్థితి ఉండకపోవచ్చనేది క్రికెట్ ప్రియుల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో భారత్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడటం కష్టమే అంటున్నారు. ప్రస్తుతం రోహిత్ శర్మ వయస్సు 36 ఏళ్లు. వచ్చే వరల్డ్ కప్ సమయానికి అతపే 40 ఏళ్లు పూర్తి చేసుకుంటాడు. ఈ వయస్సులో పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమైన పనే అవుతుంది. ఇప్పటికే ఫిట్‌నెస్ సమస్యలతో రోహిత్ కొన్ని మ్యాచ్‌లు ఆడటం లేదు. ఇక మరో నాలుగేళ్లకు అంటే భారత్ జట్టు తరపున వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఆడగలడనేది సందేహాస్పదమే అవుతోంది. అలాగే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 35 సంవత్సరాలు. ఇప్పుడైతే విరాట్‌కు ఫిట్‌నెస్ పరంగా ఎటువంటి ఇబ్బందులూ ఎదురుకాలేదు. అయితే మరో నాలుగేళ్ల నాటికి అంటే 39 సంవత్సరాల వయస్సు వచ్చే టప్పటికి ఇప్పుడున్న ఫిట్‌నెస్‌తోనే ఉంటాడన్న నమ్మకం మాత్రం లేదు. అతడి ఆట తీరు ఇలాగే కొనసాగితే 2027 వరల్డ్ కప్‌లో మరోసారి ఆడే అవకాశం లభిస్తుంది. కానీ అది అంత సులువేం కాదనే వాదన వ్యక్తవుతోంది. అదేవిధంగా పేస్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ప్రపంచ కప్‌కు గుడ్ బై చెప్పినట్లే. ప్రస్తుతం షమీ వయస్సు 33 సంవత్సరాలు కాగా, ఇంకో నాలుగేళ్లు జట్టులో కొనసాగే ఛాన్స్ దాదాపు లేనట్టే. దీంతో కెరీర్ అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న ఈ పేసర్ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడకపోచ్చు. ఇక స్పిన్ ఆల్ రౌండర్‌లు 37 ఏళ్ల రవిచంద్రన్ అశ్విన్, 34 సంవత్సరాల రవీంద్ర జడేజా కూడా వచ్చే 2027 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడే అవకాలు తక్కువగా ఉన్నాయి. దీంతో వచ్చే వరల్డ్ కప్‌లో ఇటువంటి ప్లేయర్లకు మళ్లీ ఎంత వరకూ భారత్ జట్టులో స్థానం ఉంటుందనేది సందేహాస్పదమే అవుతోంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో మహ్మద్ నబీ (38), డేవిడ్ వార్నర్ (37), స్టివ్ స్మిత్ (34), స్టార్క్ (33), కేన్ విలియమ్సన్ (33), ట్రెంట్ బౌల్ట్ (34), టిమ్ సౌథీ (34), షకీబుల్ హసన్, డేవిడ్ మలన్, మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్, బవుమా, మిల్లర్, వాండర్ డసన్‌కు కూడా 2003 వరల్డ్ కప్ ఆఖరిది అవుతోంది.



# టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఆరుగురు భారత్ ఆటగాళ్లు

## సారధిగా రోహిత్‌ను ఎంపిక చేసిన అతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ 2023లో అత్యుత్తమంగా ఆడిన ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజే సోమవారం క్రికెట్ మండలి తన అత్యుత్తమ జట్టును ప్రకటించింది. 11 మంది ఆటగాళ్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఎంపిక చేసింది. తన జట్టుకు 12వ ఆటగాడిని కూడా ఎంపిక చేసుకుంది. ఈ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు సారధిగా భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసుకుంది. అలాగే దక్షిణాఫ్రికా యువ పేసర్ గెరాల్డ్ కోయెట్జీని 12వ ఆటగాడిగా ఎంచుకుంది. వన్డ్ వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో వరుసగా 10 విజయాలు సాధించి ఫైనల్‌కు చేరిన భారత్ జట్టు నుండి ఏకంగా 6 గురు ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జట్టులో ఎంపిక చేసిన 12 మందిలో క్వింటన్ డికాక్, రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కెఎల్ రాహుల్ (కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మధుశంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ, గెరాల్డ్ కోయెట్జీ ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచ కప్ 2023 సందడి ముగిసింది. భారత్ గడ్డపై అక్టోబరు 5వ తేదీన మొదలైన వరల్డ్ కప్ పండుగ ఈ నెల 19 తేదీతో ముగిసిపోయింది. నరేంద్ర మోదీ స్టేడియంలో రిగిన ఫైనల్స్‌లో 6 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని కవసం చేసుకుంది. ఆ మరుసటిరోజునే క్రికెట్ మండలి ఈ టోర్నీలో ప్రతిభ కనపరచిన 12 మందితో జట్టును ఏర్పాటు చేయడం విశేషం.

# మహ్మద్ షమీని గుండెలకు హత్తుకున్న ప్రధాని మోడీ



**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఎంతో ఆశలు పెట్టుకున్న వరల్డ్ కప్ చేజారిపోవడంతో యావత్ భారత్‌తో పాటు, రోహిత్ సే తీవ్ర విచారంలో మునిగిపోయింది. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తదుపరి భారత్ జట్టు డ్రెస్సింగ్ రూంలో సీరియస్ వాతావరణం నెలకొంది. మెడల్ సెర్మనీలో ఆటగాళ్ల ముఖాలపై నవ్వు కనిపించినా, గుండెల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టారు. విచారంలో ఉన్న ఆటగాళ్ల మనసులు తేలికపరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలవడాన్ని జీర్ణించుకోలేని భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ పడుతున్న తీవ్ర మనోవేదనకు ప్రధాని గుర్తించి సమదాయించే యత్నం చేశారు. షమీని ప్రధాని అప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఊరడించారు. దీనికి సంబంధించిన ఫొటోను షమీ సోషల్ మీడియలో పంచుకున్నాడు. దురదృష్టవశాత్తూ నిన్న (19వ తేదీ) మాకు కలిసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం భారత్ జట్టుకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి మాలో స్పూర్తిని ఇనుమడింపచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మేం తప్పకుండా పుంజుకుంటాం అని షమీ ఎక్స్ (ట్విట్టర్)లో ట్విట్ చేశాడు.

# వాణిజ్యం

# ప్రభుత్వ ఖజానాకు సహారా సొమ్ము!

**ముంబై, నవంబరు 20:** సహారా ఇండియా అధినేత సుబ్రతా రాయ్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అయితే అసలు ఆయన మరణించిన తర్వాత కేసు ఏమౌతుంది?



డబ్బులు పెట్టుబడిదారులకు వస్తాయా? అనే అనుమానాలు పెద్ద చర్చకు దారితీశాయి. ఈ క్రమంలో చిన్న మొత్తాలను సహారాలో దాచుకున్న లక్షలాది పెట్టుబడిదారుల సొమ్ము ఏమవుతుందనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. నివేదికల ప్రకారం ప్రస్తుతం సహారా-సెబి రిఫండ్ ఖాతాలో క్లెయిమ్ చేయబడని నిధులను ఏకీకృత ఫండ్‌కు బదిలీ చేయాలనే ఆలోచన పరిగణించబడుతోంది. దీనిపై ప్రభుత్వం న్యాయ సలహా తీసుకుంటోంది. దీనివల్ల భవిష్యత్తులో పెట్టుబడిదారులు తమ రీఫండ్‌ను క్లెయిమ్ చేసినప్పుడు డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. ఈ యేడాది మార్చి 31 వరకు 48,326 ఖాతాలకు రూ.138 కోట్లు బదిలీ అయ్యాయి. క్లెయిమ్ చేయని డబ్బును సంక్షేమ పథకానికి ఉపయోగించవచ్చని ఒక అధికారి చెప్పారు. సహారా గ్రూప్ నుంచి మొత్తం రూ.25,163 కోట్లు రికవరీఅయ్యాయి. ఈ మొత్తం సొమ్ము ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేయబడింది. వాస్తవానికి 2012లో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తన ఆర్డర్‌లో పెట్టుబడిదారుల డబ్బును వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని సహారా గ్రూప్ కంపెనీలను ఆదేశించిన విషయం విదితమే. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. పెట్టుబడిదారులను గుర్తించలేకపోయినట్లయితే ఆ నిధులను ప్రభుత్వానికి జమ చేస్తామని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ యేడాది ప్రారంభంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రూ.5వేల కోట్లు కేంద్ర సహకారా సంఘాల రిజిస్ట్రార్‌కు బదిలీ చేయబడ్డాయి. కొత్త ఆర్డర్ ప్రకారం డబ్బును 9 నెలల్లో పెట్టుబడిదారుల ఖాతాలకు బదిలీ చేయాలి. లేకుండా డబ్బు మళ్లీ సహారా-సెబి రీఫండ్ ఖాతాకు పంపబడుతుంది. డబ్బును తిరిగి వెనక్కి అందించేందుకు వీలుగా రీఫండ్ పోర్టల్ రూపొందించబడినప్పటికీ, ఇంకా పెద్ద సంఖ్యలో హక్కుదారులు తమ సొమ్ము తీసుకునేందుకు ముందుకు రాలేదు. పోర్టల్‌కి వెళ్లి తన రశీదును అప్‌లోడ్ చేయడం ద్వారా వాపసు పొందవచ్చు. అలాగే పోర్టల్‌లో అందించిన ఫారమ్ నింపి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ 37 పాయింట్లు క్షీణించి 19,694 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 139 పాయింట్లు నష్టపోయి 65,655 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగిరావడం, అమెరికా బాండ్లపై రాబడులు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు కలిసివచ్చినట్లు తెలుస్తోంది. ఈ వారం ఫెడ్ రిజర్వ్ మినిట్స్ సమావేశం ఉండడంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మాల్‌క్యాప్ స్టాక్‌లు అంతగా నష్టాల్లోకి వెళ్లడం లేదని, కానీ లార్జ్‌క్యాప్ కంపెనీలు మంచి డిస్కౌంట్లో ట్రేడవుతున్నాయని కొందరు నిపుణులు తెలియచేస్తున్నారు. అయితే మంచి లార్జ్‌క్యాప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లాభాలు సంపాదించవచ్చని సూచిస్తున్నారు. భారతీ ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, ఎస్‌బిఐ స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. బాజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.




# టిసిఎస్ చేతికి ఆస్ట్రేలియా స్టాక్ మార్కెట్

**ముంబై, నవంబరు 20:** అనిశ్చిత వ్యాపార వాతావరణంలో దేశీయ టెక్ కంపెనీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజం టిసిఎస్ ఆస్ట్రేలియా నుంచి మంచి డీల్ కొట్టేసింది. ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేటర్ ఎఎస్ఎక్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు తన క్లియరింగ్ అండ్ సెటిల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ని తిరిగి నిర్మించడానికి నియమించుకున్నట్లు వెల్లడించింది. అనేక విమర్శలు ఎదుర్కొన్న తర్వాత బ్లాక్‌చెయిన్ ఆధారిత ప్రయత్నాన్ని విరమించుకుని తాజా చర్యకు ఉపక్రమించింది. 2017లో ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తీసుకున్న నిర్ణయం నుంచి తాజాగా నిష్క్రమించింది. ఎఎస్ఎక్స్ దాని వినియోగదారులు ప్రమాదకరమని భావించే 'బిగ్ బ్యాంగ్' మార్పు కాకుండా దశలవారీగా కొత్త సాఫ్ట్‌వేర్‌కి మారుతోంది. అయితే దీనికి సమయం పడుతుంది. ఈ క్రమంలో భారతదేశానికి చెందిన టెక్ దిగ్గజం టిసిఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఫిన్ లాండ్, కెనడాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎక్ఛేంజీలు ఎఎస్ఎక్స్ క్లియరింగ్ హౌస్ ఎలక్ట్రానిక్ సబ్‌రిజిస్టర్ సిస్టమ్ లేదా చెస్ కోసం నిర్వహించగల ఫంక్షన్‌ల కోసం ఉపయోగిస్తున్నాయని ఆస్ట్రేలియన్ ఎక్ఛేంజ్ సోమవారం తెలిపింది. వాస్తవానికి ఆస్ట్రేలియా స్టాక్ ఎక్ఛేంజీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన టెక్నాలజీలో కోడ్‌లో చాలా తప్పులు ఉన్నాయని, వాటిని తిరిగి రీరైట్ చేయాలని సమీక్షలో వెల్లడికావడంతో తన ప్రయత్నాలను రద్దు చేసుకుంది.

# ఎల్‌అండ్‌టికి ఖతార్ రూ.111.30 కోట్లు జరిమానా

**ముంబై, నవంబరు 20:** దిగ్గజ కంపెనీ లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌కు ఖతార్ పన్నుశాఖ రూ.111.30 కోట్లు, రూ.127.60 కోట్ల చొప్పున రెండు జరిమానాలు విధించినట్లు ఎల్‌అండ్‌టి తెలిపింది. సోమవారం కంపెనీ షేర్లు రూ.3,090.15 స్థాయిలో ట్రేడవుతున్నాయి. మార్చి 2017 నుంచి మార్చి 2018 మధ్యకాలంలో కంపెనీపై ఈ జరిమానా విధించబడింది. ఈ జరిమానాపై కంపెనీ తన పిటిషన్‌ను దాఖలు చేయనుంది. కంపెనీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో రెండవ అతిపెద్ద నిర్మాణ సంస్థగా కొనసాగుతోంది. లార్సెన్ అండ్ టూబ్రో హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలో పెద్దకాంట్రాక్టును పొందింది. కంపెనీ రూ.15




వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులను అల్ట్రా మెగా కేటగిరీలో వర్గీకరిస్తుంది. ఎల్‌అండ్‌టి హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలోని ఒక ప్రసిద్ధ కస్టమర్ నుంచి పెద్దకాంట్రాక్ట్ కోసం లెటరన ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. కొత్త కస్టమర్ నుంచి ఈ ప్రధాన ఒప్పందం మాసామర్థ్యాలకు ప్రపంచ ఆమోదాన్ని పునరుద్ఘాటిస్తుందని ఎల్‌అండ్‌టి హోల్ టైమ్ డైరెక్టర్‌అండ్‌సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం శర్మ పేర్కొన్నారు.

# క్షీణించిన 'సన్‌రెస్ట్ లైఫ్' షేర్లు

**ముంబై, నవంబరు 20:** ఎస్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రూ.84 రేట్ల వద్ద షేర్లు ఫ్లాట్ లిస్టింగ్‌ను నమోదుచేశాయి. అయితే కొద్ది సేపటికే షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేరు ధర ఒక్కసారిగా రూ.79.80 స్థాయికి పడిపోయింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సమయంలో సన్‌రెస్ట్ లైఫన సైన్సెస్ లిమిటెడ్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.84గా నిర్ణయించింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కోసం లాట్ సైజుకు 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1,4,000 పందెం వేయాల్సి వచ్చింది. సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రిటైలర్ల కోసం నవంబర్ 7 నుంచి నవంబరు 9 వరకు తెరచి ఉంది. అలాగే నవంబరు 15న దరఖాస్తుదారులకు షేర్ల కేటాయింపు జరిగింది. తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ రూ.10.85 కోట్లను సమీకరించింది. ఐపిఒ తెరవబడిన మూడు రోజుల్లో 62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. కేవలం చివరి రోజున మొత్తం 48 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా 100 శాతం నుంచి 69.91 శాతానికి తగ్గింది.




# మైక్రోసాఫ్ట్‌కు సామ్ ఆల్ట్‌మాన్..

**వాషింగ్టన్, నవంబరు 20:** ఓపెన్‌ఎఐ ఇటీవల కంపెనీ సిఇఒ సామన ఆల్ట్‌మాన్‌ను కంపెనీ నుంచి తొలగించింది. ఆయన పనితీరుతో సంతృప్తి చెందలేదంటూ బోర్డు దీనికి కారణంగా పేర్కొంది. అయితే తొలగింపు జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ వ్యవహారంలోకి ప్రపంచ టెక్ దిగ్గజ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ రంగంలోకి దిగింది. దీంతో మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో చేరబోతున్నారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్ మ్యాన్ కూడా మైక్రోసాఫ్ట్‌లో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సామ్, గ్రిగ్‌తో పాటు వారి బృందం చేరికను మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల స్వయంగా సోషల్ మీడియా



ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ధృవీకరించారు. మైక్రోసాఫ్ట్ ప్రకటనపై ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. సామన టీమ్ విజయవంతం కావడానికి అవసరమైన వనరులను అందించడానికి తాము ఎదురుచూస్తున్నామని సత్య నాదెళ్ల తన ట్వీట్‌లో వెల్లడించారు. సామ్ ఆల్ట్‌మాన్ తొలగించబడిన తర్వాత ఓపెన్‌ఎఐ పెట్టుబడిదారులు ఆయనను తిరిగి నియమించుకోమని కంపెనీ బోర్డుపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఓపెన్‌ఎఐ బోర్డు తర్వాత సంస్థకు సిఇఒగా తిరిగి రావడానికి సామ్ ఆల్ట్‌మాన్‌తో చర్చలు ప్రారంభించింది. అయితే ఇకపై సామ్ ఆల్ట్మన్ మైక్రోసాఫ్ట్‌తో కలిసి పని చేయనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించడం సంచలనంగా మారింది. ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో గూగుల్ బార్డ్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు అవసరమైన సాంకేతికత పూర్తిస్థాయిలో మైక్రోసాఫ్ట్ వద్ద సంసిద్ధంగా సామ్ రూపంలో ఉంటుందని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14